ఈనాడు
విశాఖపట్నం
శనివారం 12 అక్టోబరు 2024 సిటీ 11



కూటమి ప్రభుత్వం తీసుకునే పలు నిర్ణయాలు విశాఖ అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించేలా ఉన్నాయి. చంద్రబాబు దార్శనికత, వ్యూహాత్మక ప్రణాళిక కోణ్లే మున్ముందు విభిన్న రంగాల్లో నగరం దూసుకుపోనుంది. రాష్ట్ర వ్యాప్తంగా కీలకంగా మారిన దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణం, విశాఖ ఉక్కు సమస్యకు శాశ్వత పరిష్కారం ఇందులో ఉన్నాయి.

ఈనాడు, విశాఖపట్నం

దశ తిప్పే కూటమి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల దిల్లీ పర్యటనలో విశాఖకు సంబంధించి పలు అంశాలపై ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులతో చర్చించారు. అలాగే రాష్ట్ర విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ ముంబయిలో పర్యటించి విశాఖకు టీసీఎస్ వచ్చేలా మంతనాలు జరిపారు. ఆయా ప్రాజెక్టుల రాకతో వేల మందికి ఉపాధి అవకాశాలు, ఇతర మౌలిక వసతులు సమకూరనున్నాయి. ఇవన్నీ విశాఖకు కూటమి ప్రభుత్వ దసరా కానుకలేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

అంశం 1 విశాఖ రైల్వేజోన్

ప్రయోజనం : విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. రైల్వేజోన్‌కు కేటాయించాలనుకున్న స్థల వివాదాన్ని గత వైకాపా ప్రభుత్వం పరిష్కరించలేకపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే స్థల కేటాయింపుపై చర్యలు తీసుకుంది. డిసెంబరులో ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రధాన కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని చెబుతున్నారు. వాల్తేరు డివిజన్‌తో కూడిన జోన్ ఏర్పాటుకు కేంద్రం సానుకూలంగా స్పందించడంతో జోన్‌కు కొత్త ఊపిరి వచ్చినట్లయింది.

● జోన్ వస్తే... నూతన ఉద్యోగ నియామకాలతో పాటు, కొత్త రైళ్లు, వాటి రూట్ల నిర్వహణ.. తదితర అంశాలపై ఇక్కడే నిర్ణయాలు జరుగుతాయి. ఇది రాష్ట్రానికి ఎంతో ఉపయోగకరం.

అంశం 2 విశాఖ ఉక్కు

ప్రయోజనం : ఆర్థిక కష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కుకు నూతన జవసత్వాలు కూడగట్టేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోంది. కొద్ది నెలల క్రితం సీఎండీ మార్పు, ఉద్యోగుల కోత, అరకొర వేతనాల చెల్లింపు, ఆస్తుల వేలం వంటి ప్రకటనలతో ఉక్కు భవిత్యం ప్రశ్నార్థకంగా మారింది. ఇంతలో రాష్ట్రంలో కూటమి అధికారం చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిల్లీలో ప్రధాని మోదీ, ఉక్కు, ఆర్థిక మంత్రులతో సమావేశమై శాశ్వత పరిష్కారం చూపే దిశగా వారితో చర్చించారు. సెయిల్‌లో విలీన అవకాశాలపైనా మాట్లాడారు. విశాఖ ఉక్కును ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉక్కు మంత్రి స్పష్టం చేయడం శుభపరిణామం.

అంశం 3 విశాఖ-భోగాపురం రహదారి

ప్రయోజనం : విశాఖ- భోగాపురం రహదారిని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీతో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు కోరారు. అది పూర్తయితే మెట్రో ప్రాజెక్టును భోగాపురం వరకు విస్తరించేందుకు ఆస్కారం ఉంటుంది. త్వరలో ఈ పనుల్లోనూ కదలిక రానుంది. అలాగే తీరం వెంబడి శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టు నుంచి విశాఖకు కొత్త రోడ్డుకు ప్రతిపాదించారు. అది అందుబాటులోకి వస్తే ఎగుమతి, దిగుమతుల రవాణా సులభతరమై... ఆర్థిక ప్రగతి పరుగులు పెడుతుంది.

అంశం 4 టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్

ప్రయోజనం : విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ సంస్థ టాటా గ్రూప్ సుముఖత తెలిపింది. నగరంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) డెవలప్‌మెంట్ సెంటర్‌ను త్వరలోనే ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. దీని ద్వారా దాదాపు పది వేల మందికి ఉపాధి లభించనుంది. ఉత్తరాంధ్రలోని నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే ప్రాజెక్టు ఇది.

అంశం 5 లులు మాల్

ప్రయోజనం: లులు గ్రూప్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది. ఆ సంస్థ ఛైర్మన్ ఇటీవల సీఎం చంద్రబాబును కలిసి మాల్స్ ఏర్పాటుపై స్పష్టత ఇచ్చారు. విశాఖలో భారీ మాల్‌తో పాటు మల్టీప్లెక్స్, ఆహారశుద్ధి కేంద్రం అందుబాటులోకి తీసుకొస్తే సుమారు 5 వేల మంది వరకు ఉపాధి దక్కనుంది.

అంశం 6 విశాఖ-అమరావతి కొత్త రైల్వే లైన్

ప్రయోజనం : విశాఖ నుంచి అమరావతికి కొత్త రైల్వే మార్గాన్ని ప్రతిపాదించారు. కొత్త మార్గంతో అదనపు రవాణా వసతులు మెరుగుపడతాయి. కొత్త లైన్లపై రైల్వేశాఖ పచ్చజెండా ఊపడంతో ఆ పనులూ ప్రారంభం కానున్నాయి.

భారీ వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం



చంద్రంపాలెం సేవా రహదారిలో ఇలా..

కొమ్మాది/మధురవాడ, న్యూస్‌టుడే: కొమ్మాది, మారికవలస, మధురవాడ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం గంటపాటు కురిసిన భారీవర్షానికి లోతట్టు ప్రదేశాలు, పలు రహదారులు జలమయమయ్యాయి. మధురవాడ పైవంతెన వద్ద సేవా మార్గంతోపాటు చంద్రంపాలేనికి ఇరువైపులా కాలువలు పొంగి ప్రవహించడంతో పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

మహాలక్ష్మిగా కనకమహాలక్ష్మి



కనకమహాలక్ష్మికి నివేదించిన కూరగాయలు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారు శుక్రవారం శ్రీ మహాలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి శాకాంబరి పూజ నిర్వహించారు. నగరానికి చెందిన ఎస్.కె.హెచ్.రావు దంపతులు రూ.45 వేల ఖర్చుతో సమకూర్చిన భిన్న రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. దసరా పర్వదినం రోజున స్వర్ణకవచ అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారుగా భక్తులకు దర్శనమివ్వనున్నారు.

– న్యూస్‌టుడే, వన్‌టౌన్

కనుల పండువగా అలంకరణ



దసరా నవరాత్రుల నేపథ్యంలో భీమిలి మండలం తాటితూరు పైడితల్లమ్మ తల్లికి శుక్రవారం నెమలి పించాలతో అలంకరణ చేశారు. కనుల పండువగా చేసిన ఈ అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

–న్యూస్‌టుడే, తగరపువలస

విశాఖ-బ్రహ్మపూర్ రైలుకు అదనపు బోగీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : దసరా పండగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాఖ-బ్రహ్మపూర్- విశాఖ (18526-18525) ఎక్స్‌ప్రెస్ రైలుకు రెండు సాధారణ రెండో తరగతి బోగీలు జత చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఈ బోగీలు ఈనెల 11 నుంచి 16 వరకు విశాఖ-బ్రహ్మపూర్ రైలుకు, ఈనెల 12 నుంచి 17 వరకు బ్రహ్మపూర్ విశాఖ రైలుకు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు గమనించి వినియోగించుకోవాలని కోరారు.

పర్యాటకుల సందడి



కురుసురా సబ్‌మెరైన్ వద్ద..

దసరా సెలవుల నేపథ్యంలో ఆర్కే బీచ్‌లోని సందర్శనీయ ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి పెరిగింది. శుక్రవారం కురుసురా సబ్‌మెరైన్, యుద్ధ విమానం టీయూ 142, విశాఖ మ్యూజియంల వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరి తిలకించారు. –ఈనాడు, విశాఖపట్నం

విశాఖ తీరంలో నౌకా విన్యాసాలు

సింధియా, న్యూస్‌టుడే : తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో విశాఖ తీరంలో జరుగుతున్న మలబార్-2024 సముద్ర విన్యాసాలు శుక్రవారం హార్బర్ ఫేజ్‌లో కొనసాగాయి. ఇండో-పసిఫిక్ ప్రాంత భద్రతలో అనుసరించాల్సిన వ్యూహాలపై అమెరికా, భారత్, ఆస్ట్రేలియా, జపాన్ నౌకాదళాల అధికారులు చర్చించారు. క్రాస్‌డెక్ అంశంలో భాగంగా నేవీ సిబ్బంది పరస్పర నౌకలను సందర్శించి వాటిలో ఉన్న ఆధునిక పరిజ్ఞానం, ఇతర వసతులపై ఆరా తీశారు. హార్బర్ దశలో ఐఎన్ఎస్ కమోర్తా, ఐఎన్ఎస్ దిల్లీ, యూఎస్ఏ నౌకలు చురుగ్గా పాల్గొన్నాయని నేవీ వర్గాలు వివరించాయి.



యుద్ధనౌక సందర్శనలో నేవీ సిబ్బంది

మద్యం దుకాణాలకు 8,336 దరఖాస్తులు

రుసుముల రూపంలో రూ. 166.72 కోట్ల ఆదాయం

మాధవధార, న్యూస్‌టుడే

ప్రైవేటు మద్యం దుకాణాల దరఖాస్తుల గడువు శుక్రవారం సాయంత్రం 7 గంటలతో ముగిసింది. దీంతో చివరి రోజు చాలా మంది ఆశావహులు మద్యం దుకాణాల కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించారు. సాయంత్రం 7 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రాత్రి 12 గంటల వరకు ఆన్‌లైన్‌లో డీడీలను సమర్పించే అవకాశం కల్పించినట్లుగా డిప్యూటీ కమిషనర్ డి.శ్రీరామ చంద్రమూర్తి తెలియజేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న మొత్తం 331 దుకాణాలకు సగటున ఒక్కో దుకాణానికి 25 దరఖాస్తులు వచ్చినట్లుగా ఆయన తెలిపారు. అనకాపల్లి జిల్లాలో సగటున ఒక దుకాణానికి 23 దరఖాస్తులు, అల్లూరి జిల్లాలో సగటున ఒక్క దుకాణానికి 30 దరఖాస్తులు వచ్చినట్లుగా ఆయన తెలియజేశారు.

అనుకున్నదాని కంటే తక్కువే..: ప్రైవేటు మద్యం దుకాణాల టెండర్లకు విశాఖ జిల్లాలో ఒక దుకాణానికి సగటున 25 దరఖాస్తులొచ్చాయి. దీనికి ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్లు కారణమా, లేక వ్యాపారుల్లో ఆసక్తి లేకపోవడమో తెలియదు గాని అనుకున్న దాని కంటే కాస్త తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. విశాఖ, అనకాపల్లి జిల్లాలు అభివృద్ధితో పాటు, ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాలు. ఈ ప్రాంతాల్లో ఒక్కో దుకాణానికి 30 నుంచి 35 దరఖాస్తులు కచ్చితంగా వస్తాయని ముందుగా భావించారు. అయితే ఆ స్థాయిలో దరఖాస్తులు రాకపోగా కొన్ని చోట్ల కూటమి నాయకులు సిండికేట్‌గా మారడంతో, ఇతరులచే దరఖాస్తులు వేయకుండా అడ్డుకున్నారనే ఆరోపణలున్నాయి.

జోక్యం వద్దని చెప్పినా..: విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు సంబంధించి కూటమి నాయకులు, వారి బంధువులు జోక్యం చేసుకోవద్దని నేరుగా సీఎం స్పష్టం చేసినప్పటికీ, కొంత మంది కూటమి ఎమ్మెల్యేలు పలుచోట్ల అడ్డుకోవడం జరిగింది. దీంతో అనుకున్నదాని కంటే తక్కువగా దరఖాస్తులు వచ్చాయి.

శుక్రవారం రాత్రి 9 గంటల వరకు ఉమ్మడి విశాఖ జిల్లాలో దరఖాస్తుల వివరాలు

జిల్లా	షాపులు	దరఖాస్తులు
విశాఖ	155	3923
అనకాపల్లి	136	3217
అల్లూరి	40	1196
మొత్తం	331	8336

రుసుముల రూపంలో.. ఉమ్మడి, విశాఖ జిల్లాలో మద్యం దుకాణాల కోసం శుక్రవారం రాత్రి 9 గంటల వరకు వచ్చిన 8336 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. దీంతో తిరిగి ఇవ్వని రుసుముల రూపంలో ప్రభుత్వానికి రూ.166.72కోట్లు ఆదాయం సమకూరింది.

అక్కడ ఎక్కువ: రాష్ట్రంలో అతి తక్కువగా దుకాణాలున్న అల్లూరి జిల్లాలో ఓ మాదిరిగా దరఖాస్తులు వచ్చాయి. 40 దుకాణాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో మొత్తం 1196 దరఖాస్తులు వచ్చాయి. ఒక దుకాణానికి సగటున 30 దరఖాస్తులు వచ్చాయి. అల్లూరి జిల్లలో ఉన్న తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన చింతూరు, రంపచోడవరంలో తెలంగాణ నుంచి వచ్చిన వ్యాపారులు పెద్దఎత్తున దరఖాస్తులు చేశారు. ఈ జిల్లాలో 36 నెంబర్ షాపునకు అత్యధికంగా 70, 37వ నెంబరు షాపునకు 67 దరఖాస్తులు వచ్చాయి.

అప్పుడు.. ఇప్పుడు ఆ బిల్డర్‌దే హవా!!

సింహాచల దేవస్థాన భూముల్లో అక్రమ కట్టడాలు

– ఈనాడు విశాఖపట్నం

వైకాపా హయాంలో సింహాచల దేవస్థాన భూములను నిర్భీతిగా ఆక్రమించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ ఆ వైకాపా నాయకులదే హవా సాగుతోంది. దేవస్థాన సిబ్బంది అనధికార నిర్మాణాలవైపు కన్నెత్తి చూడకుండా ఉండాలంటే 'ఆ బిల్డర్‌కు' రూ.2 లక్షలు ఇస్తే చాలనే ప్రచారం సాగుతోంది. అందుకు తగ్గట్టుగానే ఆ ఆక్రమిత భూముల్లో అదే బిల్డర్ ఒప్పందం కుదుర్చుకుని నిర్మించే భవనాల వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.



సింహగిరి కాలనీలోని సింహాచల దేవస్థాన భూముల్లో చేపట్టిన నిర్మాణం

సింహగిరిపై దందా: భీమిలి నియోజకవర్గ పరిధిలోకి వచ్చే 45వ వార్డు కైలాసపురం సింహగిరి కాలనీలో ఓ బిల్డర్ దందాకు తెరలేపారు. సింహాచల దేవస్థాన భూముల్లో ఇప్పటికే అనధికారికంగా నిర్మించిన భవనాలకు పైఅంతస్తులు వేయాలన్నా, కొత్తగా ఖాళీ స్థలంలో పాగా వేసి ఇళ్లు కట్టాలన్నా అంతా అతని కనుసన్నల్లోనే సాగుతోంది. దేవస్థాన అధికారులకు లంచాల పేరుతో డబ్బు వసూలు చేయడంతో పాటు, ఆ భవన నిర్మాణాలకు తానే బిల్డర్‌గా వ్యవహరిస్తారు. రూ. 8-9లక్షల్లో పూర్తయ్యే ఇంటి నిర్మాణంకు ఏకంగా రూ. 16-18లక్షలు వసూలు చేస్తారన్న విమర్శలున్నాయి. అయితే రౌడీ తరహా ఆ బిల్డర్ బెదిరింపులకు దిగుతుండటంతో చేసేదిలేక అడిగినంత సమర్పించుకుంటున్నట్లు సమాచారం. వైకాపాలో హవా సాగించిన ఆ బిల్డర్ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ అదే దందా కొనసాగిస్తున్నారు. గడిచిన మూడు నెలల్లో ఏకంగా 8 నూతన భవన నిర్మాణాలు చేపట్టడంపై ఇప్పటికే భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి కొందరు కూటమి కార్యకర్తలు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.



ఖాళీ స్థలంలో జరుగుతున్న ఇంటి నిర్మాణ పనులు

లంచం ఇవ్వకుండా నిర్మిస్తే అంతే..:

సదరు బిల్డర్‌ను సంప్రదించకుండా ఎవరైనా పైఅంతస్తులు కట్టినా, స్థలంలో కొత్త భవనాలు చేపట్టినా దేవస్థాన అధికారులు క్షణాల్లో వాలిపోతున్నారు. 'అక్రమ నిర్మాణం' అంటూ యంత్రాలతో కూలగొడుతున్నారు. అదే సదరు బిల్డర్ ద్వారా నిర్మించే భవనాల జోలికి మాత్రం వెళ్లకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ ఏదైనా ఆధారాలతో ఫిర్యాదులొస్తే ఆ బిల్డర్ నిర్మించిన కట్టడాలు పడగొట్టకుండా పాత ఫొటోలు ఉన్నతాధికారులకు చూపించి కొందరు దేవస్థాన సిబ్బంది కొమ్ముకాస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా దేవస్థాన ఈవో క్షేత్రస్థాయిలో పరిశీలించి దేవస్థాన భూములను రక్షించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తెలిసినవాడే కీచకుడు

మతిస్థిమితం లేని యువతి అపహరణ, అత్యాచారం

విజయనగరం నేరవార్తా విభాగం, భీమునిపట్నం, న్యూస్‌టుడే: తెలిసిన వాడే కీచకుడు అయ్యాడు. మతిస్థిమితం లేని యువతిని అపహరించి, ఆమెపై అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. భీమిలి స్టేషన్ పరిధిలోని ఓ కోళ్లఫారంలో పాచిపెంట మండలానికి చెందిన పి.శ్రీధర్(45) తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి పనిచేసేవాడు. అక్కడే ఉంటున్న మతిస్థిమితం లేని ఓ యువతి(20) కుటుంబంతో పరిచయం ఏర్పడింది. కొన్నాళ్లకు పని మానేసిన శ్రీధర్ ఈ నెల 3న యువతి తండ్రి ద్విచక్రవాహనంపై ఆమెను విజయనగరం సమీప గొట్లాం బైపాస్ వద్దకు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమెతోపాటు వాహనాన్ని బైపాస్ రోడ్డుపై వదిలేసి పరారయ్యాడు. అదేరోజు తమ కుమార్తెను శ్రీధర్ తీసుకెళ్లాడని, ఫోన్ చేస్తుంటే స్పందించట్లేదని భీమిలి పోలీసుస్టేషనులో తల్లిదండ్రులు ఫిర్యాదుచేశారు. పోలీసులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని బాధితులు చెబుతున్నారు. అదే రోజు మతిస్థిమితం లేని అమ్మాయి రహదారి పక్కన చాలా సేపటినుంచి ఉందని గుంకలాం గ్రామస్థులు విజయనగరం గ్రామీణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. అమ్మాయి వివరాలేవీ చెప్పలేకపోవడంతో స్కూటీపై నంబరు ఆధారంగా వివరాలు సేకరించగా, భీమిలి చిరునామా, తండ్రి ఫోన్ నంబరు వచ్చాయి. ఆయనకు ఫోన్ చేసి చెప్పగా వచ్చి కుమార్తెను తీసుకెళ్లిపోయారు. అయితే.. శరీరంపై గాయాలు చూసిన కుటుంబీకులు మళ్లీ భీమిలి పోలీసులను ఆశ్రయించారు. విజయనగరం గ్రామీణ పోలీసులు నిందితుడిని పట్టుకున్నారని, అక్కడికే వెళ్లి చెప్పాలని బాధితులను ఇబ్బంది పెట్టినట్లు తెలిసింది.

వారం తర్వాత దర్యాప్తు: ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో భీమిలి పోలీసులు వారం తర్వాత జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి విజయనగరం పోలీసులకు బదలాయించారు. విజయనగరం ఎస్పీ వకుల్ జిందల్ స్పందించి కేసు దర్యాప్తు బాధ్యతను మహిళా స్టేషన్‌కు అప్పగించారు. సీఐ నర్సింహమూర్తి ప్రత్యేక బృందాలను నియమించి, పాచిపెంట మండలం పి.కోనవలసలో నిందితుడు శ్రీధర్‌ను పట్టుకుని, ఈ నెల 10న రిమాండుకు తరలించారు. నిందితుడు తమ కుటుంబంతో నమ్మకంగా ఉండేవాడని బాధిత తల్లిదండ్రులు వాపోయారు. ఇలా చేస్తాడని ఊహించలేదని కంటతడి పెట్టారు.

దోపిడీ కేసులో నిందితుల పట్టివేత

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఇటీవల కత్తితో బెదిరించి దోపిడీకి పాల్పడిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు రెండో పట్టణ పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. నగరంలోని మల్కాపురం దుర్గానగర్‌కు చెందిన పరపతి తారక్ తన తల్లిని ఈనెల 8వ తేదీ అర్ధరాత్రి వేళ హైదరాబాద్ వెళ్లే బస్సు ఎక్కించి, జైలు రోడ్డు వద్ద వేచి ఉండగా.. ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు తారక్‌ను కత్తితో బెదిరించి అతడి నుంచి రూ.200 దోచుకున్నారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు ఈస్ట్ క్రైం ఇన్‌స్పెక్టర్ సీహెచ్ రాజులనాయుడు పర్యవేక్షణలో పోలీసులు నిందితులను పట్టుకున్నారు. వీరిలో ఒకరు మైనర్, మరొకరు భానోజీనగర్‌కు చెందిన నిమ్మతోరల పవన్‌కుమార్. వారి నుంచి రూ.100 నగదు, కత్తి స్వాధీనపర్చుకున్నారు. వీరి నుంచి నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధి దొండపర్తి వద్ద గతంలో దొంగిలించిన ద్విచక్రవాహనం, డైమండ్ పార్కు సమీపంలో దొంగిలించిన చరవాణిని కూడా రికవరీ చేశారు. పవన్‌కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు, మరో నిందితుడు మైనర్ అయినందున ప్రొటెక్షన్ హోంకు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

16 బస్సులపై కేసుల నమోదు

మాధవధార, న్యూస్‌టుడే: దసరా పండగ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై శుక్రవారం రవాణాశాఖ ఆధ్వర్యంలో పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 16 బస్సులపై కేసులు నమోదు చేసినట్లుగా డీటీసీ జి.ఆదినారాయణ తెలియజేశారు. ప్రయాణికుల నుంచి అధిక ధరలు వసూలు చేయడం, పర్మిట్, ఎఫ్‌సీలు లేకుండా తిరుగుతున్న పలు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసి, సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. ఈ నెల 16 వరకు ప్రత్యేక బృందాల ద్వారా ప్రతి రోజు తనిఖీలు నిర్వహించనున్నట్లుగా తెలియజేశారు. ప్రయాణికులకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా రవాణా కార్యాలయానికి తెలియజేయవచ్చునని తెలిపారు.



ట్రావెల్స్ బస్సు రికార్డులను పరిశీలిస్తున్న రవాణా శాఖ అధికారులు

ఆర్.ఐ.లకు బదిలీ

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లకు బదిలీలు జరిగాయి. ఎం.సతీష్(అనకాపల్లి)ని విశాఖ సిటీ ఆర్మ్‌డ్ పోలీసు విభాగానికి బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న కె.రాంబాబును ఇంటిలిజెన్స్‌కు బదిలీ చేశారు. విజయనగరం జిల్లాకు చెందిన టి.భగవాన్‌ను విశాఖ పోలీసు కమిషనరేట్‌లోని ఆర్మ్‌డ్ రిజర్వ్‌కు కేటాయించారు.

పండగ సమయం.. అంతా రద్దీ మయం

విశాఖపట్నం రైల్వేస్టేషన్ శుక్రవారం కిటకిటలాడింది. ఓ వైపు దసరా సెలవులు, మరో వైపు విజయవాడ దుర్గమ్మ దర్శనం కోసం వెళ్లే భక్తులతో రైళ్లన్నీ రద్దీగా మారాయి. విజయవాడ-విశాఖ మధ్య తిరిగే రత్నాచల్ వద్ద ప్రయాణికుల రద్దీని ఇక్కడ చూడొచ్చు. –ఈనాడు, విశాఖపట్నం



గాల్లో విహారం... నగర వీక్షణం

కైలాసగిరిపై సందర్శకుల్ని ఆకట్టుకొనేందుకు 'స్కైసైక్లింగ్'కు సిద్ధం చేస్తున్నారు. తీగలపై గాలిలో సైకిల్ తొక్కుకుంటూ ప్రకృతి అందాలను తిలకించే సదుపాయం మరికొన్ని రోజుల్లో అందుబాటులోకి రానుంది. ఇప్పటికే అందుకు అవసరమైన టవర్లను రెండు వైపులా సిద్ధం చేశారు. పనులు తుది దశకు చేరాయి.

– ఈనాడు, విశాఖపట్నం



అత్యాచారం కేసులో ఎస్ఎస్‌బీ ఉద్యోగి అరెస్టు

పూర్ణామార్కెట్ (అల్లిపురం), న్యూస్‌టుడే: పాతనగరంలో నివాసం ఉంటున్న ఓ యువతిని మోసం చేసిన సంఘటనలో సశస్త్ర సీమా దళ్(ఎస్ఎస్‌బీ) ఉద్యోగి ప్రసాద్‌ను వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించి వన్‌టౌన్ సీఐ భాస్కరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వన్‌టౌన్ పరిధిలో నివాసం ఉంటున్న ఓ యువతి(22)కి తన సోదరుడి స్నేహితుడైన ప్రసాద్‌తో పరిచయం ఏర్పడింది. క్రమంగా ప్రేమగా మారింది. ఆమెను పెళ్లి చేసుకుంటానని ప్రసాద్ నమ్మించడంతో ఇద్దరూ దగ్గరయ్యారు. ప్రసాద్‌ను పెళ్లి చేసుకోమని ఆమె నిలదీయగా అతను అంగీకరించలేదు. తనను ప్రసాద్ చేశాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతనిపై అత్యాచార కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

వైద్యం కోసం వచ్చి వ్యక్తి అదృశ్యం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ మానసిక ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. దీనికి సంబంధించి మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన వెంకట బగడ దినేష్ కుమార్ (26) మానసిక సమస్యతో బాధపడుతూ అక్టోబర్ 1న మానసిక ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చాడు. ఆ తర్వాత కనిపించకపోవడంతో తల్లి లక్ష్మీ దీనిపై మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సి.ఐ రమణయ్య ఆధ్వర్యంలో హెచ్.సి మధుసూదనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎటు చూసినా 'మత్తే' చిక్కితే ఇక అంతే!

- యువత, కళాశాలల విద్యార్థులే లక్ష్యంగా నగరంలో అమ్మకాలు
- చాక్లెట్లు, సిగరెట్లు, ద్రవ రూపాల్లో గంజాయి
- పోలీసుల విస్తృత తనిఖీలతో వెలుగులోకి

ఈనాడు–విశాఖపట్నం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా మార్చేశారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి పట్టుబడ్డా దాని మూలాలు విశాఖ నుంచే ఉండటం గమనార్హం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గంజాయిపై ఉక్కుపాదం మోపేందుకు నడుంబిగించింది. వంద రోజుల ప్రణాళికలో భాగంగా సాగు, రవాణా, అమ్మకాలపై పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టారు. చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమేరాలు ఏర్పాటు చేయడంతోపాటు, డైనమిక్ తనిఖీలకు శ్రీకారం చుట్టారు. ఈ తనిఖీల్లో గంజాయి వివిధ రూపాల్లో పట్టుబడుతుండటం చర్చనీయాంశంగా మారింది. వీటిని వినియోగించే వారు రకరకాల రోగాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు.

చాక్లెట్లు: గంజాయిపై నిఘా పెంచడంతో వ్యాపారులు అమ్మకాలకు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. గంజాయిని పొడిగా చేసి చాక్లెట్ల రూపంలో మార్చేస్తున్నారు. వగరుగా చప్పరించే చాక్లెట్లను 4 గ్రాముల గంజాయితో తయారు చేస్తున్నారు. వీటిని పాన్ షాపులలో పెట్టి ఒక్కొక్కటి రూ.50 చొప్పున విక్రయిస్తున్నారు. గత నెల 29వ తేదీ టూటౌన్ పరిధిలోని క్రాంతి థియేటర్ ఎదురుగా ఉన్న పాన్‌షాపులో 133 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకుని నిందితుడు మనోజ్ కుమార్‌ను అరెస్టు చేసి ఎన్‌డీపీఎస్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేశారు.



సిగరెట్లు: గంజాయి పొడి చేసి సిగరెట్లలో నింపి అమ్మకాలు చేస్తున్నారు. ఒక్కో సిగరెట్ రూ.70 చొప్పున పాన్‌షాపుల్లో అమ్ముతున్నారు. వీటిని కొనుగోలు చేసేవారికి ప్రత్యేక కోడ్‌లు ఇస్తున్నారు. ఆ కోడ్ చెప్పిన వారికే ఆయా పాన్‌షాపుల్లో గంజాయి సిగరెట్ విక్రయిస్తారు. ఇటీవల బీచ్ రోడ్డులోని ఓ దుకాణంలో 170 గంజాయి సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు.

ద్రవరూపం: గంజాయిని ద్రవ రూపంలోనూ విక్రయిస్తున్నారు. ద్రవరూపంలోని గంజాయిని సిగరెట్‌పై ఒక చుక్క వేసి కాల్చడం లేదా నేరుగా వాసన పీల్చితే మత్తులోకి జారుకుంటారు. హాష్ ఆయిల్ (గంజాయి నూనె)ను ఆవిరి పీల్చడం, ధూమపానంలో ఉపయోగిస్తారు. గత నెల 20న మధురవాడ స్టేడియం వద్ద 5కేజీల హాష్/వీడ్ ఆయిల్‌ను కల్గి ఉన్న ముగ్గురిని అరెస్టు చేశారు. తాజాగా సీసీ పక్కీలో పోలీసులు వెంటాడి కారులో ఉన్న లీటరు ద్రవరూప గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేక టాస్క్‌ఫోర్స్: గంజాయిపై ఉక్కుపాదం మోపేందుకు యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌ను (ఏఎన్‌టీఎఫ్) ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఐజీ స్థాయి అధికారిని ఏఎన్‌టీఎఫ్‌కు అధిపతిగా నియమిస్తున్నట్లు ఇప్పటికే డీజీపీ విశాఖ పర్యటనలో ప్రకటించారు. విశాఖ, పాడేరులో స్టేట్ టాస్క్‌ఫోర్స్ విభాగాలుంటాయని, 1908 టోల్ ఫ్రీ నెంబరుగా ఏర్పాటు చేయాలని మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఏజెన్సీలో సాగుకు పెట్టుబడి పెడుతున్న వ్యాపారులు, రవాణా చేసే కొరియర్లు, స్మగ్లర్లపై ఈ టాస్క్‌ఫోర్స్ దృష్టిపెడితే గంజాయి సాగు, రవాణా కొంతమేర అరికట్టడం సాధ్యమవుతుందని భావిస్తున్నారు.

వంద రోజుల ప్రణాళికలో

గత మూడునెలల్లో నమోదైన టాస్క్‌ఫోర్స్ కేసులు: 21

అరెస్టు: 60 మంది

స్వాధీనం చేసుకున్న గంజాయి: 900 కేజీలు

రైల్వే, పోలీసుల తనిఖీల్లో దొరికింది: 1,000 కేజీలకు పైగా

ద్విచక్రవాహనం అదుపుతప్పి రైతు మృతి

పరవాడ, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం అదుపు తప్పి రైతు మృతి చెందిన ఘటన పెదగంట్యాడమండలం పాలవలసలోని హిందుజా పవర్‌ప్లాంట్ ప్రహరీ గోడ వద్ద శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. దువ్వాడ సీ.ఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పాలవలస గ్రామానికి చెందిన కాకి రామారావు (70) వ్యవసాయ పనులు చేస్తుంటారు. ఎప్పటిలాగే ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై మంచినీటి ట్యాంకును తీసుకుని జీడిమామిడితోటకు బయలుదేరారు. దారి వెంబడి బురదగా ఉండడంతో వాహనం అదుపుతప్పి కిందపడ్డారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న ప్రహరీ గోడకు తల తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు దువ్వాడ సీ.ఐ తెలిపారు.



కాకి రామారావు (పాతచిత్రం)

బూడిద లారీలే కారణమంటూ నిరసన

విషయం తెలుసుకున్న పాలవలస గ్రామస్థులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని నిరసన చేపట్టారు. హిందుజా ప్లాంటు నుంచి ఫ్లైయాష్ బూడిదను తీసుకెళ్లే లారీల రాకపోకలు కారణంగా పెద్ద పెద్ద గోతులు ఏర్పడి రోడ్డంతా బురదమయంగా మారిందన్నారు. ఆ కారణం వల్లే ద్విచక్రవాహనం అదుపుతప్పి రామారావు మృతి చెందారన్నారు. రహదారిలోని బూడిద లారీల రాకపోకలు నిలిపివేయాలని మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని మృతదేహాన్ని అక్కడే ఉంచి సాయంత్రం వరకు గ్రామస్థులు ఆందోళన చేశారు. దీంతో బాధిత కుటుంబానికి రూ.15 లక్షల పరిహారంతో పాటు దహన సంస్కారాల నిమిత్తం రూ.50 వేలు ఇస్తామని ఫ్లైయాష్ బూడిద తరలింపు కాంట్రాక్టరు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించినట్లు గ్రామస్థులు తెలిపారు.

మాజీ మంత్రి గురునాథరావుకు నివాళి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు జయంతి సందర్భంగా శుక్రవారం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేకు కోసి వేడుకలు జరుపుకొన్నారు. వైకాపా నాయకులు బొత్స సత్యనారాయణ, అమర్‌నాథ్, గొలగాని హరి వెంకట కుమారి, గొల్ల బాబూరావు, కుంభా రవిబాబు, వరుదు కల్యాణి, తైనాల విజయకుమార్, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, చింతలపూడి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.



విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు బొత్స సత్యనారాయణ తదితరులు

'టీసీఎస్‌కు పునాది వేసింది వైకాపా ప్రభుత్వమే'

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: టీసీఎస్‌ను విశాఖలో ఏర్పాటుకు వైకాపా ప్రభుత్వంలో అప్పటి ఐటీ మంత్రి గౌతంరెడ్డి హయాంలోనే సంప్రదింపులు జరిగాయని మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. లాసన్స్‌బేకాలనీ వైకాపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సి.ఎం. పోర్టల్‌లో జగన్‌మోహన్‌రెడ్డి టీసీఎస్ ఛైర్మన్‌తో సమావేశమైన పుటేజీలు ఎందుకు తొలగించారన్నారు. టీసీఎస్ విశాఖ రావడానికి వైకాపా ప్రభుత్వమే పునాది వేసిందన్నారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్రానికి తెదేపా మద్దతు ఉపసంహరిస్తే తప్ప కేంద్రం దిగిరాదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఐటీఐ విద్యార్థి అదృశ్యం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఓ విద్యార్థి అదృశ్యంపై పీఎంపాలెం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. ఆ వివరాలిలా.. మధురవాడ వాంబేకాలనీ బ్లాకు నెంబరు-11 ఎఫ్ఎఫ్-8లో నివాసం ఉంటున్న నరవ అవినాష్ బక్కన్నపాలెంలోని దివ్యాంగుల ఐటీఐలో శిక్షణ పొందుతున్నాడు. అతని మానసిక స్థితి ఇటీవల సరిగా ఉండడం లేదు. ఈ నెల 9వ తేదీన శిక్షణ కేంద్రానికి వెళ్తున్నానని చెప్పి తిరిగి ఇంటికి చేరుకోలేదు. అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	120	118
లైవ్	142	138
డ్రెస్డ్	206	246
స్కిన్‌లెస్	234	256

పెందుర్తి

తెరపై ఈనాడు
పెందుర్తిలో..
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - దేవర
స్క్రీన్-2 - విశ్వం

ఉత్సాహంగా వైజాగ్ ప్రీమియర్ లీగ్ సీజన్ ర్యాలీ

ఎం.వి.పి.కాలనీ, పెదవాల్తేరు, న్యూస్‌టుడే : వైజాగ్ ప్రీమియర్ లీగ్ సీజన్ పోటీలకు సంబంధించిన అవగాహన ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. శుక్రవారం ఉదయం బీచ్‌రోడ్డులో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కేఆర్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది రాజా, రాష్ట్ర బార్ అసోసియేషన్ సభ్యులు నర్సింగరావులు ఈ ర్యాలీని ప్రారంభించారు. క్రికెట్ క్రీడాకారులు పలువురు ర్యాలీలో పాల్గొని వై.ఎం.సి.ఎ. వరకు నడిచారు. న్యాయవాదులు సుమన్, నరేష్, రాజశేఖర్, రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే:
సమస్య: సబ్బవరం నుంచి బల్లిపాలెం వెళ్లనున్న రహదారి అధ్వానంగా ఉంది. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. - మామిడి శంకరరావు సర్పంచి బల్లిపాలెం
సమాధానం: క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. మండల సమావేశంలోనూ చర్చించి రహదారి నిర్మాణానికి కృషి చేస్తాం. - పి.పద్మజ, ఎంపీడీవో సబ్బవరం

మేమున్నాం.. మీకు తోడుగా 10 AM - 1 PM
పెందుర్తి : 90598 98721 వేపగుంట: 93472 79909

వేడుకగా తిరువీధి


పూజలందుకున్న అమ్మవార్లు

సింహాచలం: సింహగిరిపై అప్పన్న స్వామి దేవాలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి కనుల పండువగా జరిగింది. అర్చకులు చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మీ అమ్మవార్లను పట్టు పీతాంబరాలు, పూలమాలలతో అలంకరించి పల్లకీలో అధిష్ఠింపజేశారు. నాద స్వర మంగళవాయిద్యాలు, వేద పారాయణల నడుమ దేవతామూర్తులకు ఆలయ బేడామండపంలో తిరువీధి నిర్వహించారు. ఉదయం సింహవల్లీ తాయార్ సన్నిధిలో అమ్మవారికి విశేష ఆరాధనలు, అర్చనలు జరిగాయి.

అధ్వాన దారి.. తప్పని తిప్పలు

పరవాడ, న్యూస్‌టుడే

జీవీఎంసీ 77వ వార్డు పరిధి పిట్టవానిపాలెం నుంచి మరదదాసరిపేట మీదుగా దేవాడ వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడికక్కడ గుంతలు దర్శనమివ్వడంతో ప్రయాణం నరకం చూపిస్తోంది. రోడ్డు అంచులు పలుచోట్ల దెబ్బతిన్నాయి. పిట్టవానిపాలెం, దేవాడ, మరడదాసరిపేట, నమ్మిదొడి, హిందుజా పవర్‌ప్లాంట్‌కు వెళ్లే కార్మికులు, వాహనదారులతో నిత్యం రద్దీగా ఉంటుంది. అటుగా వెళ్లేవారు నానా అవస్థలకు గురవుతున్నారు. రాత్రి వేళ ప్రయాణం మరింత ఆందోళనకరంగా మారింది. రహదారి దుస్థితిని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


మరడదాసరిపేట-దేవాడ మధ్యలో దెబ్బతిన్న రహదారి

నేడు శ్రవణానక్షత్ర వేడుకలు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట రవినగర్ శేషాద్రిశిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్ర వేడుకలు శుక్రవారం జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు జరుగుతాయన్నారు. అనంతరం భక్తుల ఆర్థిక సహాయంతో మధ్యాహ్నం అన్నప్రసాదవితరణ జరుగుతుందని పేర్కొన్నారు.

పరవాడ: ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీ కొండపై కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 12న శ్రవణ నక్షత పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఆర్చకులు గురువారం తెలిపారు. స్వామివారికి పంచామృత అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు చేస్తామన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన


వాటర్‌ఫ్రంట్ చెరువు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెంలోని ఏపీ గ్రీనరీ కార్పొరేషన్, జీవీఎంసీ నిధులు రూ.2 కోట్లతో చేపట్టిన వాటర్ ఫ్రంట్ చెరువు అభివృద్ధి పనులతో పాటు ఎకో వైజాగ్ ఉద్యానవనాన్ని శుక్రవారం వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు పరిశీలించారు. సంబంధిత పనులు దాదాపు పూర్తికావడంతో దీన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. పనుల్లో కొన్ని మార్పులు చేయాలని జీవీఎంసీ సిబ్బందికి సూచించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

14న మద్యం దుకాణాలకు డ్రా

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం సబ్‌డివిజన్ పరిధిలోని సబ్బవరం, పరవాడ మండలాలకు సంబంధించిన మద్యం దుకాణాలకు ఈనెల 14న ఉదయం 8 గంటల నుంచి జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రా తీయడం జరుగుతుందని సబ్బవరం ఎక్సైజ్ సీఐ బి.అనిల్‌కుమార్ తెలిపారు. ఆయన శుక్రవారం సాయంత్రం సబ్బవరం ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో నిర్ణయించిన స్థలానికి బదులుగా అనకాపల్లి నూకాలమ్మ గుడి సమీపంలో సత్య లక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాలు గవరపాలెం రోడ్ సమీపంలో డ్రా తీయడం జరుగుతుందన్నారు. సబ్బవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరవాడ, సబ్బవరం మండలాలు ఉన్నాయన్నారు. ఈ రెండు మండలాలకు 19 షాపులు నోటిఫై చేయడం జరిగిందన్నారు. సబ్బవరం మండలానికి చెందిన 8 దుకాణాలకు గాను 226 దరఖాస్తులు రాగా.. పరవాడ మండలంలోని 11 దుకాణాలకు 101 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.


డివిజన్ ఎక్సైజ్ సీఐ బి.అనిల్‌కుమార్

శ్రీనివాసుడికి వైభవంగా తిరుమంజనం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకుడు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు జరిపారు. పంచామృతాలు, ఫలోదకాలతో బ్రహ్మాండనాయకుడికి స్నపన తిరుమంజనం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. నూతన వస్త్రాలు అలంకరించి ధూపదీప సేవలతో ఆరాధించారు. అష్టోత్తర శతనామార్చనతో కొలిచారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


వేంకటాద్రిపై శ్రీవారికి తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకుడు

వివాహితను వేధిస్తున్న యువకుడి అరెస్టు

ఎం.వి.పి.కాలనీ: వివాహిత ఫొటోలు వారి కుటుంబ సభ్యులకు పంపించి వేధిస్తున్న ఓ యువకుడిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరానికి చెందిన ఓ మహిళను రాజేష్ అనే యువకుడు గుర్తుతెలియని ఇన్‌స్టా ఖాతా నుంచి రిక్వెస్టు పంపి పరిచయం పెంచుకున్నాడు. వీరు వీడియోకాల్ చేసుకున్న సమయంలో కొన్ని అభ్యంతరకర దృశ్యాలు రాజేష్ స్క్రీన్‌షాట్ తీసి డబ్బులు ఇవ్వకుంటే వాటిని మీ కుటుంబ సభ్యులకు పంపిస్తానని వివాహితను బెదిరించేవాడు. ఆమె డబ్బులు ఇవ్వకపోవటంతో కొన్ని చిత్రాలు కుటుంబ సభ్యులకు పంపించటంతో ఆమె సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. విజయనగరానికి చెందిన రాజేష్ (27) ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు.

మోదీ నాయకత్వంపై విశ్వాసం : భాజపా

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసిస్తూ, భాజపాలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర అన్నారు. శుక్రవారం పెదగంట్యాడ నెల్లిముక్కులో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు. ఈనెల 15 వరకు నమోదు కొనసాగుతుందన్నారు. గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ అన్ని వార్డుల్లోనూ సభ్యత్వాలు చేస్తున్నామన్నారు. సభ్యులు రోహిణి, రమణ, దానేశ్, జగదీశ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


వివరాల నమోదులో భాజపా జిల్లా అధ్యక్షుడు రవీంద్ర, తదితరులు

కనులపండువగా అప్పన్న నిత్యకల్యాణం


అలంకరణలో స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం శుక్రవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన, బాలభోగం సేవలు జరిపారు. శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

రతన్ టాటాకు భాజపా శ్రేణుల నివాళులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : రతన్‌టాటా గొప్ప మానవతావాది అని.. దేశాభివృద్ధిలో ఆయన పాత్ర అమోఘమని భాజపా జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర అన్నారు. లాసన్స్‌బేకాలనీ భాజపా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం రతన్ టాటా మృతి సందర్భంగా సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ.. రతన్ టాటా విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి కృషిచేశారన్నారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రధాని మోదీని విమర్శిస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. షర్మిల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

స.హ. చట్టం.. అమలు నైరాశ్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే

దాని పేరు సమాచార హక్కు చట్టం. ప్రారంభంలో ఎక్కడ చూసినా దాని గురించే చర్చ. దాపరికాలు లేకుండా పౌరులకు సమాచారమివ్వాలన్నదే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను తీసుకొచ్చేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని అంతా భావించారు. అయితే ఇందులో కొంత సమన్వయం లోపించడంతో నేటికీ అందని ద్రాక్షగానే ఉంది. నేడు సమాచార హక్కు దినోత్సవం సందర్భంగా కథనం.

★ నగరంలోని అల్లిపురానికి చెందిన వ్యక్తి సమాచార హక్కు చట్టం (స.హ) కింద ఒక ఇంజినీరింగ్ శాఖకు దరఖాస్తు చేశారు. నిర్ణీత గడువు 30 రోజుల్లో సమాచారమివ్వాల్సి ఉండగా... అంత వరకు వేచి ఉండి అడిగిన వివరాలు లేవంటూ అధికారులు సమాధానమిచ్చారు. దీంతో దరఖాస్తుదారునికి ఏం చేయాలో పాలుపోని స్థితి ఎదురైంది.

★ గాజువాకకు చెందిన మరో వ్యక్తి రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 1978లో ఇచ్చిన భూ పట్టా రికార్డులు అందజేయాలని దరఖాస్తు చేశారు. ఆ సమాచారం తమ వద్ద లేదని సదరు అధికారులు చెప్పారు. సంబంధిత రికార్డు ఎక్కడ లభ్యమవుతుందో తెలియక సతమతమవుతున్నారు.



అమలు అంతంతమాత్రమే..

కేంద్ర ప్రభుత్వం 2005 అక్టోబరు 12న సమాచార హక్కు చట్టం తీసుకొచ్చింది. రహస్యాలు లేకుండా ప్రభుత్వ శాఖల నుంచి పౌరులు అడిగిన సమాచారం ఇవ్వాలన్నదే దీని ప్రధాన ఉద్దేశం. నిర్ణీత గడువుకి స్పందించకుంటే పై అధికారులకు అప్పీలు చేయవచ్చు. అప్పటికీ సరైన సమాచారం రాకుంటే సహ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చు. అధికారులు ఎప్పటికప్పుడు తమదైన శైలిలో దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కట్టె, కొట్టె, తెచ్చే అన్నరీతిలో సమాధానాలు ఉంటున్నాయని దరఖాస్తుదారులు వాపోతున్నారు.

అవసరం లేకున్నా..

కొంతమంది లిటిగేషన్ కోసం చట్టాన్ని వాడుకుంటున్నారని, అవసరం లేకున్నా పదేపదే దరఖాస్తులు చేస్తూ ముప్పుతిప్పలు పెడుతున్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. సంబంధం లేని అంశాలను సైతం అడుగుతున్నారని, ఏళ్ల క్రితం నాటి సమాచారం అందుబాటులో లేక ఇబ్బందులు తప్పడం లేదని కొంత మంది అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

సమీక్షలు లేవు.. తనిఖీలు కరవు

స.హ చట్టం అమలుపై కొన్నేళ్ల నుంచి సమీక్షలతో పాటు కార్యాలయాల తనిఖీలూ లేవు. తొలినాళ్లలో కమిషనర్లు జిల్లాల పర్యటనకు వచ్చి ప్రభుత్వ కార్యాలయాలను సందర్శిస్తూ అమలు తీరుపై ఆరా తీస్తూ రికార్డులను పరిశీలించేవారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక అలాంటివి తగ్గిపోయాయి. జిల్లా స్థాయిలో ఈ చట్టం అమలుపై కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమన్వయ కమిటీ సమావేశాల నిర్వహణ అంతంత మాత్రంగానే ఉంది.

సమన్వయం అవసరం..

పౌరులు అడిగే సమాచారాన్ని పక్కాగా అందజేసే విధంగా యంత్రాంగం చర్యలు చేపట్టాలని, సమన్వయ కమిటీ సమావేశాలు జిల్లా స్థాయిలో నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

రెవెన్యూ శాఖకే ఎక్కువగా...

జిల్లాలో 74 వరకు ప్రభుత్వ కార్యాలయాలున్నాయి. వీటికి నెలకు 1200 వరకు దరఖాస్తులు వస్తున్నాయి. వీటిలో ఒక్క రెవెన్యూ శాఖకే 400 వరకు రాగా.. తదుపరి స్థానంలో జీవీఎంసీ ఉంటోంది. అక్కడ నెలకు 100 నుంచి 120 వరకు దరఖాస్తులు వస్తాయని చెబుతున్నారు. కొన్ని శాఖలకు పదికి మించి కూడా రావడం లేదు.

★ రెవెన్యూశాఖను తీసుకుంటే గత 9 నెలల వ్యవధిలో 3,684 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 93 శాతం మేర అంటే 3,458 దరఖాస్తులను పరిష్కరించారు. మిగిలినవి వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ఇతర ప్రభుత్వ శాఖల్లో సైతం ఇటువంటి పరిస్థితే నెలకొంది.

ఆన్‌లైన్‌లోనూ ఆర్టీఐ దరఖాస్తులను స్వీకరించాలి



కేంద్ర ప్రభుత్వ శాఖల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ శాఖలు కూడా ఆన్‌లైన్‌లో ఆర్టీఐ దరఖాస్తులను స్వీకరించే విధానాన్ని ప్రవేశపెట్టాలి. దీంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుపడుతుంది. దేవాదాయశాఖను సైతం ఆర్టీఐ పరిధిలోకి తేవాలి. జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశాలు తరచూ నిర్వహిస్తూ ఆర్టీఐ అమలును పటిష్ఠం చేయాలి.
– కాండ్రేగుల వెంకటరమణ, ఆర్టీఐ ఉద్యమకర్త

రోడ్లపైనే నిరీక్షణ.. లారీల్లోనే విశ్రాంతి..

న్యూస్‌టుడే, సింధియా



టెర్మినల్ రహదారిలో నిలిపి ఉన్న ట్యాంకర్లు

విశాఖపట్నంలోని చమురు టెర్మినల్స్ ఉన్నా.. ట్యాంకర్లు నిలిపేందుకు ప్రత్యేక సదుపాయాలు లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన సిబ్బందికి ఇక్కట్లు తప్పడం లేదు. స్థానిక హెచ్‌పీసీఎల్‌కు (హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) మాత్రమే పార్కింగ్ యార్డు ఉంది. మిగిలిన ఐఓసీ(ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్), బీపీసీఎల్‌కు(భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) ఎలాంటి సదుపాయం లేదు.



ట్యాంకర్ వద్దే వంట చేస్తున్న ఝార్ఖండ్ వాసి

★ ఒడిశా, ఝార్ఖండ్, మహారాష్ట్రకు చెందిన ట్యాంకర్ల సిబ్బంది విమానయాన ఇంధనం (ఏటీఎఫ్), ఫర్నేస్ ఆయిల్, బిట్‌మెన్(తారు) కోసం విశాఖ వచ్చి రోజుల తరబడి టెర్మినల్ల రహదారులపైనే ఉంటున్నారు. వారాంతపు సెలవులు, పండగ రోజుల్లో లోడింగ్ ఉండదు. ఆ సమయంలో ట్యాంకర్ల సిబ్బంది రోడ్డుపైనే వంటావార్పు చేస్తూ, లారీల్లోనే విశ్రాంతి తీసుకుంటూ రోజులు గడపాల్సి వస్తోంది.

★ ఈ సమస్యను పరిష్కరించేలా కొన్నేళ్ల నుంచి 'ప్రత్యేక బే' సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నా... కార్యరూపం దాల్చడం లేదు. ఇప్పటికైనా సంబంధిత విభాగాల అధికారులు చొరవ చూపి పార్కింగ్ సదుపాయం, విశ్రాంత గదులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

వ్యాను ఢీకొని బాలుడి మృతి




షణ్ముఖ్ (పాత చిత్రం)

గుర్ల, న్యూస్‌టుడే: వ్యాను ఢీకొన్న ఘటనలో బాలుడు మృతి చెందిన సంఘటన విజయనగరం జిల్లా గుర్ల మండలం పాలవలసలో శుక్రవారం చోటు చేసుకుంది. గుర్ల ఎస్‌ఐ పిసిని నారాయణరావు అందించిన వివరాల ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన చింతల ఈశ్వరరావు కుమారుడు షణ్ముఖ్ (5) దసరా సెలవులకు గుర్లలోని తాతగారింటికి వచ్చాడు. గ్రామంలోని ఓ కల్లం వద్ద ఆడుకుంటుండగా శుక్రవారం వ్యాను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే విజయనగరం ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గుర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థిని దుర్మరణం

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం



నిషిత (పాతచిత్రం)

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఓ రోడ్డు ప్రమాదం ఆ ఇంట విషాదాన్ని నింపింది. ఈ సంఘటనలో వైద్య విద్యార్థిని తల్లి ఎదుటే దుర్మరణం పాలైంది. దీనికి సంబంధించి ఆరిలోవ ట్రాఫిక్ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎండాడలో నివాసం ఉంటున్న కాంచన పద్మనాభం మండలం ఐనాడ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఆమె ఎన్‌ఆర్‌ఐ కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్న కుమార్తె నిషిత(20)తో కలిసి ఎండాడ నుంచి నగరంలోకి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. జూ పార్కు వద్దకు వచ్చేసరికి వీరి వాహనం ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న కుమార్తె నిషిత ఎగిరి రోడ్డుమీద పడ్డారు. తలకు తీవ్రగాయం కావడంతో సంఘటన స్థలంలోనే ప్రాణాలు విడిచారు. వాహనం నడుపుతున్న తల్లి కాంచనకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. వివరాలు నమోదు చేసుకుని ఆరిలోవ శాంతిభద్రతల విభాగం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తీరానికి కొట్టుకు వచ్చిన మృతదేహం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి మృతదేహం తీరానికి కొట్టుకువచ్చింది. దీనికి సంబంధించి ఎంవీపీ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం అప్పూఘర్ తీరం వద్ద సుమారు 45 సంవత్సరాల వయసుగల వ్యక్తి శవం కొట్టుకువచ్చింది. మృతదేహం నీటిలో ఉబ్బి పూర్తిగా పాడైపోయి ఉంది. నల్లటి జీన్ ఫ్యాంట్, బెల్ట్ ధరించి ఉన్నాడు. సి.ఐ. జె.మురళి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. ఆచూకీ తెలిసిన వారు ఎంవీపీ పోలీసు స్టేషన్‌కు సంప్రదించాలన్నారు.

బాలికలకు భరోసా ఇద్దాం...



ఆగని బాల్య వివాహాలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే

బాలికల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి ఉన్న అవకాశాలపై దృష్టి సారించడమనేది ఈ ఏడాది అంతర్జాతీయ బాలికల దినోత్సవ ప్రధాన ఎజెండా. వారి నాయకత్వాన్ని ప్రోత్సహించడం, దృఢ సంకల్పంతో ముందుకు నడిచే బాలికల మనోస్థైర్యాన్ని, వారికున్న నైపుణ్యాలను, నాయకత్వాన్ని బలోపేతం చేయడం ముఖ్య అంశం. అయితే బాలికలు వారికున్న హక్కుల్ని ఎంతవరకు సాధించుకున్నారనేది ఇప్పటికీ ప్రశ్నార్థకమే. జీవించే హక్కు, విద్యా హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యం, అభివృద్ధి, ఆరోగ్యం, గుర్తింపు, వివక్షకు గురికాకుండా సమాన హక్కులను అనుభవించే హక్కుల్లో చాలా వరకు వారికి అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. సురక్షిత వాతావరణంలో బాలికలు సంచరించే చక్కని పరిస్థితులు నేటికీ మృగ్యమే. వివక్ష కుటుంబ స్థాయి నుంచే ఆరంభం కావడం అత్యంత విషాదకరం.

దిగువ, మధ్యతరగతి కుటుంబాలలో మగ పిల్లలను ఉన్నత చదువులకు పంపించడం, బాలికలను ఉన్నత పాఠశాల స్థాయిలోనే మాన్పించి కుటుంబ బాధ్యతలను అప్పగించడం జరుగుతోంది. బాల్య వివాహాలతో వారి భవిష్యత్తును మధ్యలోనే నిలిపివేయడం వంటి పరిస్థితులు సుమారు 80 శాతం పైబడి బాలల్లో కనిపిస్తున్నాయి. మన రాష్ట్రంలో విశాఖపట్నం, అల్లూరి, శ్రీకాకుళం, కర్నూలు, విజయవాడ, ఒంగోలు తదితర ప్రాంతాలలో బాల్య వివాహాలు ఎక్కువగా నివేదికలు చెబుతున్నాయి. ఉపాధి వేటలో బాలికలు అక్రమ రవాణాకు గురయ్యే అవకాశాలు ఎక్కువవుతున్నాయి. సైబర్ అఘాయిత్యం పెరిగింది. వాటిబారి బాలికలను అప్రమత్తం చేయడం తప్పనిసరి.

★ కేంద్ర విద్యాశాఖ ఈ నివేదిక 2022 ప్రకారం దేశంలో ఉన్నత పాఠశాల స్థాయిలో బడి మానేసిన బాలికల శాతం 20.90 శాతంగా వెల్లడించింది. పాఠశాలల్లో ఆడపిల్లల చదువుకు అనువైన మౌలిక సదుపాయాల లోపం ఓ ప్రధాన సమస్యగా మారింది. ఇంటికి దగ్గరలోనే పాఠశాల ఉంటే బాలికలను సుమారు 30% మంది నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు కూడా వారిని బడికి పంపిస్తారు. కానీ ఉన్నత పాఠశాల వారి నివాస ప్రాంతాలకు దూరం కావడం వల్ల ఎక్కువ శాతం మంది ఆడపిల్లలు బడికి దూరమవుతున్నారు.

అక్రమ రవాణాను అరికట్టాలి



ప్రేమ, పెళ్లి పేరిట బాలికల అక్రమ రవాణాను అరికట్టాలి. గ్రామ, వార్డు స్థాయిలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం పిల్లల పట్ల జాగరూకత వహించాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల్ని అరికట్టడానికి జిల్లా స్థాయిలో ఉన్న అన్ని యంత్రాంగాల్ని తక్షణం ఏర్పాటు చేయాలి. బాలికలకు ఆత్మస్థైర్యం కోసం తగిన జీవన నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పాలి.
– హరివెంకటరమణ, విద్యా విషయ విశ్లేషకులు

దేశాభివృద్ధిలో 'ఎంఎస్‌ఎంఈ'ల పాత్ర కీలకం



మాట్లాడుతున్న శివశంకర్, పక్కన వాసే, ఐలా ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్), న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో ఎంఎస్‌ఎంఈల పాత్ర కీలకమని ఏపీ ఎంఎస్‌ఎంఈ డీసీ (అధ్యక్షుడు) లము, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ) ఛైర్మన్ టి.శివశంకర్ అన్నారు. శుక్రవారం ఆయన ఆటోనగర్‌లోని వాసే ని సందర్శించారు. ఈ సందర్భంగా వాసే, ఐలా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో 40 శాతం ఆదాయం ఎంఎస్‌ఎంఈల ద్వారా వస్తుందని, సుమారు 6 కోట్ల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఎంఎస్‌ఎంఈ డీసీ ద్వారా అందిస్తున్న రాయితీలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశ్రామికవేత్తల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆటోనగర్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ఐలా ఛైర్మన్, పారిశ్రామికవేత్తలు పాండురంగ ప్రసాద్, కె.సత్యనారాయణరెడ్డి, వీకేటీ సత్యనారాయణ, సాంబశివరావు, కె.ఈశ్వరరావు, ప్రభాకర్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఛార్జీల భారం.. మోయలేం..!

ఉక్కు ఉద్యోగుల ఆవేదన

ఉక్కునగరం(స్టీల్‌సెక్టార్–3), న్యూస్‌టుడే: ఉక్కు ఉద్యోగులకు క్వార్టర్ సదుపాయం కల్పించి, నామమాత్రపు ధరతో విద్యుత్తు సరఫరా అందించే వారు. అయితే ఇటీవల కొందరు అధికారుల నిర్ణయంతో యూనిట్‌కు రూ.0.45 పైసలు ఉండే ధరను, ఒక్కసారిగా రూ.8కి పెంచేశారు. దీంతో క్వార్టర్స్‌లో ఉండాలంటే విద్యుత్తు బిల్లు మోత, బయట ఉండాలంటే ఇంటి అద్దె కోత అని ఉక్కు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెయిల్ పరిధిలో ఇంతటి ఛార్జీల భారం లేదని, ఇప్పటికైనా ఉక్కు అధికారులు స్పందించి విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

సెయిల్ పరిధిలో విద్యుత్తు ఛార్జీలు

యూనిట్లు	ధర(రూ.ల్లో)
0 - 200	: 1.38
201- 600	: 2.02
600పైబడి	: 3.24

తాను మరణించి.. ఐదుగురికి ప్రాణదానం..

యువకుడి అవయవాలు దానం చేసిన బాధిత కుటుంబం

అక్కిరెడ్డిపాలెం(షీలానగర్), న్యూస్‌టుడే: ఇటీవలే ఇంటి పెద్దను కోల్పోయిన ఆ కుటుంబం ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. ఇంతలో ఊహించని పరిణామంతో వారసుడి ఊపిరి ఆగిపోవడంతో.. సోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. ఒడిశాలోని గజపతి జిల్లా పర్లాఖేముండి పట్టణానికి చెందిన నరేశ్ పట్నాయక్ (34) బుధవారం ఉదయం అధిక రక్తపోటుకు గురవడంతో మెరుగైన చికిత్స కోసం షీలానగర్ కిమ్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. రెండు రోజులు చికిత్స అందించిన వైద్యులు శుక్రవారం నరేశ్ బ్రెయిన్‌డెడ్ అయిందని గుర్తించారు. దీంతో జీవన్‌ధాన్ ప్రతినిధులు అవయవ దానంపై నరేశ్ కుటుంబ సభ్యులకు వివరించారు. వారి అంగీకారంతో నరేశ్ ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీలు, లివర్‌ను తొలగించారు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఐదుగురు రోగులకు అమర్చేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా తరలించారు. బాధిత కుటుంబీకులకు జీవన్‌ధాన్ ప్రతినిధులు ధ్రువీకరణపత్రం అందించారు. అనంతరం మృతదేహాన్ని పర్లాఖెముండి తరలించారు.

★ నరేశ్ తండ్రి ఇటీవలే మృతి చెందారు. తల్లి, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వరుస ఘటనలతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



నరేశ్ పట్నాయక్ (పాతచిత్రం)



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న జీవన్‌ధాన్, ఆసుపత్రి సిబ్బంది

దసరా వచ్చినా.. దశ మారలేదు..!

వేతనాలు అందక ఉక్కు కుటుంబాల్లో కానరాని సందడి

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే: దసరా పండగ వచ్చినా... ఉక్కు ఉద్యోగుల దశ మారలేదు. గత నెల వేతనాలు నేటికీ అందక పోవడంతో ఆయా కుటుంబాల్లో సందడే లేదు. సెయిల్ కర్మాగారాలన్నింటిలోనూ దసరాకు ముందు బోనస్ ఇచ్చేశారు. విశాఖ ఉక్కులో మాత్రం బోనస్ ఊసే లేదు. పండగ సమయానికి కనీసం వేతనాలైనా అందుతాయని ఎదురుచూసిన ఉద్యోగులకు నిరాశే ఎదురైంది. వేతనాల కోసం అధికారులను ప్రశ్నిస్తే... "ఇటీవలే జీఎస్టీ చెల్లించాం. కోల్ షిప్ వస్తే దానికి రూ.14 కోట్లు చెల్లించాలి. సాధారణ బిల్లులే రూ. 15 కోట్లు ఉన్నాయి. ఇప్పటికే ఓ బ్లాస్‌ఫర్నేస్ నడుపుతున్నాం. ఈనెలలో మరొకటి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పుడు జీతాలు చెల్లిస్తే... ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయని" సర్దిచెబుతున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని, భవిష్యత్తులోనైనా ఇలా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ కోరారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలన్నీ ప్రణాళిక ప్రకారం తొలగించేస్తున్నారని ఇంటక్ అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఆరోపించారు.

ఉక్కు పోరాట కమిటీలో విభేదాలు..?

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీలో విభేదాలు తలెత్తినట్టు సమాచారం. కమిటీ నాయకులంతా గురువారం గుర్తింపు సంఘం కార్యాలయంలో సమావేశమయ్యారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ఉక్కులో చేపట్టిన ధర్నాలు, నిరసనలు, ఇతర ఆందోళన కార్యక్రమాల్లో అన్ని సంఘాలను కలుపుకొని వెళ్లడంలో విఫలమయ్యారంటూ కీలక నేతను కొందరు నిలదీశారు. విజయవాడలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో జరిగిన భేటీకి అందరినీ తీసుకెళ్లలేదని, సీడబ్ల్యూసీల నుంచి ప్రతి నెలా డబ్బులు దండుకుంటున్నారని, అధికారులతో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారంటూ సదరు కార్మిక నేతపై ఆరోపణలు చేశారు. ఒకానొక దశలో ఒకరిపైకి మరొకరు దూసుకురావడంతో సమావేశం గందరగోళంగా మారి, మధ్యలోనే ముగిసింది.

విశాఖపట్నం ఇన్నింగ్స్ విజయం

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ అండర్-14 పురుషుల రెండు రోజుల క్రికెట్ టోర్నీలో భాగంగా శుక్రవారం కడప కేవోఆర్ఎం మైదానంలో జరిగిన మ్యాచ్‌లో కర్నూలుపై విశాఖపట్నం ఘన విజయం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 295 వద్ద విశాఖ జట్టు ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. అనంతరం 232 పరుగుల వెనుకంజతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు జట్టు 44 ఓవర్లలో 113 పరుగులకే ఆలౌటై ఇన్నింగ్స్, 119 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. విశాఖ బౌలర్లు భానుస్వరూప్ 5, వినోద్ 3 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 63 పరుగులే చేసింది.

★ కేఎస్ఆర్ఎం మైదానంలో తూర్పుగోదావరితో జరిగిన మ్యాచ్‌లో కడపకు మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 159/4తో మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన కడప జట్టు 90 ఓవర్లలో 320/6 స్కోరు వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. సాయికృష్ణ చైతన్య సెంచరీ (129*, 198 బంతుల్లో, 23×4), తాహీర్ 40 పరుగులు చేశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన తూ.గో.జట్టు చివరి రోజు ఆట ముగిసే సమయానికి 51 ఓవర్లలో 198/7 స్కోరు చేసింది. కార్తీక్ 64, కృష్ణ సాకేత్ రెడ్డి 53 పరుగులు చేశారు. తూ.గో మొదటి ఇన్నింగ్స్ 151/10.

రైలు పేరొకటి.. వెళ్లే రూటు మరొకటి!

ప్రయాణికుల్లో గందరగోళం



ప్రదేశం కొత్తవలస రైల్వేస్టేషను.. సమయం శుక్రవారం ఉదయం 10.02 గంటలు. తొమ్మిది గంటలకు రావాల్సిన విశాఖపట్నం- అరకు (08525) దసరా స్పెషల్ రైలు గంటకు పైగా ఆలస్యం కావడంతో ప్రయాణికులు వేచి చూస్తున్నారు. ఇంతలో అరకు స్పెషల్ రైలు వస్తున్నట్లు అనౌన్స్‌మెంటు రావడంతో ప్రయాణికులు లేచి రైలు ఎక్కేందుకు సిద్ధమయ్యారు. కానీ తాంబరం నుంచి బెంగాల్ వెళ్లే రైలు వచ్చింది. తరువాత మరో రైలు వచ్చి వెళ్లింది. తరువాత మచిలీపట్నం, విశాఖపట్నం పేరుతో మరో రైలు వచ్చి ఆగింది. ఎటువంటి అనౌన్స్‌మెంటు లేదు. ప్లాట్‌ఫారంపై వ్యాపారాలు చేసుకునే వాళ్లు అరకు రైలు వచ్చింది త్వరగా ఎక్కండి అంటూ కేకలు వేశారు. రైలుపై ఉన్న బోర్డులు వేరొకటి కనిపిస్తుండంతో అరకు రైలు అవునా కాదా అన్న సందిగ్ధం ఒకవైపు.. మరోవైపు క్యాంటీన్ వ్యాపారుల సమాచారంతో ఒక్కసారిగా ప్రయాణికులు పరుగులు తీశారు. రైలుపై సరైన సమాచారం తెలిపే బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఈ గంగరగోళం నెలకొంది. మహిళలు, చిన్నారులతో రైలు ఎక్కేందుకు ఆపసోపాలు పడ్డారు. దీనిపై అధికారులు దృష్టి సారించాలని ప్రయాణికులు, పర్యటకులు కోరుతున్నారు. – అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే

పచ్చందాల సోయగం.. కమ్మేసిన కాలుష్యం..!

పారిశ్రామిక ప్రాంత పరిశ్రమల కాలుష్యంతో పాటు, దుమ్ము ధూళి విపరీతంగా గాల్లో కలిసిపోవడంతో నిత్యం ప్రజలంతా ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అక్కడుండే చెట్లపైనా పచ్చదనం మాయమవుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు మాత్రం చెట్లకొమ్మలపై ఉన్న దుమ్మంతా పోయి పచ్చదనం కళకళలాడింది. యారాడ ఘాట్‌రోడ్డుపై నుంచి చూస్తే... కొద్ది రోజుల కిందట పచ్చదనంతో దట్టమైన అభయారణ్యంలా కనిపించిన ప్రాంతలో నేడు కాలుష్య పొరలు కమ్ముకున్నాయి. ఇవే ఆ చిత్రాలు.

–న్యూస్‌టుడే, మల్కాపురం



వర్షాలు కురిసినప్పుడు ఇలా..



ప్రస్తుతం ఇదీ పరిస్థితి

అయిగిరి నందిని.. నందితమేదిని



సుజాతనగర్‌లో..



పెందుర్తిలో..



శ్రమశక్తినగర్‌లో..



మణిపురంలో..



వేపగుంటలో..



పిట్టవానిపాలెంలో..



సరిపల్లిలో..



ఎస్ఆర్‌పురంలో..

పెందుర్తి, వేపగుంట, సబ్బవరం, పరవాడ, న్యూస్‌టుడే

అయి గిరినందిని నందితమేదిని.. విశ్వవినోదిని నందినుతే.. జయ జయహే మహిషాసురమర్దిని.. రమ్యకపర్దిని శైలసుతే.. అంటూ అశేష భక్తజనం జగదాంబికను ఆర్తితో కీర్తించారు. నియోజకవర్గంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా జగన్మాత శుక్రవారం నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిషాసురమర్దిని అవతారంలో అనుగ్రహించారు. అర్చకులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయాల్లో మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు. పలుచోట్ల అన్నసమారాధనలు జరిగాయి. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఎస్ఆర్‌పురం, సప్తగిరినగర్, పురుషోత్తపురం, తదితర ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.



పురుషోత్తపురంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు



మొగలిపురంలో..



సప్తగిరినగర్‌లో...



బంగారమ్మపాలెంలో..



సింహాద్రి ఎన్టీపీసీ దీపాంజలినగర్ దుర్గాదేవి మండపం వద్ద చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన



సబ్బవరం యూత్ ఐకాన్ సభ్యుల ఆధ్వర్యంలో..



వెన్నెలపాలెం హనుమాన్‌కాలనీలో ఎమ్మెల్యే బండారు



నాయుడుతోటలో..



కృష్ణానగర్‌లో..



నమ్మిదొడ్డి కూడలిలో..

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2018 Model Honda City 1.5 VX Petrol Dr. Driven Good Condition Car for sale. Contact No: 9491802728, 9912284850.

Toyota Fortuner Autometic for sale 2016 Model. Contact No: 9246699933.

Audi Car for Sale
2017 Model, Fancy Number 9, "Audi Q3 Diesel / Red Pearl Colour / Through Bank e-Auction
Price : Rs.13,50,000/-
83309 52080
77028 77188

2017 మోడల్ (August) Toyota Fortuner, High-end మోడల్, ఆటోమేటిక్, బండి నెంబర్: AP05 EC 1111, వైట్ కలర్, షోరూమ్ మెయింటెనెన్స్ కారు అమ్మకమునకు కలదు. ✆ 94418 15973, 93951 33359.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్ / ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

WANTED DEALERS/AGENTS

WANTED
DEALERS AND DISTRIBUTORS
BHARAT ASSAM TEA
వారి దసరా శుభాకాంక్షలు
SP AGENCIES
Cell: 98661 44985, 79815 30158

BUSINESS OFFER

Options Trading Business Opportunity. Work & Earn from Home. Online/ Offline Classes at UR Flexible Time Ct: 8885683745.

FOR SALE

Good Running Bakery And Italian Restaurant with Equipment & Staff is for Sale. Kottapalem & Sujathanagar. ✆ 7989611499.

Boutique Showroom for sale with Furniture and equipment Highway Facing at PM Palem. Contact: 7075124555.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

లైఫ్ టైమ్/ లాంగ్ టైమ్. అన్నిరకాల స్లాబులకు హీట్ ప్రూఫ్ & లీక్ ప్రూఫ్ ట్రీట్మెంట్ కలదు. స్లాబ్ జాయింట్స్ & క్రాక్స్, బాత్‌రూమ్, సీపేజ్ లీక్స్, వాటర్ ట్యాంక్స్, రెయిన్ వాటర్ లీక్స్ మొ॥ వాటికి ISO సర్టిఫైడ్ & 33 సం|| అనుభవం ఉన్న సంఘమిత్ర బిల్డింగ్ డాక్టర్‌తో రూట్ ట్రీట్మెంట్ చేయించుకోండి. ఫోన్: 0891-2767676, 9393900900

EDUCATION

Wanted to get Authorised Training Centre of JNNYCCET for Fire Safety. Hotel Management, Computer & Beautician Courses? Contact: Prasad 8919058186. www.jnnyc-cet.org

FINANCIAL SERVICES

మీకు అవసరమైన అన్ని రకముల లోన్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలోనైనా ఎక్కడైనా లోన్స్ ఇప్పించబడును మరియు లోన్స్ ఇప్పించుటకు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. సంప్ర॥ శ్రీ సంతోషిమాత లోన్స్ కన్సల్టింగ్ సర్వీసెస్, చిన్నబజార్ రోడ్, కత్తెరవీధి జం॥, శ్రీకాకుళం. ✆ 9701157111, 9063568887.

హౌసింగ్ లోన్స్ మార్టగేజ్ లోన్స్ కమర్షియల్ ప్రాపర్టీస్ కొనుటకు లోన్స్ చేయబడును. 9398278129.

HEALTH & CARE

మానసిక డిప్రెషన్ నిద్రలేమి అనవసర ఆలోచనలు మత్తు వ్యసనాలు సెక్స్ సమస్యలుకి పరిష్కారం Mind Power జగదాంబ Jn. లేపాక్షి పక్కన. ఫోన్ : 8885555513.

INDUSTRY

UPVC Interiors Equipment Latest Technology, Sq.Y 120x80 with Boundary wall at L.Kota Jn., VSP to Aruku Rd., for Lease. C: 9704241999, 8500900790, 9333173333.

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888.

MARRIAGE SERVICES

FUNCTION HALLS

For All Functions & AC Rooms very good Ambience & Less Price at Dorathota, Siva Rama Gardens, Vizag. 7995881655.

PEOPLE CARE

OLD AGE HOME

K.R.R. Oldage Homes మంచాన ఉన్న వృద్ధులకై ప్రత్యేక శ్రద్ధ, వైద్యసదుపాయం కూడా కల్పించబడును. # సాగర్‌నగర్, MVP కాలనీ ✆ 9000100003, 7416100003.

మదర్ & ఫాదర్ హోమ్ నర్సింగ్ సర్వీసెస్. గురుద్వారా! వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు సర్వీసు చేయుటకు కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులను మీ ఇంటి వద్దకే పంపించబడును. ✆ 7794948777.

REAL ESTATE

GENERAL

HOUSE FOR SALE
55 లక్షలు
న్యూ విజయనగరంలో గేటెడ్ కమ్యూనిటీ లే-అవుట్‌లో
&
OPEN PLOTS FOR SALE
167, 183, 200 Sqy
హైవే ఫేసింగ్ వెంచర్
FULLY DEVELOPED
✆ 888 6 444 000

కొత్తవలసకి 12 K.M. - 32 ఎకరాలలో రిసార్ట్స్ (కాటేజ్) స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, ఓపెన్ మిని థియేటర్ రెస్టారెంట్ సౌకర్యంతో అమ్మకం. ధర 38 లక్షలు. ✆ 7799765558.

ఆనందపురం, తగరపువలస (రాజుల తాళ్ళవలస) హైవేకి దగ్గరలో 950 Sft Flats & VUDA అప్రూవ్డ్ ప్లాట్లు ఫర్ సేల్. ✆ 7569397533/ 7842473219.

అపార్ట్‌మెంట్‌లో పాత ఫ్లాట్ కొనడానికి/ అమ్మడానికి, గ్రేటర్ విశాఖ మున్సిపాలిటీ పరిధిలో సంప్ర॥ Shine Consultant. ✆ 7382140023.

200 చ॥గ॥ సాయివిష్ణు ఫేజ్- 1, మంగళపాలెం, కొత్తవలస W/F & 3BHK డీలక్స్ ఫ్లాట్ పెందుర్తి మహిళ ప్రగతి కేంద్రం దగ్గర అమ్మకం. డైరెక్ట్ రిజిస్ట్రేషన్ సం॥ 9703124666.

FLAT FOR SALE

ANANDAPURAM

Ready to Occupy 3BHK - 1350 Sft. East, 2/4 Floor, 2BHK - 1025 Sft, West, 5th Flr. Beside Highway. Ph: 9966671599, 9059148254.

AKKAYYAPALEM

Akkayyapalem 2BHK, 1000 Sft, Seethammadhara 3BHK, E/F 1600 Sft, Narasimhanagar 3BHK, E/F, MVP 3BHK, E/F, Yendada, 2B/R @ 30 L. ✆ 9618418049/ 8885506899.

New 3BHK 1600 Sft N/E Face, Each Floor 1 Flat. Ready to Occupy, Akkayyapalem, Opp. Port Stadium, VSP. Ph: 8332825878, 9989024538.

ANAKAPALLI

3 BHK 1320 Sft, East Facing, Car Park, GF-1, Green Hills Apts, Vrushabhadri Block-1, Anakapalli Bypass. ✆ 8247655976, 9848151924.

ATCHYUTAPURAM

Atchyutapuram, 3BHK Flat at the Price of 2BHK S/F New Constructed. No GST. Loan Avl. Rental income. 6303695520, 9849781000.

BEACH ROAD

FLAT FOR SALE
4587 Sft., South Facing, Flat No. 1301, 13th Floor, Full Sea View Apartment with all Amenities.
MEGHANA ROYALE TOWERS
PEDAWALTAIR, Vizag
NO MEDIATORS
9988393555, 7893065976

2BHK, 1000 Sft, E/F, Ground Floor Opp. Gokul Park, Beach Road, Vizag. Ph: 8978694986, 9848194986

Lawsonsbay Colony, Excellent Location, Beach road, Opp. Petrol Bunk, MVV Garden, 2 BHK, N/F, 1175 Sft. 3rd Flr. 20 Years Old, 90 L. Nego. Cont: 8309246935, 9494183160.

DWARAKANAGAR

మధురానగర్‌లో సెమీ కమర్షియల్ క్రొత్త అపార్ట్‌మెంట్ రామ్‌నివాస్‌లో 1st ఫ్లోర్, N/F, 3B/R, 2900 Sft. 2 కార్ పార్కింగ్స్ కలవు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. Ph: 9177747003, 9490184140.

GAJUWAKA

2 BHK 1040 SFt. North Facing Flat, Sowmya Residency, Ground Floor, Near Saibaba Temple, Samata Nagar, Gajuwaka. 9000256796.

1000 Sft (18 Yrs) with Lift and Car Parking F.No: 406, Sri Saidata Residency, Near St. Anns JM Hospital, Jawaharnagar, Sriharipuram. Contact: 9032075195.

BUY 3 BHK, GET 200 yd Plot Free
New 3 BHK FLATS
1380 Sft, Rs.65 Lakhs
250 Mtrs from R.K. Hospital GAJUWAKA, Vsp
✆ 8977999861

KURMANNAPALEM

2&3 BHK 2000 Sft., 1410 Sft., 1125 Sft. East & West Facings Ready to occupy Annapurna Theater Back, Kurmannapalem. ✆ 9247571094.

2BHK 1150 Sft N/F 3 BHK 1450 Sft S/F (Road Side) Flats for sale at Aganampudi, Ready to Occupy within 3 Months ✆ 9346387044, 9912999937.

New 3BHK (1380 Sft + Car Parking) E/F Cupboard work & False Ceiling @60 Ft Road, Aganampudi. Ready to Move. ✆ 9849935867 / 7093780472.

MADHURAWADA

Excellent West Facing 1050 Sft. Flat in 7th Floor with 90 Sft. Car Parking, Gym, Club House in Pawanmitra Gated Community at Madhurawada is for Sale. Cont: 9949566909.

Excellent North Facing 1050 Sft., South Facing 1050 Sft. Ready to occupy Flats with Car Parking is for Sale, P.M. Palem. Cont: 9949566909.

2BHK 1080Sft East and 3 BHK 1440 West Facing Flats with Super Delux Specifications for Sale at P.M. Palem last bus stop. ✆ 8886247888.

2 BHK 1010 Sft Flat for sale on Bakkannapalem 100 Ft Main Road, Near D.Mart, No GST. Sri Constructions. ✆ 9848119711, 9848025443.

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY,
OPP. ROAD TO ICICI BANK, MADHURAWADA.
2 BHK & 3 BHK
NORTH, EAST & SOUTH FACING
PROJECT IN COMPLETION STAGE
✆ 8822882828, 6302648069

Ready to Occupy 3 BHK 1445 SFt. Luxurious Flat (No GST) Opp. Cine Polis IT Hub Rd., Midhilapuri Colony, Madhurawada 9849551444.

Ready to move: New 3BHK 1800 Sft. E/F, W/F Nr. Ujwala Hospital, Nr. NH. No GST, Duplex 9 Yrs. Old Yendada 78L. 1640 Sft. 1st F. ✆ 8125469243/ 9392817889.

1390 Sft., 2BHK-2 Flats, 4th & 5th F, North East Facing, Garden View (Not Furnished) with Lift & Gen. in Haritha Apts. @ 55L. (Each) ✆ 9052447400.

3BHK New Flat 1600 Sft. East Facing at Madhurawada near Living Space Tarakaramanagar for Sale. ✆ 9949616886.

Spacious 1040 Sft. 2B/R Deluxe Flat 1st Floor at Reasonable Price in Bakkannapalem, Near P.M.Palem Last Bus Stop. 9885040536, 9985492894.

3 BHK 1220 Sft. North Facing 5th Floor old Flat 43 Lakhs Beside NH-5, Kommadi Jn., Dont Call Agents. ✆ 9966045522.

3 BHK, 1400 Sft, East Facing Ready to Occupy Flat for Sale @West Winds Gated Community, Sai Priya Layout, Madhurawada. ✆ 8309893807, 8555981448.

FLATS FOR SALE
2200 Sq.Ft., 3 BHK, East & West Face, Only 3 Flats, Ready to move @ MADHURAWADA, Near Delhi Public School.
✆ 9703641313, 7337437799

MVP COLONY

1950 Sft. 3BHK Luxury Flat @ Sec-12, MVP Colony N/F 100% Vastu, 1 Flat Per Floor, Last Flat available on 3rd Floor, Under Construction, Spl. Offer Free Modular Kitchen. Hurry!!! ✆ 9440115466.

Ready to Occupy New 3Bed Room, 1600 Sft., North Facing @ Lawsons Bay Colony, Vizag. Ph: 9949292699, 9989966339

2 BHK 1000 Sft North Facing Flat with Car Park for sale in KKS Towers at Sivajipalem. Contact: 8019520258.

MADDILAPALEM

3BHK 14 Yrs. 1750 Sft. West Facing Flat for Sale at Maddilapalem. ✆ 9949616886.

2 BHK APT For Sale Greens Enclave 930 SFT 20 Years Old HB Colony Maddilapalem. Call/ Whatsapp: 7389843188

MURALINAGAR

3BHK 1400 Sft. 10 Yrs. Old E/F 100% Vastu, Birla Jn., Madhavadhara Main Road, Beside ICICI Bank, Nr. More. 9966104129, 7702469814.

New 1350 Sft. Weat Facing @Seethanna Gardens, Nr. Punjab Hotel Jn., Madhavadhara, Flats for Sale. Ct: 9849999393, 8985494275.

N A D

3BHK 1785 Sft. 1st Flr. N/F Car Parking, CCTV, Lift, Generator, Full Cupboards Opp. Rythubazar, Gopalapatnam. No Brokers. 9666648787.

PENDURTHI

1120 Sft 2 Bedroom Flat for sale. East Facing, 2nd Floor, Car Parking & Lift. 9 Yrs Old at Near by Pendurthi Busstop. Contact: 9160004373, 8639455224.

RAMNAGAR

High Returns - East & North Facing, 5 Flats (1795 S.ft & 1875 S.ft) Sale @ Ram Nagar, VIZAG. ✆ 92469 82466.

RUSHIKONDA

FLATS FOR SALE
2 BHK, 1200 Sft. E/W Facing at RUSHIKONDA.
3 BHK 1800 Sft. N/F at MITHILAPURI COLONY
SIRI BUILDERS
✆ 8464912345

SEETHAMMADHARA

Flat for sale. 2 BHK East Facing - 870 Sft, 1st Floor at Sri Tirumala Villa, Balayya Sastri Layout, Seethammadhara. ✆ 9985057313.

FLAT FOR SALE
3 BHK Delux Flat 1600 Sft Ready to Occupy 5th floor (East Facing) Royal Oak Apartments
Decent and Peaceful residential location.
Opp- Sneeper Park
SEETHAMMADHARA (North Extension)
✆ 9494298191

FLATS FOR SALE
At EAST POINT COLONY Near SAI BABA Temple, Vizag. East facing- 2206 sft.-3 BHK 5 Floors - 5 FLATS concept Sea View 5th floor available
At SITAMMADHARA BS LAYOUT, Near to Highway. North facing - Each 1816 sft. 5 Floors - 5 FLATS concept Only 5th floor available
At SITAMMADHARA TPT COLONY - 1400 sft. South face, Including Interiors and Central A/c. Suitable for Residence or Office. Contact:
SRIKAR SAI BUILDERS
Hanumantharao vedula
Ph: 9966 279 000

SUJATHANAGAR

Ready to Occupy - Premium Super Deluxe 3BHK Flats with all Amenities at Chinamushidivada. ✆ 93947 38035 / 93486 38035.

YENDADA

FLATS FOR SALE
No GST
2876 Sft., 3 BHK West Facing, Premium Flats for Sale at YENDADA, Vizag. 2nd BIT FROM NH-5.
✆ 9849112363, 9393740888

FLATS FOR SALE
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
✆ 8184815118, 8520957200

3BHK Premium Luxury Flats 1387 & 1493 Sft. at Daspalla Layout, Yendada. Ready to Occupy with Bank Loan, RERA, O.C. No GST. 9848974777.

RAJAMAHENDRAVARAM CITY

దసరా ఆఫర్. 5 గ్రా.ల గోల్డ్ ఫ్రీ. రాజమండ్రిలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న లగ్జరీ Flats Sft. 2,900/- నుండి 5,600/-, ఓపెన్ ప్లాట్స్ గజం 6,000 నుండి 28,000 వరకు. ✆ 89889 84333.

GENERAL

Apt sale East Pt Colony 1845 sft East fcng 5 min from VUDA park. Ph: 7680944577, 9949496338

FLATS FOR SALE
Premium Flats in Northstar Park Avenue: Luxury Landowners flats are available for sale in a gated community with rich amenities
Project @ Northstar Park Ave. Mithilapuri Colony, Madhurawada.
For More Details Contact Us:
99897 30303

FLATS FOR SALE
READY TO OCCUPY
GATED COMMUNITY
In the HEART of the CITY
PEDDAWALTAIR, VISAKHAPATNAM
GROUND AND FIRST FLOOR FLATS ONLY AVAILABLE
CONTACT: 7382516799, 8309224184
E-Mail: customers.gayathriestates@gmail.com
Website: www.gayathriestates.com

FLATS FOR SALE
8199/- PER SFT. LIMITED PERIOD OFFER
3 BHK, 2025 Sft. East Facing, Deluxe Flats, 5 Floors, Each Floor one Flat @ Sector-6, MVP COLONY.
UNDER CONSTRUCTION
PVP CONSTRUCTIONS
CONTACT: 9866333272, 9246671272

2000 Sft W/F Commercial Flat Sale at Dabagardens Main Road Facing & Commercial Flat 1150 Sft N/F at PM Palem, Very Near to Car Shed. Jn. Good Price. 7995881655.

Commercial Flat urgent Sale. 1035 Sft. 2BHK N/F UDS 45 Sq.Yds. at Boyapalem. Present Rent 9.3K Per Month. (29 Lakhs) ✆ 8106410189.

2&3 BHK Flats 1000 & 1365 Sft is for sale at Krishnarayapuram. Contact: 9494434444, 9701989434.

2BHK 850Sft UDS 48 Sqyds Srinivasnagar Akkayyapalem No Lift 2 Wheeler Parking Only @ 48 Lakhs. ✆ 9849559016, 7989695197.

దసరా స్పెషల్ ఆఫర్ వైజాగ్‌లో 2 BHK ఫ్లాట్ కేవలం 16 లక్షలు & 13,000/- రెంట్ PMAY స్కీం సదుపాయం కలదు. వివరాలకు సంప్రదించండి ✆ 7013099505.

FLATS FOR SALE
READY TO OCCUPAY
MVP COLONY 3 BHK, EACH FLOOR SINGLE FLAT, 2300 Sft.LUXURY NEW FLATS, NORTH FACING LIKE INDIVIDUAL HOUSE (Flats) WITH PREMIUM SPECIFICATIONS AT SECTOR-11, MVP COLONY, VISAKHAPATNAM.
✆ 9000922731, 9866122731

సబ్బవరం మెరిటైమ్ & పెట్రో యూనివర్సిటీల రోడ్‌లో ఇంటి స్థలం చ॥గ॥ 7,500/- లకే. లోన్ సౌకర్యం కలదు. Contact: 8179735533.

పెందుర్తి, చిన్నముషిడివాడ మజీద్ వెనుక 2nd హేండ్ ఫ్లాట్ G2, 2 BHK, W/F, 850 Sft. కారు పార్కింగ్ 60 Sft. విత్ కబోర్డ్స్‌తో 26 లక్షలకే (ఫైనల్ రేట్) అమ్మకం. ✆ 70755 53377.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North- East Corner Brand New House for Sale. Cellar+ G+1. Fully Developed area & Good Rents Expected @ Atchutapuram. ✆ 9885824528.

KURMANNAPALEM

DUPLEX HOUSE FOR SALE
5 BHK in 279 sq.Yards, Home Theatre, Puja Mandir, Lakshmi Manohara Gardens @ Gated Community, STBL, KAPU JAGGARAJUPETA, DUVVADA Near Vignan Engg. College.
✆ 9393107099, 7674880900

Individual House (G+1) దువ్వాడ రైల్వేస్టేషన్ సమీపంలో 120/150 గజాల్లో, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. 8367776479, 9948051578.

MADHURAWADA

Midhilapuri VUDA Colony 111 Yard (Pothinamallayyapalem 111, 233, 240 Yard) House for Sale. Con: 8179369758.

MVP COLONY

300 Sq.Yds. G+1 E/F Individual Building for Sale at Lakshmi Nagar Layout, Sivajipalem, Vizag. Contact: 9550293441.

PENDURTHI

VUDA 3BHK Duplex Houses for Sale. 2400 SFt. with Car Parking at Sujathanagar, Teachers Layout. Contact: 9848215235, 0891-2558326.

పెందుర్తి దగ్గర 6 లైన్ అనుకొని వరలక్ష్మీపురం ఉడా లేఅవుట్‌లో E/F 136 గ॥ల్లో ఇండివిడ్యువల్ హౌస్ (సెల్లార్ + పైన ఇల్లు) ఆధునిక సౌకర్యములతో కన్‌స్ట్రక్షన్ చేసిన ఇల్లు. రెడీ టు ఆక్యూపే. ✆ 8919298891.

SEETHAMMADHARA

House for sale. 150 Sq.Y. Individual House S/F Near Ramalayam KRM Colony, Seethammadhara, Vizag. 9848946753.

SUJATHANAGAR

167 Sq.Yds Cella + 3 BHK House for sale. Near Venkateswara Swamy Temple, Laxmipuram Vepagunta, Sree Chaitanya Developers. ✆ 7997039345.

GENERAL

HOUSE FOR SALE
217 Sq.Yds, North Facing, FIRST FLOOR 3 BHK, GROUND FLOOR 2 BHK, Fully Furnished. Official Colony, Srinagar, Gajuwaka, Visakhapatnam.
✆ 8317665381, 6300182934

HOUSE FOR SALE
పెందుర్తి-కొత్తహైవే అక్కిరెడ్డిపాలెం గేటెడ్ కమ్యూనిటీలో 115, 135, 156 చ॥గ॥లలో సెల్లార్+ 2BHK కొత్త ఇల్లులు డూప్లెక్స్‌లు అమ్మకం
7799765558, 7799765559

VUDA App. 177 Sq.Y. Independent Semi Finished House 42.5L for Sale & Empty Plots Rathanagiri Hills, Opp. AMAL College, Anakapalli. ✆ 8639516622.

HOUSE for SALE
300 Sq.Yds., 2B/R INDEPENDENT, South facing House for sale at VISALAKSHI NAGAR, Near District Co-operative Bank, Visakhapatnam.
Ph: 79812 88978, 94916 07442
NO BROKERS PLEASE

నరవ (గోపాలపట్నం దగ్గర) 1 BHK ఫ్లాట్ 11.5 లక్షలు రూ॥లు మాత్రమే బైక్ పార్కింగ్ కలదు. మరియు భీమిలిలో 400 గ॥ల్లో ఇల్లు అమ్మకం. ✆ 9014315234.

LAND FOR SALE

BHOGAPURAM

భోగాపురం Airport నుండి భీమిలి బీచ్ రోడ్డులో 3 వ KM Beach కి 1/2 KM దగ్గరలో 1 ఎకరం కొబ్బరితోట DTCP లేఅవుట్ రోడ్డు ఫేసింగ్‌తో & 3800 చ॥గ॥ Plots అమ్మకం. 9440189147.

CHODAVARAM

Chodavaram 5.8 Acrs B.T. Road Face @ 75 Lak Per Acre 39 Cent. Nr. Chodavaram Jn., 3.5 Lakhs per cent. Cont: 9550540096.

PENDURTHI

16 Cents Land for Sale at Pendurthi Govindapuram Village Contact 9390099397, 9143299725.

GENERAL

విశాఖ జిల్లా, కాపుజగ్గరాజుపేటలో 51 సెంట్లు స్థలం (S) 78 x 285 (E) చుట్టూ గోడ కట్టబడినది స్థలం అమ్మబడును. కాంటాక్ట్: 98480 67117.

విజయనగరం జిల్లా తాటిపూడి దగ్గర తారు రోడ్డుకు అనుకొని 5 ఎకరాల కొబ్బరి తోట, మామిడి తోట అమ్మకమునకు కలదు. Phone : 9440193463, 9550329507.

PLOT FOR SALE

ANANDAPURAM

R.Tallavalasa Anandapuram & Y Jn. Tagarapuvalasa Highway Facing VMRDA approved Plots 167, 200, 267, 311 Sq.Yds. with Loan. 9494794937.

In Gtd. Community; Tallavalasa New Venture E, N & Corners Avail. Bhogapuram, Sontyam & Vizianagaram also avail. ✆ 7674909589, 8688926789.

Tagarapuvalasa Y Jn. Facing NH Bhoomatha Prashant Vihar 183, 180 Anandapuram @ Sontyam Bhoomatha Aroma Valley 167 Sq.Yd. Ph: 9866844433.

485.55 Sq.Yds. (96x46) East Facing Plot, Second Bit of Highway for Sale at Boyapalem. Contact: 9703064801/ A.J. David.

ధారపాలెం నందు 4 రోడ్ల కూడలి 167 చ॥గ॥ స్థలము, ఆనందపురం పూలమార్కెట్ నుండి 1KM రోడ్డు పాయింట్ 160 చ॥గ॥ స్థలములు అమ్మకంనకు. ✆ 9246621292/ 8341583666.

ATCHYUTAPURAM

Corner plot 1120 sq.yds. DTCP Layout. Three sides road. Near Madturu petrol pump. 5 min from Atchutapuram jn. Ph: 9923879631

అచ్చుతాపురం, పూడిమడక రోడ్డులో అపార్ట్‌మెంట్స్ మధ్యలో VUDA (ఉడా) Plot తక్కువ ధరకు అత్యవసరంగా అమ్మకమునకు కలదు. సంప్ర॥ 8885512367.

BHEEMILI

196 Sq.Yds Plot No.46, Sector-1 (33/1) Christian Layout Nr. Dhorathota, Bhimili 35L, Negotiable on Table only Direct Parties No Brokers allowed ✆ 7013363714.

BHOGAPURAM

Bhogapuram Highway Near 1KM Per Sq.yd. 18K & Highway Near 3 KM per Sq.y. 12,000/- VUDA Approval Plots for Sale with Bank Loan. 8897956418.

VUDA Plots Gated 40x70, 311 Sq.Yds, NNW VUDA Appr. 3 Plots in Bhoomatha, Emerald City. Rs. 13K P.Syd. (Nego). ✆ 9441756657, 9949353439.

VMRDA Approved Ready to Construct Plots 220, 300, 400 Sqyds at Bhogapuram, 500 Mtrs to Highway with all Amenities. Ph: 9394143777.

Site for sale 600 Sq.Yds in Sri Santi Layout Savaravilli, Bhogapuram, Visakhapatnam. Contact: 9866134488.

Bhogapuram Near NH-16 Highway Facing 200 Sq.yds. with 90% Bank Loan Facility Spot Reg. Rs. 13,999/- per Sq.yd. ✆ Cont: 9347353716.

Highway Facing VMRDA/ RERA Commercial & Residential Premium Plots 240, 400, 600, 1000 Sq.Yds Between Tagarapuvalasa Bhogapuram. ✆ 8309646918.

Continued on Page No 16

SITES FOR SALE
VUDA APPROVED PRIME PLOTS IN CMR LAYOUT, KAPULUPPADA
Each 200 Sq.Yds. is Ready for Sale.
✆ 9866664043













పండగ వేళ.. స్టైల్ దండిగా!



కుర్రకారంటే.. సొగసరులు, సోగాళ్లు... వాళ్ల స్టైల్‌కి మరిన్ని మెరుపులద్దే సందర్భాలు వచ్చేశాయ్! కాకపోతే ఈసారి సంప్రదాయంతో చెలరేగిపోవాలి. ఇప్పుడు చెప్పుకోబోతున్న దసరా, దీపావళి గురించి అని మీకిపాటికే అర్థమై ఉంటుందిగా! చక్కనమ్మలూ.. చక్కనయ్యలూ.. అయితే పదండి.. ఈ పండగల వేళ ఎలా మెరిసిపోవాలో తెలుసుకుందాం..

పండగని శ్రద్ధగా జరిపించేది పెద్దలైతే.. సందడి మాత్రం యూతిదే. ఆధునికతకు అలవాటుపడిన ఆయన జనరేషన్ జడ్ ఆ వేళ మాత్రం బుద్ధిమంతుల్లా సంప్రదాయ దుస్తుల్లో ఒదిగిపోతారు. అమ్మాయిలు పట్టు పావడాలు, చీరకట్టులో ముస్తాబైతే.. అబ్బాయిలు పంచెకట్టులో జై కొడుతుంటారు. మరి ఈసారి దసరా, దీపావళికి డబుల్ ధమాకాలా వెలిగిపోవాలంటే ఈ సొగసు సూత్రాలు పాటించేద్దాం.

అమ్మాయిలు సంప్రదాయంగా..

టీనేజీ, కాలేజీ అమ్మాయిలు నుంచి ప్రౌఢల వరకు పండగ వేళ ఆ కళ ఉట్టిపడటానికి పట్టుచీరలే ఓటేస్తుంటారు. ఆ పట్టులో వాళ్ల కోరిన్ని రకాలు ఉండనే ఉంటాయి. ఎరుపు, ఆకుపచ్చ, పసుపు.. జిలారి వర్ణాల చీరలకు జతగా క్లాసిక్ రవికెలు ధరించి, వాటికి తగ్గట్టుగా ఆభరణాలు వేసుకుంటే మహాలక్ష్మిలా మెరిసిపోవడం ఖాయం. సౌకర్యంగా ఉండాలి.. స్టైల్‌గా కనిపించాలి.. సంప్రదాయం అనిపించుకోవాలి అని భావించే చక్కనమ్మలు అనార్కలీ సూట్‌కే ఓటేయొచ్చు. లేత కాస్త ఎంబ్రాయిడరీ తళుకులు అద్దితే పండగవేళ అందం చూపు మీపైనే పడుతుంది. అందులోనూ ఎరుపు, ఆరెంజ్, రాయల్ బ్లూ రంగులైతే మరింత హుందాగా ఉంటాయి. అన్నట్టు ఈ స్టైల్‌కి జుంకాలు పెట్టుకుంటే కాంబినేషన్ అదిరిపోతుంది. సంప్రదాయం, సౌకర్యం రెండూ ఉండాలి అని భావించే భామలు కుర్తాలు ఎంచుకోవచ్చు. ఈ సమయంలో క్రెస్ట్, ఫ్లేర్, గౌనులా పొడవాటివి ధరిస్తే అందంగా, హుందాగా ఉంటాయి. వీటికి జతగా పలాజో ప్యాంట్లు, రంగురంగుల దుపట్టాలు వేశారంటే పండగని ఒంటికి చుట్టుకున్నట్టే ఉంటుంది. సందడితో పండగకి వచ్చే తెచ్చే పడుచు ప్రాయులకు లెహెంగా, చోళీ మంచి ఎంపిక. అచ్చ తెలుగు అమ్మాయిలైతే లంగా, ఓణీలు ఫేవరెట్. అందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే సంప్రదాయ సింగారంలా ఉంటాయి. మరింత రిచ్‌గా కనిపించాలనుకుంటే గ్ఘగ్రా చోళీలు ఎంచుకోవచ్చు. ఈ స్టైల్ దుస్తులతోపాటు ముత్యాల హారాలు, వరుసల నెక్లెస్‌లు, స్టేట్‌మెంట్ చెవిరింగులు, పెద్ద పరిమాణంలో ఉండే కపులు, దండ కడియాలు ధరిస్తే సొగసులకు నిండుదనం వస్తుంది.

అబ్బాయిల రాజసం..

అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలకు ఫెస్టివల్ వార్డ్‌రోబ్‌లో రకరకాల స్టైల్స్‌తో నింపేయడానికి అవకాశం తక్కువే. అయినా ఉన్నవాటితోనే ప్రయోగాలు చేస్తూ ఎంచక్కా 'దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా..' అంటూ పాడుకోవచ్చు. పండగ అనగానే ప్రతి కుర్రాడికీ గుర్తొచ్చేది కుర్తా పైజామాలే. వీటిపై నెహ్రూ కోట్ ధరించారంటే దీపావళి మతాబులా వెలిగిపోవచ్చు. పైగా ఇవి సంప్రదాయానికి ప్రతీక. ధోతీ ప్యాంట్లు సైతం పండగలు, శుభకార్యాల్లో మగానుభావుల ఎంపికలో ముందుంటున్నాయి. టీనేజీ కుర్రాళ్ల నుంచి మధ్య వయస్కులదాకా ఎవరైనా వీటితో ముస్తాబు కావచ్చు. సాధారణంగా పెళ్లిళ్లలో ఎక్కువగా ధరించే షేర్వానీలను ఈ దసరా, దీపావళికి కూడా వేసుకుంటే రాజసం ఉట్టిపడుతుంది. ఇందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే మరింత రిచ్‌గా కనిపిస్తాయి. వీటికి జతగా లేత రంగు బాటమ్‌వేర్ ధరించారంటే ఆకర్షణ రెట్టింపవుతుంది. ప్యాటర్న్ విషయానికొస్తే అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా.. ఎవరైనా సిల్క్, కాటన్, చిఫాన్, జార్జెట్‌ని ట్రై చేయొచ్చు. కొట్టొచ్చినట్టు కనిపించాలంటే మాత్రం ముదురు వర్ణాలను ఎంచుకోమన్నది ఫ్యాషన్ గురూలు చెబుతున్నారు.



ప్రయోగాలకు బోలెడు అవకాశాలు

దసరా, దీపావళి పండగలంటే మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఈ సమయంలోనూ స్టైల్‌తో ఎన్నో ప్రయోగాలు చేయొచ్చు. సిల్క్, ఖాదీ, కలంకారీ, చేనేత కాటన్ ఫ్యాబ్రిక్ అనువుగా ఉంటాయి. వీటితో సౌకర్యం, హుందాతనం రెండూనూ. రెడ్, పింక్ బ్లూ/గ్రీన్, రాయల్ బ్లూ రంగులు సొగసుల్ని ద్విగుణీకృతం చేస్తాయి. అమ్మాయిలు పట్టు చీరలు, కుర్తీలు ఎవర్‌గ్రీన్ స్టైల్. ధోతీ లుక్, లాంగ్ కుర్తాలు లేదా కుర్తాలకు జతగా జాకెట్‌లను అబ్బాయిలు వేసుకోవచ్చు. మెటల్ లేదా లెదర్ స్ట్రాప్ వాచీలు ధరిస్తే హుందాగా కనిపిస్తారు.

– పణీత, ఫ్యాషన్ డిజైనర్

youthpage@eenadu.in

ఈతరం

థియేటర్‌లో.. హీరోల్లా..!



హీరో తెరపై విలన్‌తో ఫైటింగ్ చేస్తుంటే.. మనమే ఆతడ్ని చితక్కొడుతున్నట్టు సీట్లో ఎగిరెగిరి పడతాం. హీరోయిన్‌తో డ్యూయెట్ పాడుతుంటే.. ఆ స్థానంలో మనల్ని ఊహించుకొని మెలికలు తిరిగిపోతుంటాం. ఈలలు, చప్పట్లు.. అబ్బో మనం ప్రేక్షకుడు అన్న సంగతి మర్చిపోయి థియేటర్‌లోనే సరదాగాలు పండిస్తాం. సినిమాలో హీరో తన పాత్రలో లీనం అవుతాడో, లేదో తెలియదుగానీ ప్రేక్షకుడిగా అన్నీ రక్తి కట్టిస్తాం. అంతవరకు ఓకే అది శ్రుతి మించితేనే వస్తుంది చిక్కంతా. అలా జరిగినప్పుడు 'మేం సినిమా చూడాలా.. మీ చిందుల్ని వీక్షించాలా' అని చిరాకు పడుతుంటారు మిగతా ప్రేక్షకులు. అందుకే మన భావావేశం ఇతరుల ఆక్రోశానికి గురి కాకూడదు అంటుంటే 'థియేటర్ ఎటికెట్' పాటించాలి. అంటే 'రేసుగుర్రం' సినిమాలో శ్రుతి హాసన్‌లా భావోద్వేగాలను మనసులోనే అదుపుచేసుకోవాలి. చుట్టూ వందలమంది ఉన్నారని గుర్తుంచుకోవాలి. వాళ్ల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకొని ప్రవర్తిస్తే చాలు. హాలులో లైట్లు ఆర్పేసినా, టైటిల్స్ మొదలైనా.. కొందరు పక్కవాళ్లతో ముచ్చట్లు ఆపరు. ఇంకొందరైతే శుభం కార్డు పడ్డా.. ఆ కుర్రకారు ఎండ్ కార్డు వేయరు. ఆ మాత్రం దానికి థియేటర్‌కి వెళ్లడం ఎందుకు? జోలేగా పక్కవాళ్లకు ఇబ్బంది కలిగించడం ఎందుకు?

ఇంతేనా.. ముందు సీట్లపై కాళ్లు పెట్టడం, సెల్‌ఫోన్‌లో పెద్దగా మాట్లాడటం, పదేపదే లేచి అటూఇటూ తిరగడం.. వీటిని హీరోయిజంగా భావిస్తుంటారు కొందరు. తిన్నా, మాట్లాడినా అతి శబ్దం ఇబ్బందికరం. 'పక్కవాళ్లకి ఇబ్బంది కలుగుతుందనే కామన్‌సెన్స్ కూడా ఉండదు' అని ఎంతమంది అనుకుంటారో! 'ఈ చేష్టలు కేవలం సినిమా చూడటానికే కాదు. సమాజం పట్ల మనకున్న దృక్పథం తెలియజేస్తుంది' అంటారు మానసిక నిపుణులు. ఇతరుల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకోలేకపోవడం, భావోద్వేగాలపై నియంత్రణ లేకపోవడం ఈ తరహా ప్రవర్తనకు కారణం అవుతుంటుందట. సమయానికి థియేటర్‌కి చేరుకోకపోవడం, సెల్‌ఫోన్ మ్యూట్‌లో పెట్టకపోవడం, సినిమా చూసేటప్పుడు అనవసర సమయంలో మాటలు మాట్లాడటం, చాటింగ్ చేయకపోవడం, ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించడం.. ఇవి పాటిస్తేనే మీకే కాదు.. పక్కవాళ్లకి సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది.

ఈఫిల్ టవరే.. భాగస్వామి!



'మనుషులు అర్థం చేసుకోవడానికి మరీ మామూలు ప్రేమ కాదు.. అగ్గిలాగా స్వచ్ఛమైనది...' అంటున్నారు కొందరు. అలాగని ఆ ప్రేమను గుండెల్లోనే దాచుకోరు. ఇష్టపడినవాటిని పెళ్లాడి ఒక్కటవుతారు. ఇంతకీ వాళ్లు ఎవర్ని ప్రేమించారో? ఎలా పెళ్లాడారో తెలుసుకుంటే ఆశ్చర్యపోవడం ఖాయం.

- ఎరికా లాబ్రీ అనే అమ్మడు పారిస్‌లోని ఈఫిల్ టవర్‌ని పెళ్లాడింది. పెళ్లికూతురిలా ముస్తాబై వచ్చి, తన దుపట్టాని టవర్‌లోని ఒక ఇనుప దిమ్మెకు చుట్టి సంప్రదాయబద్ధంగా పెళ్లాడింది. ఆ తర్వాత గాఢంగా ఓ ముద్దు కూడా పెట్టేసింది.
- ఆరోన్ చెర్వెనాక్ తన వహిలో ఉన్న ఫ్లైలో ఒక బంగారు ఉంగరాన్ని అతికించి, దాన్ని తన వేలికి తొడుక్కొని పెళ్లి అయ్యిందనిపించాడు.
- మీర్వోన్ రోచా మోరాస్ అనే సుందరాంగి ఒక అందగాడి బొమ్మని వివాహం చేసుకుంది. 'ప్రాణం లేని బొమ్మకి మనుషుల్లా మోసం చేయడం తెలియదు. అందుకే దాన్ని నా భాగస్వామిగా చేసుకుంటున్నా' అంది. ఆ బొమ్మకి తన గుండెల్లోనే కాదు.. పడకగదిలోనూ స్థానం ఇచ్చింది రోచా.
- ఒక చెట్టుని పెళ్లికూతురిలా ముస్తాబు చేసి, బ్యాండు మేళంతో వేడుక చేస్తూ మరీ పెళ్లాడాడు రిచర్డ్ టోరెస్. చెట్టు కన్నా నిస్వార్థంగా తనకేదీ కనిపించలేదని అలా చేశాడట.

మట్టి వాసన.. మళ్లీ చూద్దామా?

ఎప్పుడెప్పుడు వీకెండ్ వస్తుందా.. ఎప్పుడెప్పుడు సెలవులు దొరుకుతాయా అని ఉద్యోగులు, కాలేజీ కుర్రోళ్లు ఎదురుచూస్తుంటారు. ఒకేలాంటి కాంక్రీట్ జంగిల్ జీవితానికి భిన్నంగా ఉండేలా కొత్త కొత్త ప్రదేశాల కోసం వెతకడం ఎలా? ఆ కోవలో తాజాగా యూత్ ఫేవరెట్ డెస్టినేషన్‌గా మారింది అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు సమీపంలోని 'దేశియ ఎకో రిసార్ట్'. ఇది పూర్తిగా మట్టితో నిర్మించి, అలికిన గుమ్మాలతో కళకళలాడే చిన్న చిన్న నివాసాల సముదాయం. మన్యం వచ్చే పర్యాటకులకు అక్కడి సాధారణ జీవన విధానాన్ని రుచి చూపించాలనే ఆలోచనతో పురీకి చెందిన యుగబ్రత్‌కర్ దీనికి రూపమిచ్చారు. ఈ రిసార్టులోకి అడుగుపెట్టగానే మట్టివాసనలు



మనకు పాత రోజులను గుర్తుచేస్తాయి. పిజ్జాలు, బర్గర్ వంటి జంక్ ఫుడ్ కాకుండా సేంద్రియ కూరగాయలు, ధాన్యాలతో చేసిన ఆరోగ్యకరమైన భోజనం రారమ్మంటూ ఊరిస్తుంది. అంతేకాదు.. చుట్టుపక్కల గ్రామాల చిన్నారులకు పర్యాటకులతో వివిధ అంశాలపై శిక్షణ కూడా ఇప్పిస్తుంటారు. ఇలా విభిన్నమైన అనుభూతిని పంచుతూ హైదరాబాద్, పుణె తదితర నగరాల నుంచి యువతను ఆకర్షిస్తోంది.

– ఉదయ్, ముంచంగిపుట్టు గ్రామీణం

'సాఫ్ట్'గా పక్కన పెట్టేస్తున్నారు..



సందర్భం

ఓ చేతిలో కూల్‌డ్రింక్, మరో చేతిలో పిజ్జా లేదా బర్గర్, ఆపై ఆధునిక వస్త్రధారణ.. ఇవీ జనరేషన్ జడ్, మిలీనియల్స్ ఆనవాళ్లు. కానీ జంక్‌ఫుడ్, శీతలపానీయాల వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తోంది ఇప్పటి యూత్. ఇది 'మింటెల్' అనే సంస్థ చేసిన అధ్యయనంలో తేలిన వాస్తవం. ఈతరం కుర్రకారులో 34 శాతం మంది మెరుగైన జీవనశైలి కోసం సాఫ్ట్‌డ్రింక్స్‌ని పక్కన పెట్టేస్తున్నారట. దాంతో వాటి అమ్మకాలు భారీగా తగ్గిపోతున్నాయి. చేసేది లేక ఆఫ్ సీజన్‌లో శీతల పానీయాల సంస్థలు ఎన్నో రాయితీలు ప్రకటిస్తున్నాయి. ఈ రంగంలో ఆ కాలం ఈ కాలం అని తేడా లేకుండా అన్నికాలాల్లో దుమ్ము రేపే అమ్మకాలు కేవలం వేసవిలోనే ఫర్వాలేదన్నట్టుగా ఉంటున్నాయి. 'యువతలో ఎందుకీ మార్పు?' అంటే వాళ్లకి ఆరోగ్య స్పృహ పెరగడమే కారణం. యాడెడ్ షుగర్స్ పదార్థాలు, కూల్‌డ్రింక్స్ వాడకంతో ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, ఇన్సులిన్ రెసిస్టెన్స్, గుండెజబ్బుల అవకాశం ఎక్కువ కావడంతో వాటిని పక్కన పెడుతున్నామని ఈ సర్వేలో యువత స్పష్టం చేశారు. ఆరోగ్య చిట్కాలు, మెరుగైన జీవనశైలి సూత్రాలు చెప్పే ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం కొంతమేర ప్రభావం చూపిస్తున్నారు. దీనికితోడు సాఫ్ట్‌డ్రింక్స్‌కి ప్రత్యామ్నాయాలుగా కొన్ని రెస్టారెంట్లు అల్లం ద్రావణం, టానిక్ వాటర్‌లాంటివి అందుబాటులో ఉంచుతున్నాయి. వెరసి, సాఫ్ట్‌డ్రింక్స్‌కి కుర్రజనం సాఫ్ట్‌గా దూరమవుతోంది.

స.హ. చట్టం.. అమలు నైరాశ్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే

దాని పేరు సమాచార హక్కు చట్టం. ప్రారంభంలో ఎక్కడి చూసినా దాని గురించే చర్చ. దాపరికాలు లేకుండా పౌరులకు సమాచారమివ్వాలన్నదే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను తీసుకొచ్చేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని అంతా భావించారు. అయితే ఇందులో కొంత సమన్వయం లోపించడంతో నేటికీ అందని ద్రాక్షగానే ఉంది. నేడు సమాచార హక్కు దినోత్సవం సందర్భంగా కథనం.

★ నగరంలోని అల్లిపురానికి చెందిన వ్యక్తి సమాచార హక్కు చట్టం (స.హ) కింద ఒక ఇంజినీరింగ్ శాఖకు దరఖాస్తు చేశారు. నిర్ణీత గడువు 30 రోజుల్లో సమాచారమివ్వాల్సి ఉండగా... అంత వరకు వేచి ఉండి అడిగిన వివరాలు లేవంటూ అధికారులు సమాధానమిచ్చారు. దీంతో దరఖాస్తుదారునికి ఏం చేయాలో పాలుపోని స్థితి ఎదురైంది.

★ గాజువాకకు చెందిన మరో వ్యక్తి రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 1978లో ఇచ్చిన భూ పట్టా రికార్డులు అందజేయాలని దరఖాస్తు చేశారు. ఆ సమాచారం తమ వద్ద లేదని సదరు అధికారులు చెప్పారు. సంబంధిత రికార్డు ఎక్కడ లభ్యమవుతుందో తెలియక సతమతమవుతున్నారు.



అవసరం లేకున్నా..

కొంతమంది లిటిగేషన్ కోసం చట్టాన్ని వాడుకుంటున్నారని, అవసరం లేకున్నా పదేపదే దరఖాస్తులు చేస్తూ ముప్పుతిప్పలు పెడుతున్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. సంబంధం లేని అంశాలను సైతం అడుగుతున్నారని, ఏళ్ల క్రితం నాటి సమాచారం అందుబాటులో లేక ఇబ్బందులు తప్పడం లేదని కొంత మంది అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

సమీక్షలు లేవు.. తనిఖీలు కరవు

స.హ చట్టం అమలుపై కొన్నేళ్ల నుంచి సమీక్షలతో పాటు కార్యాలయాల తనిఖీలూ లేవు. తొలినాళ్లలో కమిషనర్లు జిల్లాల పర్యటనకు వచ్చి ప్రభుత్వ కార్యాలయాలను సందర్శిస్తూ అమలు తీరుపై ఆరా తీస్తూ రికార్డులను పరిశీలించేవారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక అలాంటివి తగ్గిపోయాయి. జిల్లా స్థాయిలో ఈ చట్టం అమలుపై కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమన్వయ కమిటీ సమావేశాల నిర్వహణ అంతంత మాత్రంగానే ఉంది.

రెవెన్యూ శాఖకే ఎక్కువగా...

జిల్లాలో 74 వరకు ప్రభుత్వ కార్యాలయాలున్నాయి. వీటికి నెలకు 1200 వరకు దరఖాస్తులు వస్తున్నాయి. వీటిలో ఒక్క రెవెన్యూ శాఖకే 400 వరకు రాగా.. తదుపరి స్థానంలో జీవీఎంసీ ఉంటోంది. అక్కడ నెలకు 100 నుంచి 120 వరకు దరఖాస్తులు వస్తాయని చెబుతున్నారు. కొన్ని శాఖలకు పదికి మించి కూడా రావడం లేదు.

★ రెవెన్యూశాఖను తీసుకుంటే గత 9 నెలల వ్యవధిలో 3,684 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 93 శాతం మేర అంటే 3,458 దరఖాస్తులను పరిష్కరించారు. మిగిలినవి వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ఇతర ప్రభుత్వ శాఖల్లో సైతం ఇటువంటి పరిస్థితే నెలకొంది.


అమలు అంతంతమాత్రమే..

కేంద్ర ప్రభుత్వం 2005 అక్టోబరు 12న సమాచార హక్కు చట్టం తీసుకొచ్చింది. రహస్యాలు లేకుండా ప్రభుత్వ శాఖల నుంచి పౌరులు అడిగిన సమాచారం ఇవ్వాలన్నదే దీని ప్రధాన ఉద్దేశం. నిర్ణీత గడువుకి స్పందించకుంటే పై అధికారులకు అప్పీలు చేయవచ్చు. అప్పటికీ సరైన సమాచారం రాకుంటే సహ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చు. అధికారులు ఎప్పటికప్పుడు తమదైన శైలిలో దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కట్టె, కొట్టె, తెచ్చే అన్నరీతిలో సమాధానాలు ఉంటున్నాయని దరఖాస్తుదారులు వాపోతున్నారు.

సమన్వయం అవసరం..

పౌరులు అడిగే సమాచారాన్ని పక్కాగా అందజేసే విధంగా యంత్రాంగం చర్యలు చేపట్టాలని, సమన్వయ కమిటీ సమావేశాలు జిల్లా స్థాయిలో నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

ఆన్‌లైన్‌లోనూ ఆర్టీఐ దరఖాస్తులను స్వీకరించాలి



కేంద్ర ప్రభుత్వ శాఖల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ శాఖలు కూడా ఆన్‌లైన్‌లో ఆర్టీఐ దరఖాస్తులను స్వీకరించే విధానాన్ని ప్రవేశపెట్టాలి. దీంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుపడుతుంది. దేవాదాయశాఖను సైతం ఆర్టీఐ పరిధిలోకి తేవాలి. జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశాలు తరచూ నిర్వహిస్తూ ఆర్టీఐ అమలును పటిష్ఠం చేయాలి.

- కాండ్రేగుల వెంకటరమణ, ఆర్టీఐ ఉద్యమకర్త

రోడ్లపైనే నిరీక్షణ.. లారీల్లోనే విశ్రాంతి..

న్యూస్‌టుడే, సింధియా



టెర్మినల్ రహదారిలో నిలిపి ఉన్న ట్యాంకర్లు

విశాఖపట్నంలోని చమురు టెర్మినల్స్ ఉన్నా. . ట్యాంకర్లు నిలిపేందుకు ప్రత్యేక సదుపాయాలు లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన సిబ్బందికి ఇక్కట్లు తప్పడం లేదు. స్థానిక హెచ్‌పీసీఎల్‌కు (హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) మాత్రమే పార్కింగ్ యార్డు ఉంది. మిగిలిన ఐఓసీ(ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్), బీపీసీఎల్‌కు(భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) ఎలాంటి సదుపాయం లేదు.



ట్యాంకర్ వద్దే వంట చేస్తున్న ఝార్ఖండ్ వాసి

★ ఒడిశా, ఝార్ఖండ్, మహారాష్ట్రకు చెందిన ట్యాంకర్ల సిబ్బంది విమానయాన ఇంధనం (ఏటీఎఫ్), ఫర్నేస్ ఆయిల్, బిట్‌మెన్(తారు) కోసం విశాఖ వచ్చి రోజుల తరబడి టెర్మినళ్ల రహదారులపైనే ఉంటున్నారు. వారాంతపు సెలవులు, పండగ రోజుల్లో లోడింగ్ ఉండదు. ఆ సమయంలో ట్యాంకర్ల సిబ్బంది రోడ్డుపైనే వంటావార్పు చేస్తూ, లారీల్లోనే విశ్రాంతి తీసుకుంటూ రోజులు గడపాల్సి వస్తోంది.

★ ఈ సమస్యను పరిష్కరించేలా కొన్నేళ్ల నుంచి 'ప్రత్యేక బే' సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నా... కార్యరూపం దాల్చడం లేదు. ఇప్పటికైనా సంబంధిత విభాగాల అధికారులు చొరవ చూపి పార్కింగ్ సదుపాయం, విశ్రాంత గదులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

వ్యాను ఢీకొని బాలుడి మృతి




షణ్ముఖ్ (పాత చిత్రం)

గుర్ల, న్యూస్‌టుడే: వ్యాను ఢీకొన్న ఘటనలో బాలుడు మృతి చెందిన సంఘటన విజయనగరం జిల్లా గుర్ల మండలం పాలవలసలో శుక్రవారం చోటు చేసుకుంది. గుర్ల ఎస్సై పిసిని నారాయణరావు అందించిన వివరాల ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన చింతల ఈశ్వరరావు కుమారుడు షణ్ముఖ్ (5) దసరా సెలవులకు గుర్లలోని తాతగారింటికి వచ్చాడు. గ్రామంలోని ఓ కల్లం వద్ద ఆడుకుంటుండగా శుక్రవారం వ్యాను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే విజయనగరం ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గుర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థిని దుర్మరణం

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం



నిషిత (పాతచిత్రం)

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఓ రోడ్డు ప్రమాదం ఆ ఇంట విషాదాన్ని నింపింది. ఈ సంఘటనలో వైద్య విద్యార్థిని తల్లి ఎదుటే దుర్మరణం పాలైంది. దీనికి సంబంధించి ఆరిలోవ ట్రాఫిక్ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎండాడలో నివాసం ఉంటున్న కాంచన పద్మనాభం మండలం ఐనాడ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఆమె ఎన్ఆర్ఐ కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్న కుమార్తె నిషిత(20)తో కలిసి ఎండాడ నుంచి నగరంలోకి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. జూ పార్కు వద్దకు వచ్చేసరికి వీరి వాహనం ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న కుమార్తె నిషిత ఎగిరి రోడ్డుమీద పడ్డారు. తలకు తీవ్రగాయం కావటంతో సంఘటన స్థలంలోనే మృతిచెందారు. వాహనం నడుపుతున్న తల్లి కాంచన ముఖానికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన నిషితను పంచనామా నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. వివరాలు నమోదు చేసుకుని ఆరిలోవ శాంతిభద్రతల విభాగం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తీరానికి కొట్టుకు వచ్చిన మృతదేహం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : ఓ వ్యక్తి మృతదేహం తీరానికి కొట్టుకువచ్చింది. దీనికి సంబంధించి ఎంవీపీ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం అప్పూఘర్ తీరం వద్ద సుమారు 45 సంవత్సరాల వయసుగల వ్యక్తి శవం కొట్టుకువచ్చింది. మృతదేహం నీటిలో ఉబ్బి పూర్తిగా పాడైపోయి ఉంది. నల్లటి జీన్ ఫ్యాంట్, బెల్ట్ ధరించి ఉన్నాడు. సి.ఐ. జె.మురళి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. ఆచూకీ తెలిసిన వారు ఎంవీపీ పోలీసు స్టేషన్‌కు సంప్రదించాలన్నారు.

బాలికలకు భరోసా ఇద్దాం...



అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే

బాలికల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి ఉన్న అవకాశాలపై దృష్టి సారించడమనేది ఈ ఏడాది అంతర్జాతీయ బాలికల దినోత్సవ ప్రధాన ఎజెండా. వారి నాయకత్వాన్ని ప్రోత్సహించడం, దృఢ సంకల్పంతో ముందుకు నడిచే బాలికల మనోస్థైర్యాన్ని, వారికున్న నైపుణ్యాలను, నాయకత్వాన్ని బలోపేతం చేయడం ముఖ్య అంశం. అయితే బాలికలు వారికున్న హక్కుల్ని ఎంతవరకు సాధించుకున్నారనేది ఇప్పటికీ ప్రశ్నార్థకమే. జీవించే హక్కు, విద్యా హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యం, అభివృద్ధి, ఆరోగ్యం, గుర్తింపు, వివక్షకు గురికాకుండా సమాన హక్కులను అనుభవించే హక్కుల్లో చాలా వరకు వారికి అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. సురక్షిత వాతావరణంలో బాలికలు సంచరించే చక్కని పరిస్థితులు నేటికీ మృగ్యమే. వివక్ష కుటుంబ స్థాయి నుంచే ఆరంభం కావడం అత్యంత విషాదకరం.

దిగువ, మధ్యతరగతి కుటుంబాలలో మగ పిల్లలను ఉన్నత చదువులకు పంపించడం, బాలికలను ఉన్నత పాఠశాల స్థాయిలోనే మాన్పించి కుటుంబ బాధ్యతలను అప్పగించడం జరుగుతోంది. బాల్య వివాహాలతో వారి భవిష్యత్తును మధ్యలోనే నిలిపివేయడం వంటి పరిస్థితులు సుమారు 80 శాతం కుటుంబాలలో కనిపిస్తున్నాయి. మన రాష్ట్రంలో విశాఖపట్నం, అల్లూరి, శ్రీకాకుళం, కర్నూలు, విజయవాడ, ఒంగోలు తదితర ప్రాంతాలలో బాల్య వివాహాలు ఎక్కువని నివేదికలు చెబుతున్నాయి. ఉపాధి పేరిట బాలికలు అక్రమ రవాణాకు గురయ్యే అవకాశాలు ఎక్కువయ్యాయి. సైబర్ అభద్రతా పెరిగింది. వాటిపట్ల బాలికలను అప్రమత్తం చేయడం తప్పనిసరి.

★ కేంద్ర విద్యాశాఖ తన నివేదిక 2022 ప్రకారం దేశంలో ఉన్నత పాఠశాల స్థాయిలో బడి మానేసిన బాలికల శాతం 20.90 శాతంగా వెల్లడించింది. పాఠశాలల్లో ఆడపిల్లల చదువుకు అనువైన మౌలిక సదుపాయాల లోపం ఓ ప్రధాన సమస్యగా మారింది. ఇంటికి దగ్గరలోనే పాఠశాల ఉంటే బాలికలను సుమారు 30% మంది నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు కూడా వారిని బడికి పంపిస్తారు. కానీ ఉన్నత పాఠశాల వారి నివాస ప్రాంతాలకు దూరం కావడం వల్ల ఎక్కువ శాతం మంది ఆడపిల్లలు బడికి దూరమవుతున్నారు.

అక్రమ రవాణాను అరికట్టాలి



ప్రేమ, పెళ్లి పేరిట బాలికలు అక్రమ రవాణాకు గురికాకుండా గ్రామ, వార్డు స్థాయిలలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం పిల్లల పట్ల జాగరూకత వహించాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల్ని అరికట్టడానికి జిల్లా స్థాయిలో ఉన్న అన్ని యంత్రాంగాల్ని తక్షణం ఏర్పాటు చేయాలి. బాలికలకు ఆత్మస్థైర్యం కోసం తగిన జీవన నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పాలి.

- హరివెంకటరమణ, విద్యా విషయ విశ్లేషకులు

దేశాభివృద్ధిలో 'ఎంఎస్ఎమ్ఈ'ల పాత్ర కీలకం



మాట్లాడుతున్న శివశంకర్, పక్కన వాసీ, ఐలా ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్), న్యూస్‌టుడే : దేశాభివృద్ధిలో ఎంఎస్ఎమ్ఈల పాత్ర కీలకమని ఏపీ ఎంఎస్ఎమ్ఈ డీసీ (ఆంధ్రప్రదేశ్ లఘు, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ) ఛైర్మన్ టి.శివశంకర్ అన్నారు. శుక్రవారం ఆయన ఆటోనగర్‌లోని వాసీని సందర్శించారు. ఈ సందర్భంగా వాసీ, ఐలా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో 40 శాతం ఆదాయం ఎంఎస్ఎమ్ఈల ద్వారా వస్తుందని, సుమారు 6 కోట్ల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఎంఎస్ఎమ్ఈ డీసీ ద్వారా అందిస్తున్న రాయితీలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం రతన్ టాటాకు నివాళి అర్పించారు. పారిశ్రామికవేత్తలు పాండురంగ ప్రసాద్, కె.సత్యనారాయణరెడ్డి, చీకటి సత్యనారాయణ, సాంబశివరావు, కె.ఈశ్వరరావు, ప్రభాకర్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఛార్జీల భారం.. మోయలేం..!

ఉక్కు ఉద్యోగుల ఆవేదన

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : ఇన్నాళ్లు ఉక్కు ఉద్యోగులకు క్వార్టర్ సదుపాయం కల్పించి, నామమాత్రపు ధరతో విద్యుత్తు సరఫరా అందించే వారు. అయితే ఇటీవల కొందరు అధికారుల నిర్ణయంతో యూనిట్‌కు రూ.0.45 పైసలు ఉండే ధరను, ఒక్కసారిగా రూ.8కి పెంచేశారు. దీంతో క్వార్టర్స్‌లో ఉండాలంటే విద్యుత్తు బిల్లు మోత, బయట ఉండాలంటే ఇంటి అద్దె కోత అని ఉక్కు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెయిల్ పరిధిలో ఇంతటి ఛార్జీల భారం లేదని, ఇప్పటికైనా ఉక్కు అధికారులు స్పందించి విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

సెయిల్ పరిధిలో విద్యుత్తు ఛార్జీలు..

యూనిట్లు	ధర(రూ.ల్లో)
0 - 200	: 1.38
201- 600	: 2.02
600పైబడి	: 3.24

తాను మరణించి.. ఐదుగురికి ప్రాణదానం..

యువకుడి అవయవాలు దానం చేసిన బాధిత కుటుంబం

అక్కిరెడ్డిపాలెం(షీలానగర్), న్యూస్‌టుడే : ఇటీవలే ఇంటి పెద్దను కోల్పోయిన ఆ కుటుంబం ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. ఇంతలో ఊహించని పరిణామంతో వారసుడి ఊపిరి ఆగిపోవడంతో.. సోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. ఒడిశాలోని గజపతి జిల్లా పర్లాఖెముండి పట్టణానికి చెందిన నరేశ్ పట్నాయక్ (34) బుధవారం ఉదయం అధిక రక్తపోటుకు గురవడంతో మెరుగైన చికిత్స కోసం షీలానగర్ కిమ్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. రెండు రోజులు చికిత్స అందించిన వైద్యులు శుక్రవారం నరేశ్ బ్రెయిన్‌డెడ్ అయిందని గుర్తించారు. దీంతో జీవన్‌ధాన్ ప్రతినిధులు అవయవ దానంపై నరేశ్ కుటుంబ సభ్యులకు వివరించారు. వారి అంగీకారంతో నరేశ్ ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీలు, లివర్‌ను తొలగించారు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఐదుగురు రోగులకు అమర్చేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా తరలించారు. బాధిత కుటుంబీకులకు జీవన్‌ధాన్ ప్రతినిధులు ధ్రువీకరణపత్రం అందించారు. అనంతరం మృతదేహాన్ని పర్లాఖెముండి తరలించారు.



నరేశ్ పట్నాయక్ (పాతచిత్రం)

★ నరేశ్ తండ్రి ఇటీవలే మృతి చెందారు. తల్లి, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వరుస ఘటనలతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న జీవన్‌ధాన్, ఆసుపత్రి సిబ్బంది

దసరా వచ్చినా.. దశ మారలేదు..!

వేతనాలు అందక ఉక్కు కుటుంబాల్లో కానరాని సందడి

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : దసరా పండగ వచ్చినా... ఉక్కు ఉద్యోగుల దశ మారలేదు. గత నెల వేతనాలు నేటికీ అందక పోవడంతో ఆయా కుటుంబాల్లో సందడే లేదు. సెయిల్ కర్మాగారాలన్నింటిలోనూ దసరాకు ముందు బోనస్ ఇచ్చేశారు. విశాఖ ఉక్కులో మాత్రం బోనస్ ఊసే లేదు. పండగ సమయానికి కనీసం వేతనాలైనా అందుతాయని ఎదురుచూసిన ఉద్యోగులకు నిరాశే ఎదురైంది. వేతనాల కోసం అధికారులను ప్రశ్నిస్తే... "ఇటీవలే జీఎస్టీ చెల్లించాం. కోల్ షిప్ వస్తే దానికి రూ.14 కోట్లు చెల్లించాలి. సాధారణ బిల్లులే రూ.15 కోట్లు ఉన్నాయి. ఇప్పటికే ఓ బ్లాస్‌ఫర్నేస్ నడుపుతున్నాం. ఈనెలలో మరొకటి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పుడు జీతాలు చెల్లిస్తే... ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయని" సర్దిచెబుతున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని, భవిష్యత్తులోనైనా ఇలా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ కోరారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలన్నీ ప్రణాళిక ప్రకారం తొలగించేస్తున్నారని ఇంటక్ అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఆరోపించారు.

ఉక్కు పోరాట కమిటీలో విభేదాలు..?

విశాఖపట్నం, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీలో విభేదాలు తలెత్తినట్టు సమాచారం. కమిటీ నాయకులంతా గురువారం గుర్తింపు సంఘం కార్యాలయంలో సమావేశమయ్యారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ఉక్కులో చేపట్టిన ధర్నాలు, నిరసనలు, ఇతర ఆందోళన కార్యక్రమాల్లో అన్ని సంఘాలను కలుపుకొని వెళ్లడంలో విఫలమయ్యారంటూ కీలక నేతను కొందరు నిలదీశారు. విజయవాడలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో జరిగిన భేటీకి అందరినీ తీసుకెళ్లలేదని, సీడబ్ల్యూసీల నుంచి ప్రతి నెలా డబ్బులు దండుకుంటున్నారని, అధికారులతో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారంటూ సదరు కార్మిక నేతపై ఆరోపణలు చేశారు. ఒకానొక దశలో ఒకరిపైకి మరొకరు దూసుకురావడంతో సమావేశం గందరగోళంగా మారి, మధ్యలోనే ముగిసింది.

విశాఖపట్నం ఇన్నింగ్స్ విజయం

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ అండర్-14 పురుషుల రెండు రోజుల క్రికెట్ టోర్నీలో భాగంగా శుక్రవారం కడప కేవోఆర్ఎం మైదానంలో జరిగిన మ్యాచ్‌లో కర్నూలుపై విశాఖపట్నం ఘన విజయం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 295 వద్ద విశాఖ జట్టు ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. అనంతరం 232 పరుగుల వెనుకంజతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు జట్టు 44 ఓవర్లలో 113 పరుగులకే ఆలౌటై ఇన్నింగ్స్, 119 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. విశాఖ బౌలర్లు భానుస్వరూప్ 5, వినోద్ 3 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 63 పరుగులే చేసింది.

★ కేఎస్ఆర్ఎం మైదానంలో తూర్పుగోదావరితో జరిగిన మ్యాచ్‌లో కడపకు మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 159/4తో మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన కడప జట్టు 90 ఓవర్లలో 320/6 స్కోరు వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. సాయికృష్ణ చైతన్య సెంచరీ (129*, 198 బంతుల్లో, 23×4), తాహీర్ 40 పరుగులు చేలఆరు. అనంతరం రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన తూ.గో.జట్టు చివరి రోజు ఆట ముగిసే సమయానికి 51 ఓవర్లలో 198/7 స్కోరు చేసింది. కార్తీక్ 64, కృష్ణ సాకేత్ రెడ్డి 53 పరుగులు చేశారు. తూ.గో మొదటి ఇన్నింగ్స్ 151/10.

రైలు పేరొకటి.. వెళ్లే రూటు మరొకటి!

ప్రయాణికుల్లో గందరగోళం



విశాఖ-అరకు స్పెషల్ రైలుపై మచిలీపట్నం-విశాఖపట్నం బోర్డు

ప్రదేశం కొత్తవలస రైల్వేస్టేషను.. సమయం శుక్రవారం ఉదయం 10.02 గంటలు. తొమ్మిది గంటలకు రావాల్సిన విశాఖపట్నం- అరకు (08525) దసరా స్పెషల్ రైలు గంటకు పైగా ఆలస్యం కావడంతో ప్రయాణికులు వేచి చూస్తున్నారు. ఇంతలో అరకు స్పెషల్ రైలు వస్తున్నట్లు అనౌన్స్‌మెంటు రావడంతో ప్రయాణికులు లేచి రైలు ఎక్కేందుకు సిద్ధమయ్యారు. కానీ తాంబరం నుంచి బెంగాల్ వెళ్లే రైలు వచ్చింది. తరువాత మరో రైలు వచ్చి వెళ్లింది. తరువాత మచిలీపట్నం, విశాఖపట్నం పేరుతో మరో రైలు వచ్చి ఆగింది. ఎటువంటి అనౌన్స్‌మెంటు లేదు. ఫ్లాట్‌ఫారంపై వ్యాపారాలు చేసుకునే వాళ్లు అరకు రైలు వచ్చింది త్వరగా ఎక్కండి అంటూ కేకలు వేశారు. రైలుపై ఉన్న బోర్డులు వేరొకటి కనిపిస్తుండంతో అరకు రైలు అవునా కాదా అన్న సందిగ్ధం ఒకవైపు.. మరోవైపు క్యాంటీన్ వ్యాపారుల సమాచారంతో ఒక్కసారిగా ప్రయాణికులు పరుగులు తీశారు. రైలుపై సరైన సమాచారం తెలిపే బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఈ గంగరగోళం నెలకొంది. మహిళలు, చిన్నారులతో రైలు ఎక్కేందుకు ఆపసోపాలు పడ్డారు. దీనిపై అధికారులు దృష్టి సారించాలని ప్రయాణికులు, పర్యటకులు కోరుతున్నారు. - అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే


పచ్చందాల సోయగం.. కమ్మేసిన కాలుష్యం..!

పారిశ్రామిక ప్రాంత పరిశ్రమల కాలుష్యంతో పాటు, దుమ్ము ధూళి విపరీతంగా గాల్లో కలిసిపోవడంతో నిత్యం ప్రజలంతా ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అక్కడుండే చెట్లపైనా పచ్చదనం మాయమవుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు మాత్రం చెట్లకొమ్మలపై ఉన్న దుమ్మంతా పోయి పచ్చదనం కళకళలాడింది. యారాడ ఘాట్‌రోడ్డుపై నుంచి చూస్తే... కొద్ది రోజుల కిందట పచ్చదనంతో దట్టమైన అభయారణ్యంలా కనిపించిన ప్రాంతలో నేడు కాలుష్య పొరలు కమ్ముకున్నాయి. ఇవే ఆ చిత్రాలు.

-న్యూస్‌టుడే, మల్కాపురం



వర్షాలు కురిసినప్పుడు ఇలా..



ప్రస్తుతం ఇదీ పరిస్థితి

పోర్టును సందర్శించిన ఆస్ట్రేలియా బృందం



ఆస్ట్రేలియా బృందంతో పోర్టు ఉప ఛైర్మన్ దుర్గేష్‌కుమార్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆస్ట్రేలియన్ కాన్సులేట్ డిప్యూటీ కాన్సుల్ జనరల్ మిస్టర్ డేవిడ్ ఎగుల్స్టన్, హైకమిషన్ ఫస్ట్ సెక్రటరీ మిస్ గ్రేస్ విలియమ్స్ విశాఖ పోర్టును శుక్రవారం ఉదయం సందర్శించారు. వీరి బృందానికి పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్‌కుమార్ సాదరంగా స్వాగతం పలికారు. పోర్టులో ఉన్న సౌకర్యాలు, పోర్టు అభివృద్ధికి చేపడుతున్న వ్యూహాత్మక కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉప ఛైర్మన్ వివరించారు. భవిష్యత్తులో ఆస్ట్రేలియాతో వ్యాపార సంబంధాలకు అవసరమైన సహకారాన్ని అందజేస్తామని తెలిపారు. ఆస్ట్రేలియా నుంచి కుకింగ్ కోల్‌ను దిగుమతి చేసుకుంటున్నామని, దీన్ని విశాఖ ఉక్కు అవసరాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. విశాఖ పోర్టులో క్రూయిజ్ టెర్మినల్‌కు భారీ అవకాశాలున్నాయని ఆస్ట్రేలియన్ కాన్సులేట్ డిప్యూటీ కాన్సుల్ జనరల్ మిస్టర్ డేవిడ్ ఎగుల్స్టన్ అభిప్రాయపడ్డారు. వ్యాపార సౌలభ్యం, టర్న్ రౌండ్ టైమ్, కస్టమ్స్ క్లియరెన్స్, పోర్టు కనెక్టవిటీ, ట్రాన్స్‌షిప్‌మెంట్, క్రూయిజ్ ప్రయాణికులు, ట్రాఫిక్, డ్రెడ్జింగ్ వంటి అంశాలపై చర్చించామని, చర్చలపట్ల బ్రిటీష్ ప్రభుత్వ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారని పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

తెదేపా సభ్యత్వ నమోదును పెద్ద ఎత్తున చేపట్టాలి

పల్లా, పీలా, బత్తులతో మంత్రి లోకేశ్



నారా లోకేశ్‌తో పల్లా శ్రీనివాసరావు, పీలా, బత్తుల తాతయ్యబాబు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా సభ్యత్వ నమోదును పెద్ద ఎత్తున చేపట్టాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సూచించినట్లు తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు తెలిపారు. గుంటూరులోని లోకేశ్ స్వగృహంలో శుక్రవారం కలిసి తమకు పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపామని ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గాల్లోని అభివృద్ధి పనులు, సంక్షేమంపై చర్చించినట్లు పేర్కొన్నారు.

23న నర్సుల సంఘానికి ఎన్నికలు



ఎన్నికల అధికారి శ్రీనివాస్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ నర్సుల సంఘం విశాఖ జిల్లా యూనిట్‌కు ఈనెల 23న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులు-1, ఉపాధ్యక్షులు-1, కార్యదర్శి-1, కోశాధికారి-1, పాలకవర్గ సభ్యులు-5 పోస్టుల కోసం ఎన్నికను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేజీహెచ్ ఆవరణలో ఉన్న క్లోక్‌రూమ్ సమావేశమందిరంలో ఈనెల 16న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నామపత్రాలు స్వీకరిస్తామని, 17న ఉదయం 10గంటల నుంచి దాఖలైన నామపత్రాల పరిశీలన, 18న సాయంత్రం 5గంటల వరకు నామపత్రాల ఉపసంహరణకు గడువు ఉందన్నారు. ఈనెల 23న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని, అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నట్లు ఆయన వివరించారు. ఒక వేళ ఏకగ్రీవం అయినప్పటికీ 23న విజేతల పేర్లు ప్రకటిస్తామన్నారు. నామపత్రాలు దాఖలు చేసే వారు కార్యవర్గ పదవులకు రూ.వెయ్యి, పాలకవర్గ సభ్యుల పదవులకు రూ.500 చొప్పున ధరావతు చెల్లించాలన్నారు.

చురుకుగా వంటనూనెల అమ్మకాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: దసరా పండగ వేళ తక్కువ ధరలకు చేపట్టిన వంటనూనెల అమ్మకాలకు నగరంలో మంచి స్పందన వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 13 రైతుబజార్లతో పాటు, మరో 9 ఇతర ప్రదేశాలు, బిగ్ మార్కెట్లు 15 వెరసి 37 చోట్ల అమ్మకాలను ప్రారంభించామని జిల్లా సరఫరా అధికారి వి.భాస్కర్‌రావు తెలిపారు. పామోలిన్ లీటరు ప్యాకెట్ రూ.110లు, సన్‌ఫ్లవర్ ఆయిలు లీటరు రూ.124 చొప్పున విక్రయిస్తున్నామని, బహిరంగ మార్కెట్ ధరలతో పోల్చితే లీటర్‌కు రూ.14 నుంచి రూ.15ల వరకు తగ్గించి చేపట్టిన విక్రయాలకు స్పందన బాగుందన్నారు. శుక్రవారం ఒక్కరోజే పామోలిన్ 268 లీటర్లు, సన్‌ఫ్లవర్ ఆయిలు 741 లీటర్ల ప్యాకెట్లు విక్రయించామన్నారు. ధరలు అదుపులోని వచ్చే వరకు అమ్మకాలు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని రేషను కార్డుహోల్డర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషను కార్డుపై లీటరు ప్యాకెట్ అందజేస్తున్నట్లు చెప్పారు.



వినియోగదారులకు ఆయిలు ప్యాకెట్లు అందజేస్తున్న డీసీఎస్ఓ వి.భాస్కర్‌రావు

భీమిలి

సినిమాలు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ – జనక అయితే గనక
రాములమ్మ– దేవర
తాతా – వేట్టయాన్ ది హంటర్
సప్తగిరి– విశ్వం, చోటుమహరాజ్
(ఆనందపురం) – వేట్టయాన్ ది హంటర్

14న ఎమ్మెల్యే గంటా వినతుల స్వీకరణ

జేవీఅగ్రహారం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: భీమిలి మండల పరిషత్తు కార్యాలయంలో ఈనెల 14వ తేదీన జరగనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరు కానున్నారని తెదేపా మండలశాఖ అధ్యక్షుడు డీఏఎన్ రాజు తెలిపారు. ఆరోజు ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటన్నర వరకూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం..

తరచూ విద్యుత్తు అంతరాయాలతో అవస్థలు
అధికారులు పట్టించుకోవాలని వేడుకోలు

ఫోకస్


భీమునిపట్నం, న్యూస్‌టుడే

భీమిలిలో పలుచోట్ల విద్యుత్తు స్తంభాలను పాదులు అల్లుకుని చుట్టుకోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సముద్ర తీరంలో ఉన్న భీమిలిలో విద్యుత్తు తీగలు తుప్పు పట్టి వర్షాల సమయంలో ఉద్ధృతంగా వీచే గాలులకు తెగి పడుతుంటాయి. దీనికితోడు పలుచోట్ల విద్యుత్తు స్తంభాలకు పాదులు అల్లుకుపోయాయి. ఇవి తీగలపైకి పాకితే బ్రేక్‌డౌన్ ఏర్పడి విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ సమస్య తలెత్తకుండా ప్రతీ మూడు నెలలకోసారి కరంటు స్తంభాలను తాకే చెట్ల కొమ్మలను, పాదులను తొలగిస్తుంటారు. భీమిలిలో మాత్రం ఆ ప్రక్రియ జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మూగజీవాలు, చిన్నపిల్లలు పొరపాటున సంబంధిత విద్యుత్తు స్తంభాలను తాకితే ప్రమాదానికి గురి కావచ్చునని పలువురు భయపడుతున్నారు. పలుచోట్ల స్తంభాలను అల్లుకున్న పొదల వల్ల వీధి దీపాల కాంతులు రోడ్లపైకి సరిగా ప్రసరించడం లేదని స్థానికులు వాపోతున్నారు. భీమిలిలో సుమారు 25 పైచిలుకు చోట్ల ఇలాంటి పరిస్థితి నెలకొందని, ఈ కారణంగా పలుచోట్ల విద్యుత్తు అంతరాయాలు కూడా ఏర్పడుతున్నాయని అంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు వినతులు కూడా ఇచ్చామని, విద్యుత్తు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


భీమిలి తోటవీధిలోని విద్యుత్తు స్తంభం ఇలా..


రాజేంద్రప్రసాద్ వీధిలో..


రొట్టెలవీధిలో..


గాడవీధిలో..

ఎండాడ, గ్రామీణ భీమిలి, న్యూస్‌టుడే

సమస్య: రామాగార్డెన్స్(ఎండాడ)లో పదుల సంఖ్యలో వీధి దీపాలు వెలగక నిత్యం అంధకారంతో ఇబ్బందులు పడుతున్నాం.
–వి.సత్యనారాయణ, ఎండాడ

సమాధానం: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. –సురేష్, విద్యుత్ ఏఈ

సమస్య: మారికవలస(మధురవాడ)లోని జీవీఎంసీ పార్కు అధ్వానంగా ఉంది.
–పి.మాధవీలత, మారికవలస

సమాధానం: పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. –సింహాచలం, జోన్–2 కమిషనర్

సమస్య: జాతీయ రహదారి తాళ్లవలస నుంచి భీమిలికి రాకపోకలు సాగించే కుమ్మరిపాలెం బీటీ రోడ్డు అధ్వానంగా ఉంది.
–చిల్ల హరి(తాళ్లవలస)

సమాధానం: ఈ రోడ్డు సగం జీవీఎంసీ, మరో సగం మండల పరిధిలో ఉంది. దీని మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. –జగదీశ్ (పీఆర్ డీఈ)

ఘనంగా అన్నసమారాధనలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాల్లో భాగంగా గుడ్లవానిపాలెం, ముసలయ్యపాలెం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండప ప్రాంగణాల్లో శుక్రవారం అన్నసమారాధనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తుల్ని పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేడుకగా జరిపారు.

పద్మనాభం, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మద్ది గ్రామంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన చేపట్టారు. విజయరాంపురం, విలాస్‌ఖాన్‌పాలెం, పద్మనాభం, కృష్ణాపురం తదితర గ్రామాలకు చెందిన సుమారు మూడు వేల మంది భక్తులు హాజరై అన్నప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రయోగ తరగతుల తేదీల్లో స్వల్ప మార్పు

మద్దిలపాలెం: డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న అంబేడ్కర్ దూర విద్య అధ్యయన కేంద్రంలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈనెల 14 నుంచి జరగాల్సిన ప్రయోగ తరగతులు, ప్రయోగ పరీక్షలు అనివార్య కారణాల వల్ల ఈనెల 27 తేదీకి వాయిదా వేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ మానసిక శాస్త్ర విభాగం విద్యార్థినులు వినూత్న రీతిలో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మనిషి జీవితానికి మానసిక ఆరోగ్యం ఎంత అవసరమో చాటిచెప్పేలా పలు రంగులతో రంగవల్లికల ద్వారా చిహ్నాల్ని తీర్చిదిద్దారు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే పాటించాల్సిన నియమాల్ని తెలియజేశారు. విద్యార్థినుల వినూత్న ఆలోచనల్ని గీతం ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య వై.గౌతమ్ రావు తదితరులు అభినందించారు.


రంగవల్లులను తీర్చిదిద్దుతున్న విద్యార్థినులు

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడకు చెందిన జోష్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు శుక్రవారం సాయంత్రం శిల్పారామంలో వారి హావభావాలతో నర్తించిన కూచిపూడి, జానపద నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ నృత్యాలకు సీహెచ్.మురళీగోవింద్ దర్శకత్వం వహించారు. దసరా సందర్భంగా శనివారం సాయంత్రం 6 గంటల నుంచి నృత్య భారతి డ్యాన్స్ అకాడమీ చిన్నారుల ప్రదర్శన ఉంటుందని పరిపాలనాధికారి టి.విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు.



ఎన్‌సీసీ విద్యార్థులకు కొనసాగుతున్న శిక్షణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యా పరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాలలో 13 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ క్యాంప్ కమాండింగ్ ఆఫీసర్ నీరజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్తరాంధ్ర జిల్లాల ఎన్‌సీసీ క్యాడెట్ల వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం రైఫిల్ ఫైరింగ్‌లో శిక్షణ కార్యకలాపాలు నిర్వహించారు. ఎన్‌సీసీ (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) విభాగాల క్యాడెట్లకు ఫైరింగ్ సంబంధిత అంశాలపై శిక్షణ అందించారు. జీవీపీ ఎన్‌సీసీ విభాగాధికారి కెప్టెన్ ఆర్.బి.అనంతరావు, బెటాలియన్ ఎన్‌సీసీ యూనిట్ సుబేదార్ మేజర్ పి.శ్రీనివాసరావు, కెప్టెన్ ఉమానాగేశ్వరి, డి.రోజా తదితర అధికారులు పాల్గొన్నారు.



మద్యం దుకాణాలకు 901 దరఖాస్తులు

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి ఆబ్కారీ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాలకు 901 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. భీమిలి గ్రామీణంలో నాలుగు, ఆనందపురంలో ఎనిమిది, పద్మనాభంలో ఏడు, భీమిలి అర్బన్‌లో 13 దుకాణాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల స్వీకరణ గడువు శుక్రవారం సాయంత్రంతో ముగిసిందన్నారు. ఈనెల 14వ తేదీన నగరంలోని వుడా బాలల మందిరంలో దుకాణాల కేటాయింపు నిర్వహించనున్నామన్నారు. ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన దుకాణాలకు లాటరీ ద్వారా ఎంపిక జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉంటుందని, అందుకు తగిన రీతిలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన పేర్కొన్నారు.

నేడు భీమిలిలో కోలాటం పోటీలు

తగరపువలస, న్యూస్‌టుడే: గంటా నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో భీమిలి మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో శనివారం సాయంత్రం నియోజకవర్గ స్థాయి కోలాటం పోటీలు నిర్వహించనున్నట్లు ఎమ్పీడీవో కె.రమేశ్‌నాయుడు తెలిపారు. మండల స్థాయిలో సీనియర్, జూనియర్ విభాగాల్లో విజేతలైన ఆరు జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలు ప్రారంభించనున్నారన్నారు. మూడు మండలాల్లోని ప్రజాప్రతినిధులు, కళాకారులు హాజరు కావాలని కోరారు.

జయ జయహే.. మహిషాసురమర్దిని

శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నవమిని పురస్కరించుకుని అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులను అనుగ్రహించారు. మరికొన్ని చోట్ల జగన్మాత వేర్వేరు రూపాల్లో పూజలందుకున్నారు. నియోజకవర్గంలో పలు దేవాలయాలు, ఉత్సవ మండపాల ఆధ్వర్యంలో విశేష కుంకుమార్చనలు, అన్నసమారాధనలు, దీపారాధనలు వైభవోపేతంగా జరిగాయి.
–న్యూస్‌టుడే, సింహాచలం, భీమునిపట్నం, సాగర్‌నగర్, ఎండాడ, కొమ్మాది, మధురవాడ, ఆనందపురం


గోశాల లేఅవుట్‌లో..


విజినిగిరిపాలెంలో..


తొలిపావంచా వద్ద..


భీమిలి వేణుగోపాలస్వామి ఆలయంలో..


కనకదుర్గ మందిరంలో..


రామదాసువీధిలో..


ప్రత్యేక అలంకరణలో ఎండాడ దుర్గాదేవి


మహిళల సామూహిక కుంకుమార్చన


చిప్పాడలో..


సంతపేటలో..


శ్రీసిద్ధేశ్వరస్వామి పీఠం ఆవరణలో..


చంద్రంపాలెం జాతర గట్టుపై..


కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో..


గీతం వైద్యకళాశాల ప్రాంగణంలో..


సాగర్‌నగర్ బంగారమ్మ ఆలయంలో..


రాజీవ్‌నగర్ (ఎండాడ)లో..


శిల్పారామంలో బ్రహ్మకుమారీస్ ఏర్పాటు చేసిన బొమ్మలకొలువు


ఆనందపురం మండలం మెట్టమీదపాలెంలో..

దుర్గమ్మ సన్నిధిలో గంటా



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : దసరా వేడుకల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై మహిషాసురమర్దినీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను శుక్రవారం విశాఖ జిల్లా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు దర్శించుకున్నారు. వేదపండితులు వారిని ఆశీర్వదించగా.. దేవస్థానం అధికారులు, అర్చకులు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఇలా ఉంటే రాకపోకలెలా..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ నుంచి ముసలయ్యపాలెం పార్కు మీదుగా బీచ్‌రోడ్డు కూడలికి వెళ్లే మొగదారమ్మ ఆలయ వెనుకభాగంలోని రహదారి అధ్వానంగా ఉండడంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజావసరాలకు అనువుగా అప్పట్లో తెదేపా ప్రభుత్వం హయాంలో జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగాధికారులు రూ.లక్షలు వెచ్చించి తారు రోడ్డు నిర్మించారు. తర్వాత పర్యవేక్షణ కొరవడడంతో ఈ మార్గం అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం పడినా బురద పేరుకుపోయి రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపడితే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని సాగర్‌నగర్ పరిసర ప్రాంతాల వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.


అధ్వానంగా మారిన రహదారి

కళావిహీనంగా ఉద్యానవనాలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ముసలయ్యపాలెం(సాగర్‌నగర్) పరిసర ప్రాంతాల్లోని ఉద్యానవనాలు పిచ్చిమొక్కలతో కళావిహీనంగా ఉన్నాయి. ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఇక్కడి హెచ్ఐజీ-1 గృహ సముదాయాల్లోని, విజయకుమార్ లేఅవుట్ ప్రాంత విశాలమైన రెండు పార్కుల్లో గతంలో జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగాధికారులు రూ.లక్షలు వెచ్చించి పలు సదుపాయాలు కల్పించారు. తర్వాత వీటి నిర్వహణ పట్టించుకోకపోవడం ఇతరత్రా కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఇవి అధ్వానంగా మారాయి. సాగర్‌నగర్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో వీటికి గత వైభవం వచ్చేలా చర్యలు చేపడితే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని స్థానికులు జీవీఎంసీ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.


సాగర్‌నగర్ హెచ్ఐజీ-I గృహ సముదాయాల సమీప పార్కు దుస్థితి

కనులపండువగా అప్పన్న నిత్యకల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం శుక్రవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన, బాలభోగం సేవలు జరిపారు. శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేద మంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు. అర్చకులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి కల్యాణ తలంబ్రాలు, శేషవస్త్రాలు అందజేశారు.



ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు, పూజల్లో పాల్గొన్న భక్తులు

వేడుకగా తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై అప్పన్న స్వామి దేవాలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి కనులపండువగా జరిగింది. అర్చకులు చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మీ అమ్మవార్లను పట్టు పీతాంబరాలు, పూలమాలలతో అలంకరించి పల్లకీలో అధిష్ఠింపజేశారు. నాదస్వర మంగళవాయిద్యాలు, వేద పారాయణల నడుమ దేవతామూర్తులకు ఆలయ బేడామండపంలో తిరువీధి నిర్వహించారు. ఉదయం సింహవల్లీ తాయార్ సన్నిధిలో అమ్మవారికి విశేష ఆరాధనలు, అర్చనలు జరిగాయి.


పూజలందుకున్న అమ్మవార్లు

ఇస్కాన్‌లో దసరా వేడుకలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో దసరా ఉత్సవాల్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తుల్ని ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడే రీతిలో ఆకర్షణీయంగా అలంకరించి హరేరామ హరేకృష్ణ నామస్మరణతో సంకీర్తనలు పుష్పాభిషేకాలు, కుంకుమార్చనలు, పంచామృతాభిషేకాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేడుకగా జరిపారు. దేవతామూర్తుల మహిమలు, లీలల్ని వర్ణిస్తూ ఇస్కాన్ అధ్యక్షుడు సాంబాదాస్, మాతాజీ నితాయిసేవిని గీతాలాపనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


ఆలయంలో ఉత్సవమూర్తులు

విశాఖ తూర్పు

'గద్దరన్నను స్మరించుకుందాం'

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఈనెల 20న 'ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న యాది' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ కోరారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఉత్తరాంధ్ర జానపద, విశ్వజన కళామండలి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రజా కళామండలి, ప్రజా నాట్యమండలి, పర్యావరణ కళామండలి తదితర సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన కరపత్రికను శుక్రవారం ఎంవీపీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా గద్దర్‌ను స్మరించుకుందామన్నారు.

ప్రయోగ తరగతుల తేదీల్లో స్వల్ప మార్పు

హెచ్‌బీకాలనీ, (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న అంబేడ్కర్ దూర విద్య అధ్యయన కేంద్రంలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈనెల 14 నుంచి జరగాల్సిన ప్రయోగ తరగతులు, ప్రయోగ పరీక్షలు అనివార్య కారణాల వల్ల ఈనెల 27 తేదీకి వాయిదా వేసినట్లు కళాశాల అధ్యయన కేంద్రం సమన్వయాధికారి డాక్టర్ జి.రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 27వ తేదీ నుంచి ప్రయోగ తరగతులు, ప్రయోగ పరీక్షలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

నూతన మద్యం పాలసీ పక్కాగా అమలుచేస్తాం

పారదర్శకంగా దుకాణాల కేటాయింపు ■ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సి.ఐ. బి.జగదీశ్వరరావు



నూతన మద్యం పాలసీని పక్కాగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని.. ఈనెల 14న లాటరీ విధానంలో మద్యం దుకాణాలు కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మహారాణిపేట స్టేషన్ సి.ఐ. బత్తుల జగదీశ్వరరావు వెల్లడించారు. కొత్త మద్యం దుకాణాలు ఈనెల 16 నుంచి ప్రారంభించనున్నామన్నారు. నూతన మద్యం విధానంపై ఎక్సైజ్ సి.ఐ. జగదీశ్వరరావు 'న్యూస్‌టుడే'తో పలు అంశాలను వెల్లడించారు.

– న్యూస్‌టుడే, ఎమ్.ఎం.కాలనీ(ఎంవీపీకాలనీ)

దరఖాస్తుల స్వీకరణకు ఐదు కౌంటర్లు

ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఈనెల 11వ తేదీ రాత్రి 7 గంటల వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించాం. ఈ దఫా ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టడంతో అనుకున్నదాని కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లుగా భావిస్తున్నాం. దరఖాస్తుల స్వీకరణకు స్టేషన్ ఆవరణలో ఐదు కౌంటర్లను ఏర్పాటు చేశాం. ఇక్కడ 25 దరఖాస్తులు వచ్చాయి. ఒక వ్యక్తి ఒక దుకాణానికి ఎన్నైనా దరఖాస్తులు చేయవచ్చు. అలానే ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తులు చేసుకునే సౌలభ్యం కల్పించారు.

14న లాటరీ ద్వారా ఎంపిక...

ఈనెల 14న వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఉదయం 8 గంటల నుంచి లాటరీ ద్వారా ఎంపిక విధానం జరగనుంది. ఒక దుకాణానికి 22 దరఖాస్తులు వస్తే, వారందరికి కేటాయించిన నెంబర్లను వారి ముందు చూపించి ఒక డబ్బాలో వేసి అందరి సమక్షంలో తీస్తాం. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగానే జరుగుతుంది.

వాయిదాల్లో చెల్లించవచ్చు..

డ్రాలో దుకాణం పొందిన వ్యక్తి లైసెన్స్ కోసం రూ.85 లక్షలు ఆరు వాయిదాల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. మొదటి వాయిదా వెంటనే చెల్లించాలి. ఇందుకోసం బ్యాంకర్లు అక్కడే సిద్ధంగా ఉంటారు. 15న దుకాణం ఏర్పాటుకు అవసరమైన మద్యం కొనుగోలు చేసి 16 నుంచి నూతన మద్యం దుకాణాలను తెరిచి వ్యాపారం ప్రారంభించవచ్చు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న సిబ్బంది

జీవీఎంసీ పరిధిలో వచ్చిన దుకాణాన్ని ఎక్కడైనా తెరిచేందుకు ఆస్కారం ఉంది.

అనధికార మద్యం విక్రయాలు జరగవు

తక్కువ ధరకు నాణ్యమైన మద్యం విక్రయాలు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతాయి. రాత్రి 10 గంటల వరకు మద్యం విక్రయాలు జరుగుతున్నప్పుడు అక్రమంగా మద్యం నిల్వ చేయటం, అనధికారికంగా విక్రయించటం వంటివి జరిగేందుకు ఆస్కారం లేదు. గతంలో బెల్టు దుకాణాలు ఉండే ఆరిలోవ, జాలారిపేట, వన్‌టౌన్, అప్పుఘర్ వంటి ప్రాంతాల్లో నిఘా ఉంచుతాం. శ్రామిక జనం నివాసముండే ప్రాంతాల్లోను, రాత్రి విధులు నిర్వహించుకుని శ్రామికజనం వచ్చే ప్రాంతాల్లోను బెల్టు దుకాణాలు లేకుండా పర్యవేక్షిస్తాం. అనధికార మద్యం నిల్వ చేయటం, అమ్మకాలు జరపటం చేస్తే చర్యలు తీసుకుంటాం.

నిబంధనల మేరకు దుకాణం నిర్వహించాలి

నూతన మద్యం విధానానికి అనుగుణంగా మద్యం దుకాణాలను నిర్వహించాలి. లైసెన్స్‌దారులు తాము చెల్లించాల్సిన మొత్తం సక్రమంగా చెల్లించటం, సమయపాలన పాటించటం వంటివి చేయాలి. దుకాణాల వద్ద మద్యం విక్రయాలు మాత్రమే జరపాలి. బహిరంగంగా మద్యం తాగడం వంటివి జరగకుండా చూసుకోవాలి. ఈ దఫా నూతన మద్యం విధానంలో ప్రభుత్వం పర్మిట్ రూమ్‌లకు అనుమతులు ఇవ్వలేదు.

మేమున్నాం.. మీకు తోడుగా 10 AM - 1 PM

ఎంవీపీకాలనీ 80085 74768 మద్దిలపాలెం 99121 20229

–న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

★ సమస్య : ఎంవీపీ కాలనీ సెక్టారు-11లోని 86/ఎ/7 పోల్‌పై వీధి దీపాలు వెలగటం లేదు. – హనుమంతురావు

★ సమాధానం : పరిశీలించి పాడైన దీపాలను మారుస్తాం

– విక్రాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్

స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన వర్షిణి

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఇటీవల కాకినాడలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో గాయత్రీ విద్యాపరిషత్ ఎం.ఎల్.బి.టి. పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న వర్షిణి సత్తా చాటింది. ఈ పోటీల్లో ఆమె స్పీడ్ ఆన్‌లైన్ కేటగిరిలో 9-11 సంవత్సరాల బాలికల విభాగంలో ఒక బంగారం, ఒక రజతం, ఒక కాంస్య పతకాలను సాధించింది. వర్షిణి త్వరలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. మన రాష్ట్రం తరపున వర్షిణి, ఆమె సోదరుడు నియాన్‌లు కూడా ఎంపికయ్యారు. ఆమెను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మధురవాణి అభినందించారు.



మొదటిస్థానంలో నిలిచిన వర్షిణి

'గుడివాడ అమర్‌నాథ్ మానసిక స్థితి బాగోలేదు'

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్ మానసిక స్థితి బాగోలేదని.. వైద్యుడికి చూపించాలని జనసేన నాయకులు బొలిశెట్టి సత్య ఒక ప్రకటనలో కోరారు. జగన్‌రెడ్డి 2019లో తప్పుపట్టాల్సిన ఈవీఎంలను 2024లో తప్పు పడుతున్నారన్నారు. అమర్‌నాథ్ స్టీల్‌ప్లాంట్ కోసం ఉద్యమం చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్లలో నిర్వాసితులను పట్టించుకున్నారా? అని ప్రశ్నించారు.

కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పైనుంచి పడి ప్రమాదానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రెండో పట్టణ పోలీసు స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ అనిల్‌ను నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



కానిస్టేబుల్‌ను పరామర్శిస్తున్న సి.పి. శంఖబ్రత బాగ్చీ

వివాహితను వేధిస్తున్న యువకుడి అరెస్టు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: వివాహిత ఫొటోలు వారి కుటుంబ సభ్యులకు పంపించి వేధిస్తున్న ఓ యువకుడిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరానికి చెందిన ఓ మహిళను రాజేష్ అనే యువకుడు గుర్తుతెలియని ఇన్‌స్టా ఖాతా నుంచి రిక్వెస్టు పంపి పరిచయం పెంచుకున్నాడు. వీరు వీడియోకాల్ చేసుకున్న సమయంలో కొన్ని అభ్యంతరకర దృశ్యాలు రాజేష్ స్క్రీన్‌షాట్ తీసి డబ్బులు ఇవ్వకుంటే వాటిని మీ కుటుంబ సభ్యులకు పంపిస్తానని వివాహితను బెదిరించేవాడు. ఆమె డబ్బులు ఇవ్వకపోవటంతో కొన్ని చిత్రాలు కుటుంబ సభ్యులకు పంపించటంతో ఆమె సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. విజయనగరానికి చెందిన రాజేష్ (27) ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు.

ట్రస్టీగా బెత్సిమెర్లిన్ విలియమ్స్ ఏకగ్రీవ ఎన్నిక



పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఇండియన్ స్టూడెంట్ హాస్టల్ (లండన్) ట్రస్టీగా **డాక్టర్ బెత్సిమెర్లిన్ విలియమ్స్‌**ను ఎన్నుకున్నారు. ప్రస్తుతం వై.ఎం.సి.ఎ.లో ఆమె నేషనల్ వైస్‌ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ముంబయిలో 8, 9 తేదీల్లో నేషనల్ కౌన్సిల్ వై.ఎం.సి.ఎ. ఆఫ్ ఇండియా కమిటీ సమావేశంలో బెత్సిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉత్సాహంగా వైజాగ్ ప్రీమియర్ లీగ్ సీజన్ ర్యాలీ

ఎం.వి.పి.కాలనీ, పెదవాల్తేరు, న్యూస్‌టుడే : వైజాగ్ ప్రీమియర్ లీగ్ సీజన్ పోటీలకు సంబంధించిన అవగాహన ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. శుక్రవారం ఉదయం బీచ్‌రోడ్డులో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కేఆర్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది రాజా, రాష్ట్ర బార్ అసోసియేషన్ సభ్యులు నర్సింగరావులు ఈ ర్యాలీని ప్రారంభించారు. క్రికెట్ క్రీడాకారులు పలువురు ర్యాలీలో పాల్గొని వై.ఎం.సి.ఎ. వరకు నడిచారు. న్యాయవాదులు సుమన్, నరేష్, రాజశేఖర్, రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీధర్, తదితరులు

మహిషాసురమర్దినిగా అమ్మవారు

ఎం.వి.పి.కాలనీ, విశాలాక్షినగర్, మద్దిలపాలెం, ఆరిలోవ, న్యూస్‌టుడే : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఎంవీపీకాలనీ సెక్టారు-6లో పార్వతీముక్తీశ్వరాలయంలో పార్వతీదేవి, వాల్తేరు కూడలిలోని విజయదుర్గ అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. సత్యసాయి సేవాసంస్థల ఆధ్వర్యంలో సత్యసాయి ప్రేమసదన్‌లో దుర్గ అమ్మవారు శాకంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.



ఆరిలోవ టీఐసీ పాయింట్ దగ్గర...



సత్యసాయిలో శాకంబరిదేవి అలంకరణలో అమ్మవారు



వాల్తేరు కూడలిలో కాళీమాతగా..



పాత ఆరిలోవ దుర్గాలమ్మ కూడలిలో..



ఉషోదయకూడలిలో...



శివాజీపాలెంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



సత్యసాయి ప్రేమసదన్‌లో కుంకుమపూజలో పాల్గొన్న భక్తులు



మంగాపురంకాలనీలో అన్నసమారాధన



దుర్గా గణపతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం



అలరించిన బొమ్మల కొలువు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : దుర్గాదేవి ఉత్సవాల్లో భాగంగా సత్యసాయి విద్యావిహార్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న తాతా సునీత నివాసంలో బొమ్మలు కొలువు ఏర్పాటు చేశారు.

ఉత్సాహంగా స్కేటింగ్ పోటీలు



ఆర్టిస్టిక్ స్కేటింగ్‌లో సత్తా చాటుతున్న క్రీడాకారుడు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. జిల్లా విశాఖ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటు ఆర్టిస్టిక్, అటు స్పీడ్ స్కేటింగ్ పోటీలు కొనసాగుతున్నాయి. శివాజీపార్కు, వుడా పార్కుల్లో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. ఆర్టిస్టిక్‌లో ఇన్‌లైన్, సోలో డ్యాన్స్, డ్యాన్స్ తదితర విభాగాల్లో స్కేటర్లు ఒకరితో మరొకరు పోటీపడుతూ మెరుగైన నైపుణ్యతను ప్రదర్శించారు.



స్పీడ్ స్కేటింగ్‌లో పోటీ పడుతూ...

రతన్ టాటాకు భాజపా శ్రేణుల నివాళులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : రతన్ టాటా గొప్ప మానవతావాది అని.. దేశాభివృద్ధిలో ఆయన పాత్ర అమోఘమని భాజపా జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర అన్నారు. లాసన్స్‌బే కాలనీ భాజపా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం రతన్ టాటా మృతి సందర్భంగా సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ.. రతన్ టాటా విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి కృషిచేశారన్నారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రధాని మోదీని విమర్శిస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. షర్మిల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షులు రవీంద్ర

అప్పన్న నిత్యకల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం శుక్రవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన, బాలభోగం సేవలు జరిపారు. శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు.

కల్యాణాలకు పనికి రాని మండపం



విద్యుత్తు మీటరు తొలగించడంతో మూతపడిన కల్యాణ మండపం

ఆరిలోవ, న్యూస్‌టుడే : కల్యాణ మండపాలు కల్యాణాలకు.. ఇతరత్రా శుభకార్యాలు జరుపుకొనేందుకు అనువుగా ఉండాలి. వాటి నిర్వహణ బాగుంటే స్థానిక ప్రజలు కూడా వాటిని వినియోగించుకుంటారు. కానీ కల్యాణ మండపాల నిర్వహణ తీసికట్టుగా ఉంటే మళ్లీ ప్రైవేటు మండపాలను ఆశ్రయించక తప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు.

13వ వార్డు పరిధి శ్రీకృష్ణాపురంలో జీవీఎంసీ నిర్మించిన మినీ కల్యాణ మండపం ఉండి కూడా ఉపయోగించుకోలేని విధంగా ఉంది. 2012లో రూ. 45 లక్షల వ్యయంతో దీనిని నిర్మించారు. పెద్ద హాలు, వంటగది, పక్కన మరుగుదొడ్లు నిర్మించారు. మినీ కల్యాణ మండపంగా ఇది ఉపయోగపడేది. వీటి నిర్వహణ బాధ్యతలను గ్రామ కమిటీలకు అప్పగించారు. శ్రీకృష్ణాపురం, రామకృష్ణాపురం పరిసర ప్రాంత ప్రజలు దీనిని ఉపయోగించుకునేవారు. విద్యుత్తు ఛార్జీలు, నిర్వహణ ఖర్చులకు మాత్రమే డబ్బులు తీసుకునేవారు. దీంతో నామమాత్రంగా అద్దె ఉండేది. అద్దె తక్కువగా ఉండటంతో చాలామంది పేద, మధ్యతరగతి ప్రజలు వినియోగించుకునేవారు.

నిర్వహణ లోపం..

అయితే క్రమంగా ఈ కల్యాణ మండపం నిర్వహణ కరవైంది. గత ఐదేళ్ల నుంచి గ్రామ కమిటీలు పెద్దగా శ్రద్ధ తీసుకోకపోవడంతో నిర్వహణ కరవైంది. విద్యుత్తు బిల్లులు కూడా చెల్లించకపోవడంతో విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. నీటి మోటారు కూడా పాడయ్యింది. మరుగుదొడ్ల తలుపులు ఊడి పోయాయి. 2022లో కల్యాణ మండపం ఎదురుగా ప్రాథమిక ఆసుపత్రి నిర్మించారు. ఆసుపత్రి కోసం కొంత స్థలం తీసుకున్నారు. దీనివల్ల భవిష్యత్తు దీనిని విస్తరించే అవకాశం కూడా లేదు. దీని అభివృద్ధి నిధులు కూడా రావడం లేదు. ఈ సమస్యలను శాసనసభ్యులు రామకృష్ణబాబు దృష్టికి తీసుకువెళ్లామని గ్రామ అధ్యక్షుడు ఎస్.పైడిరాజు తెలిపారు.



కల్యాణ మండపం ప్రాంగణం



తలుపులు లేని మరుగుదొడ్లు

రైతుబజారుకు దసరా శోభ



పువ్వుల విక్రయాల వద్ద రద్దీ

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : దసరా పర్వదినం కావటంతో రైతుబజారు వినియోగదారులతో కిటకిటలాడింది. పండగకు అవసరమైన పువ్వులు, కొబ్బరికాయలు, అరటిపళ్లు, ఇతరత్రా కూరగాయల కొనుగోళ్లతో సందడి నెలకుంది. రాయితీ టమోటా కిలో రూ.50లకే విక్రయించటంతో వినియోగదారులు బారులు తీరి కొనుగోలు చేశారు. పండగ కావటంతో ధరల నియంత్రణపై యంత్రాంగం దృష్టి సారించింది. ఎక్కువ ధరలకు విక్రయించకుండా ఎప్పటికప్పుడు మైక్ ద్వారా ధరలను ప్రకటించారు. ఆయుధ, వాహన పూజకు అవసరమైన నిమ్మకాయలు, ఎండుమిర్చి వంటివి కూడా ఎక్కువగా అమ్ముడయ్యాయని అమ్మకందారులు తెలిపారు.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

స్ఫూర్తి ప్రదాత రతన్‌టాటా



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు

మురళీనగర్, న్యూస్‌టుడే : పారిశ్రామిక రంగానికి మార్గనిర్దేశం చేసిన మహానుభావుడు రతన్ టాటా ప్రజలందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు పల్లా చంద్రమౌళి పేర్కొన్నారు. శుక్రవారం క్లబ్ సభావేదికపై రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అడిషనల్ సెక్రటరీ జనరల్ ఆర్.సత్యనాథం, పూర్వ అధ్యక్షులు నిమ్మగెడ్డ బుచ్చయ్య, కె.ద్వారకానాథ్, ఎన్.సీతారామకృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

40 కిలోల గంజాయి స్వాధీనం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విశాఖ రైల్వేస్టేషన్ మీదుగా నాగ్‌పూర్‌తో పాటు విశాఖలో పలు ప్రాంతాలకు గంజాయిని అక్రమంగా రవాణ చేసేందుకు యత్నించిన నలుగురు వ్యక్తులను విశాఖలో రైల్వే పోలీసులు అరెస్టు చేసినట్లు జీఆర్పీ సి.ఐ. ధనుంజయనాయుడు తెలిపారు. విచారణ అనంతరం కేసు నమోదు చేసి 40 కిలోల గంజాయిని సీజ్ చేసి నిందితుల్ని న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్ నివారణ

గురుద్వారా, న్యూస్‌టుడే: క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదని ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చని ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ వి.మురళీకృష్ణ అన్నారు. మహాత్మగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి, రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్‌సిటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్సన్ దరి బాలికల పాపాహోంలో ఉచిత క్యాన్సర్ హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహాత్మగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి నుంచి లక్షా 50వేలు విలువ చేసే ఖరీదైన వ్యాక్సినేషన్ బాలికలకు ఉచితంగా వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ అధ్యక్షులు కె.వెంకటరమణ, పాపాహోం అధ్యక్షులు డి.సూర్యప్రకాశ్‌రావు, కార్యదర్శి ప్రకాశ్‌రావు, కోశాధికారి రమేశ్‌చంద్, జైన్ ఆసుపత్రి వైద్య సిబ్బంది, సేవా సంస్థల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


బాలికలకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది, వైద్యులు

రహదారులు బాగుచేశారు

గురుద్వారా, న్యూస్‌టుడే: ఉత్తర నియోజకవర్గం పరిధిలో సీతమ్మధార, టీపీటీకాలనీ ప్రాంతాల్లో రహదారులకు ఎట్టకేలకు మరమ్మతులు జరిపారు. ఏళ్లకాలం నాటి రహదారులు కావడంతో ఇటీవల వర్షాలకు పూర్తిగా మరమ్మతులకు గురై ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో 'రహదారులు ఛిద్రం' అనే శీర్షికతో వెలుడిన కథనంపై జీవీఎంసీ అధికారులు స్పందించారు. పై ప్రాంతాల్లో గోతులను కప్పివేశారు.



రహదారికి మరమ్మతు చేసిన దృశ్యం


పూర్ణామార్కెట్ (అల్లిపురం): మహిషాసుర మర్దినిగా శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు



గురుద్వారా : సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్సన్ దరి సాయి బాబా మందిరంలో శుక్రవారం సాయంత్రం స్వామిని శ్రీకృష్ణుడిగా, అమ్మవారిని మహా సరస్వతిగా అలంకరణ


కార్పొరేషన్: రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమాదేవి ఆలయంలో మహిషాసురమర్దినిగా...


కంచరపాలెం : రెడ్డికంచరపాలెం సన్‌రైజ్ క్లబ్ వద్ద గల అమ్మవారి దేవాలయంలో శ్రీదురమాంబ అమ్మవారికి శ్రీ రాజ రాజేశ్వరీ దేవిగా అలంకరణ


కంచరపాలెం : ఊర్వశికూడలి సమీపంలో గల ఆలయంలో శ్రీదుర్గమాంబ అమ్మవారి అలంకరణ


మాధవధార : ఎఫ్‌సీఐ పార్క్ వద్ద నివాసం ఉంటున్న నాగు మమిత దంపతులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు



ఆకట్టుకున్న బొమ్మల కొలువు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : రైల్వేన్యూకాలనీ ప్రాంతంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పి.సంతోషి గిరి కుమారి అనే మహిళ ఇంట్లో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంటోంది. 'నవ దుర్గల కొలువు' ... వివిధ రూపాల్లో ఉన్న శ్రీదుర్గాదేవి అమ్మవార్ల విగ్రహాలను చూడ ముచ్చటగా ఉన్నాయి. వీటికి వివిధ రంగుల విద్యుత్తు లైట్లు పెట్టడంతో దీనికి మరింత శోభను తెచ్చిపెట్టింది.

మహిషాసుర మర్దినిగా లలితాదేవి


మాధవధార : సీతన్నగార్డెన్స్‌లో శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుంటున్న ఎం.పి. శ్రీభరత్

మురళీనగర్, న్యూస్‌టుడే : సీతారామాలయంలో కొలువై ఉన్న లలితాదేవి శుక్రవారం మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం లలిత డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో లలిత శిష్యబృందం చేసిన నాట్యప్రదర్శన ఆహుతులను అలరించింది. దసరా ముగింపు ఉత్సవాల సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మహా నారాయణసేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు టి.ఎన్.రెడ్డి, సనపల వరప్రసాద్ తెలిపారు.


మహిషాసుర మర్దిని అవతారంలో లలితాదేవి


చిన్నారుల నాట్య ప్రదర్శన


కార్పొరేషన్: పాతనగరంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో సౌభాగ్య వ్రత పూజలో మహిళలు


మాధవధార : కళింగ నగర్‌లో అన్నదానంలో పాల్గొన్న కమిటీ సభ్యులు


అక్కయ్యపాలెం : రామకృష్ణాపురంలోని శివాలయం పక్కవీధిలో శివాలయం కమిటీ కుర్రోళ్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన గాయత్రి హోమం

కనకదుర్గ అమ్మవారి ఆలయంలో...



వన్‌టౌన్, న్యూస్‌టుడే: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయవాడలో ఉన్న కనకదుర్గ అమ్మవారిని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, అతని కుటుంబ సభ్యులు శుక్రవారం దర్శించుకొని పూజలు నిర్వహించారు. మహిషాసురమర్దని అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.


తాటిచెట్లపాలెం : కస్తూరినగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ మేయరు కటుమూరి సతీష్


కంచరపాలెం: మర్రిపాలెం మహారాణిపేటలో శ్రీదుర్గాభవాని సేవా పీఠం ఆధ్వర్యంలో అన్నప్రసాదాలు అందిస్తున్న ఉత్తర జనసేన ఇన్‌ఛార్జి పసుపులేటి ఉషాకిరణ్ తదితరులు


అక్కయ్యపాలెం : గణేష్‌నగర్‌లోని త్రిముఖ విఘ్నేశ్వర పంచాయతన దేవాలయంలో దీపారాధన


సీతంపేట : సీతంపేటలో అన్న సంతర్పణ చేస్తున్న కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ తదితరులు


అమ్మవారికి అలంకరించిన గాజులను భక్తులకు పంపిణీ చేస్తున్న ఆలయ ఈఓ శోభారాణి, ఏఈఓ తిరుమలేశ్వరరావు తదితరులు

భక్తులకు గాజుల పంపిణీ

వన్‌టౌన్: పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం మహిళా భక్తులకు గాజులను ఉచితంగా పంపిణీ చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గజలక్ష్మి అలంకరణలో ఉన్న అమ్మవారికి శుక్రవారం గాజులను అలంకరించారు. అలంకరణగా వినియోగించిన గాజులను ఆలయ ఆవరణలో భక్తులకు ఈఓ శోభారాణి, ఏఈఓ తిరుమలేశ్వరరావు, ఈఈ సిహెచ్.వి.రమణ, పర్యవేక్షకులు తిరుపతిరావు, పద్మజలు అందజేశారు. విజయదశమి రోజున అమ్మవారు అలంకరణలో ఉండడం వల్ల భక్తులకు గర్భాలయ దర్శనాలను నిలిపివేశామని, మహద్వారం నుంచి మాత్రమే దర్శించుకోవాలని ఈఓ సూచించారు. మధ్యాహ్నం నిర్వహించే పంచామృతాభిషేకం, తులసిదళార్చన పూజలను రద్దుచేశామని, ఈ మార్పును భక్తులు గమనించాలని ఆమె కోరారు.



వన్‌టౌన్, న్యూస్‌టుడే: దుర్గాష్టమి, మహార్నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శుక్రవారం దుర్గాదేవి పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజాధికాలు నిర్వహించారు. సంఘం నాయకులు నమ్మి శ్రీనివాసరావు, వియ్యపు నాగయ్య, ఈగల శ్రీనివాసరావు, ఒమ్మి పెద్దారావు, వి.నాగేశ్వరరావు తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

వన్‌టౌన్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ కూడలిలో శ్రీరావి దుర్గా గణపతి సాయి షణ్ముఖ ప్రసన్నాంజనేయ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో జరుగుతున్న దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.




కార్పొరేషన్: మానసాదేవి అలంకరణలో పాతనగరంలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారు

శ్రద్ధా ఫౌండేషన్‌కు నలుగురి అప్పగింత

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్‌కు చెందిన బిశ్వజిత్, తపాస్, బిహార్‌కు చెందిన అర్జున్‌మహతో, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రదీప్‌కుమార్ మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడంతో నగరంలోని రైల్వేస్టేషన్‌లో ఉండగా వారిని స్థానిక ఆశ్రయ కేంద్ర నిర్వాహకులు నాలుగు నెలల క్రితం ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యం అనంతరం వారి మానసిక స్థితి మెరుగవడంతో ముంబయికి చెందిన శ్రద్ధా ఫౌండేషన్ సభ్యులకు శుక్రవారం ఆశ్రయ నిర్వాహకులు అప్పగించారు. తర్వాత ఆ నలుగురిని సంబంధిత కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ ప్రతినిధులు అప్పగించనున్నారు.


పసుపు టీషర్టులు వేసుకున్న నలుగురిని ఫౌండేషన్ ప్రతినిధులకు అప్పగిస్తున్న ఆశ్రయ నిర్వాహకులు

బాలికల దినోత్సవం ర్యాలీ

సీతంపేట, న్యూస్‌టుడే : అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా డి.ఎం.హెచ్.ఓ. కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ పి.జగదీశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యం కూడలి వరకు సాగింది. డి.ఎం.హెచ్.ఓ. మాట్లాడుతూ ప్రతి వెయ్యిమంది బాలురకు 942మంది బాలికలు ఉన్నారని, ఈ నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ పి.జగదీశ్వరరావు

రైతుబజార్‌లో రాయితీ మంచి నూనె విక్రయాలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: నరసింహనగర్ రైతుబజార్‌లో శుక్రవారం నుంచి రాయితీపై మంచి నూనె విక్రయాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా డి.ఎస్.ఒ. భాస్కరరావు బజారును సందర్శించి వినియోగదారులకు మంచి నూనె ప్యాకెట్లను అందజేశారు. ప్రస్తుతం మార్కెట్లో మంచి నూనె ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. బయటి రేట్ల కంటే తక్కువ రేట్లకే అమ్ముతున్నామన్నారు. బజార్ ఇ.ఒ. పి.దినబాబు మాట్లాడుతూ పామాయిల్ రూ.110 లీటరు, గోల్డ్ డ్రాప్ 160 లీటరు, ఫ్రీడం నూనె 160, ... 160 లీటరు విక్రయిస్తున్నారు.



వినియోగదారులకు మంచినూనె ప్యాకెట్లను అందజేస్తున్న డి.ఎస్.ఒ. భాస్కరరావు


ఉద్యోగార్థులతో మాట్లాడుతున్న కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీధర్

ఉద్యోగార్థులతో మాటామంతీ

సీతంపేట, న్యూస్‌టుడే : శ్రీనగర్‌లోని విశాఖ పౌరగ్రంథాలయాన్ని కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీధర్ శుక్రవారం సందర్శించారు. ఆయనకు గ్రంథాలయ కార్యదర్శి డి.ఎస్.వర్మ గ్రంథాలయంలోని అన్ని విభాగాలను చూపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కమిషనర్ ఉద్యోగార్థులతో మాట్లాడారు. అందుతున్న సౌకర్యాలు, పోటీ పరీక్షలకు ఎలా చదువుతున్నారు వంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు గ్రంథాలయ సభ్యులు టి.ఎస్.ఆర్.ప్రసాద్, ... ఎన్.సాంబశివరావు, గ్రంథాలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

స.హ. చట్టం.. అమలు నైరాశ్యం



వన్‌టౌన్, న్యూస్‌టుడే

దాని పేరు సమాచార హక్కు చట్టం. ప్రారంభంలో ఎక్కడి చూసినా దాని గురించే చర్చ. దాపరికాలు లేకుండా పౌరులకు సమాచారమివ్వాలన్నదే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను తీసుకొచ్చేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని అంతా భావించారు. అయితే ఇందులో కొంత సమన్వయం లోపించడంతో నేటికీ అందని ద్రాక్షగానే ఉంది. నేడు సమాచార హక్కు దినోత్సవం సందర్భంగా కథనం.

★ నగరంలోని అల్లిపురానికి చెందిన వ్యక్తి సమాచార హక్కు చట్టం (స.హ) కింద ఒక ఇంజినీరింగ్ శాఖకు దరఖాస్తు చేశారు. నిర్ణీత గడువు 30 రోజుల్లో సమాచారమివ్వాల్సి ఉండగా... అంత వరకు వేచి ఉండి అడిగిన వివరాలు లేవంటూ అధికారులు సమాధానమిచ్చారు. దీంతో దరఖాస్తుదారునికి ఏం చేయాలో పాలుపోని స్థితి ఎదురైంది.

★ గాజువాకకు చెందిన మరో వ్యక్తి రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 1978లో ఇచ్చిన భూ పట్టా రికార్డులు అందజేయాలని దరఖాస్తు చేశారు. ఆ సమాచారం తమ వద్ద లేదని సదరు అధికారులు చెప్పారు. సంబంధిత రికార్డు ఎక్కడ లభ్యమవుతుందో తెలియక సతమతమవుతున్నారు.



అవసరం లేకున్నా..

కొంతమంది లిటిగేషన్ కోసం చట్టాన్ని వాడుకుంటున్నారని, అవసరం లేకున్నా పదేపదే దరఖాస్తులు చేస్తూ ముప్పుతిప్పలు పెడుతున్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. సంబంధం లేని అంశాలను సైతం అడుగుతున్నారని, ఏళ్ల క్రితం నాటి సమాచారం అందుబాటులో లేక ఇబ్బందులు తప్పడం లేదని కొంత మంది అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

అమలు అంతంతమాత్రమే..

కేంద్ర ప్రభుత్వం 2005 అక్టోబరు 12న సమాచార హక్కు చట్టం తీసుకొచ్చింది. రహస్యాలు లేకుండా ప్రభుత్వ శాఖల నుంచి పౌరులు అడిగిన సమాచారం ఇవ్వాలన్నదే దీని ప్రధాన ఉద్దేశం. నిర్ణీత గడువుకి స్పందించకుంటే పై అధికారులకు అప్పీలు చేయవచ్చు. అప్పటికీ సరైన సమాచారం రాకుంటే సహ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చు. అధికారులు ఎప్పటికప్పుడు తమదైన శైలిలో దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కట్టె, కొట్టె, తెచ్చే అన్నరీతిలో సమాధానాలు ఉంటున్నాయని దరఖాస్తుదారులు వాపోతున్నారు.

సమీక్షలు లేవు.. తనిఖీలు కరవు

స.హ చట్టం అమలుపై కొన్నేళ్ల నుంచి సమీక్షలతో పాటు కార్యాలయాల తనిఖీలూ లేవు. తొలినాళ్లలో కమిషనర్లు జిల్లాల పర్యటనకు వచ్చి ప్రభుత్వ కార్యాలయాలను సందర్శిస్తూ అమలు తీరుపై ఆరా తీస్తూ రికార్డులను పరిశీలించేవారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక అలాంటివి తగ్గిపోయాయి. జిల్లా స్థాయిలో ఈ చట్టం అమలుపై కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమన్వయ కమిటీ సమావేశాల నిర్వహణ అంతంత మాత్రంగానే ఉంది.

సమన్వయం అవసరం..

పౌరులు అడిగే సమాచారాన్ని పక్కాగా అందజేసే విధంగా యంత్రాంగం చర్యలు చేపట్టాలని, సమన్వయ కమిటీ సమావేశాలు జిల్లా స్థాయిలో నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

రెవెన్యూ శాఖకే ఎక్కువగా...

జిల్లాలో 74 వరకు ప్రభుత్వ కార్యాలయాలున్నాయి. వీటికి నెలకు 1200 వరకు దరఖాస్తులు వస్తున్నాయి. వీటిలో ఒక్క రెవెన్యూ శాఖకే 400 వరకు రాగా.. తదుపరి స్థానంలో జీవీఎంసీ ఉంటోంది. అక్కడ నెలకు 100 నుంచి 120 వరకు దరఖాస్తులు వస్తాయని చెబుతున్నారు. కొన్ని శాఖలకు పదికి మించి కూడా రావడం లేదు.

★ రెవెన్యూశాఖను తీసుకుంటే గత 9 నెలల వ్యవధిలో 3,684 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 93 శాతం మేర అంటే 3,458 దరఖాస్తులను పరిష్కరించారు. మిగిలినవి వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ఇతర ప్రభుత్వ శాఖల్లో సైతం ఇటువంటి పరిస్థితే నెలకొంది.

ఆన్‌లైన్‌లోనూ ఆర్టీఐ దరఖాస్తులను స్వీకరించాలి



కేంద్ర ప్రభుత్వ శాఖల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ శాఖలు కూడా ఆన్‌లైన్‌లో ఆర్టీఐ దరఖాస్తులను స్వీకరించే విధానాన్ని ప్రవేశపెట్టాలి. దీంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుపడుతుంది. దేవాదాయశాఖను సైతం ఆర్టీఐ పరిధిలోకి తేవాలి. జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశాలు తరచూ నిర్వహిస్తూ ఆర్టీఐ అమలును పటిష్ఠం చేయాలి.

- కాండ్రేగుల వెంకటరమణ, ఆర్టీఐ ఉద్యమకర్త

రోడ్లపైనే నిరీక్షణ.. లారీల్లోనే విశ్రాంతి..

న్యూస్‌టుడే, సింధియా



టెర్మినల్ రహదారిలో నిలిపి ఉన్న ట్యాంకర్లు

విశాఖపట్నంలోని చమురు టెర్మినల్స్ ఉన్నా.. ట్యాంకర్లు నిలిపేందుకు ప్రత్యేక సదుపాయాలు లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన సిబ్బందికి ఇక్కట్లు తప్పడం లేదు. స్థానిక హెచ్‌పీసీఎల్(హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) మాత్రమే పార్కింగ్ యార్డు ఉంది. మిగిలిన ఐఓసీఎల్(ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్), బీపీసీఎల్(భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) ఎలాంటి సదుపాయం లేదు.



ట్యాంకర్ వద్దే వంట చేస్తున్న ఝార్ఖండ్ వాసి

★ ఒడిశా, ఝార్ఖండ్, మహారాష్ట్ర చెందిన ట్యాంకర్ల సిబ్బంది విమానయాన ఇంధనం (ఏటీఎఫ్), ఫర్నేస్ ఆయిల్, బిటుమెన్(తారు) కోసం విశాఖ వచ్చి రోజుల తరబడి టెర్మినల్ల రహదారులపైనే ఉంటున్నారు. వారాంతపు సెలవులు, పండగ రోజుల్లో లోడింగ్ ఉండదు. ఆ సమయంలో ట్యాంకర్ల సిబ్బంది రోడ్లపైనే వంట వార్పు చేస్తూ, లారీల్లోనే విశ్రాంతి తీసుకుంటూ రోజులు గడపాల్సి వస్తోంది.

★ ఈ సమస్యను పరిష్కరించేలా కొన్నేళ్ల నుంచి ప్రత్యేక బే సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నా... కార్యరూపం దాల్చడం లేదు. ఇప్పటికైనా సంబంధిత విభాగాల అధికారులు చొరవ చూపి పార్కింగ్ సదుపాయం, విశ్రాంత గదులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

వ్యాను ఢీకొని బాలుడి మృతి




షణ్ముఖ్ (పాత చిత్రం)

గుర్ల, న్యూస్‌టుడే: వ్యాను ఢీకొన్న ఘటనలో బాలుడు మృతి చెందిన సంఘటన విజయనగరం జిల్లా గుర్ల మండలం పాలవలసలో శుక్రవారం చోటు చేసుకుంది. గుర్ల ఎస్ఐ పిసిని నారాయణరావు అందించిన వివరాల ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన చింతల ఈశ్వరరావు కుమారుడు షణ్ముఖ్ (5) దసరా సెలవులకు గుర్లలోని తాతగారింటికి వచ్చాడు. గ్రామంలోని ఓ కల్లం వద్ద ఆడుకుంటుండగా శుక్రవారం వ్యాను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే విజయనగరం ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గుర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థిని దుర్మరణం

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం



నిషిత (పాతచిత్రం)

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఓ రోడ్డు ప్రమాదం ఆ ఇంట విషాదాన్ని నింపింది. ఈ సంఘటనలో వైద్య విద్యార్థిని తల్లి ఎదుటే దుర్మరణం పాలైంది. దీనికి సంబంధించి ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎండాడలో నివాసం ఉంటున్న కాంచన పద్మనాభం మండలం ఐనాడ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఆమె ఎన్‌ఆర్ఐ కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్న కుమార్తె నిషిత(20)తో కలిసి ఎండాడ నుంచి నగరంలోకి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. జూ పార్కు వద్దకు వచ్చేసరికి వీరి వాహనం ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న కుమార్తె నిషిత ఎగిరి రోడ్డుమీద పడ్డారు. తలకు తీవ్రగాయం కావటంతో సంఘటన స్థలంలోనే మృతిచెందారు. వాహనం నడుపుతున్న తల్లి కాంచన ముఖానికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన నిషితను పంచనామా నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. వివరాలు నమోదు చేసుకుని ఆరిలోవ శాంతిభద్రతల విభాగం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తీరానికి కొట్టుకు వచ్చిన మృతదేహం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి మృతదేహం తీరానికి కొట్టుకువచ్చింది. దీనికి సంబంధించి ఎంవీపీ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం అప్పూఘర్ తీరం వద్ద సుమారు 45 సంవత్సరాల వయసుగల వ్యక్తి శవం కొట్టుకువచ్చింది. మృతదేహం నీటిలో ఉబ్బి పూర్తిగా పాడైపోయి ఉంది. నల్లటి జీన్ ఫ్యాంట్, బెల్ట్ ధరించి ఉన్నాడు. సి.ఐ. జె.మురళి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. ఆచూకీ తెలిసిన వారు ఎంవీపీ పోలీసు స్టేషన్‌కు సంప్రదించాలన్నారు.

బాలికలకు భరోసా ఇద్దాం..



అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే

బాలికల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి ఉన్న అవకాశాలపై దృష్టి సారించడమనేది ఈ ఏడాది అంతర్జాతీయ బాలికల దినోత్సవ ప్రధాన ఎజెండా. వారి నాయకత్వాన్ని ప్రోత్సహించడం, దృఢ సంకల్పంతో ముందుకు నడిచే బాలికల మనోస్థైర్యాన్ని, వారికున్న నైపుణ్యాలను, నాయకత్వాన్ని బలోపేతం చేయడం ముఖ్య అంశం. అయితే బాలికలు వారికున్న హక్కుల్ని ఎంతవరకు సాధించుకున్నారనేది ఇప్పటికీ ప్రశ్నార్థకమే. జీవించే హక్కు, విద్యా హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యం, అభివృద్ధి, ఆరోగ్యం, గుర్తింపు, వివక్షకు గురికాకుండా సమాన హక్కులను అనుభవించే హక్కుల్లో చాలా వరకు వారికి అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. సురక్షిత వాతావరణంలో బాలికలు సంచరించే చక్కని పరిస్థితులు నేటికీ మృగ్యమే. వివక్ష కుటుంబ స్థాయి నుంచే ఆరంభం కావడం అత్యంత విషాదకరం.

దిగువ, మధ్యతరగతి కుటుంబాలలో మగ పిల్లలను ఉన్నత చదువులకు పంపించడం, బాలికలను ఉన్నత పాఠశాల స్థాయిలోనే మాన్పించి కుటుంబ బాధ్యతలను అప్పగించడం జరుగుతోంది. బాల్య వివాహాలతో వారి భవిష్యత్తును మధ్యలోనే నిలిపివేయడం వంటి పరిస్థితులు సుమారు 80 శాతం కుటుంబాలలో కనిపిస్తున్నాయి. మన రాష్ట్రంలో విశాఖపట్నం, అల్లూరి, శ్రీకాకుళం, కర్నూలు, విజయవాడ, ఒంగోలు తదితర ప్రాంతాలలో బాల్య వివాహాలు ఎక్కువని నివేదికలు చెబుతున్నాయి. ఉపాధి పేరిట బాలికలు అక్రమ రవాణాకు గురయ్యే అవకాశాలు ఎక్కువయ్యాయి. సైబర్ అభద్రతా పెరిగింది. వాటిపట్ల బాలికలను అప్రమత్తం చేయడం తప్పనిసరి.

★ కేంద్ర విద్యాశాఖ తన నివేదిక 2022 ప్రకారం దేశంలో ఉన్నత పాఠశాల స్థాయిలో బడి మానేసిన బాలికల శాతం 20.90 శాతంగా వెల్లడించింది. పాఠశాలల్లో ఆడపిల్లల చదువుకు అనువైన మౌలిక సదుపాయాల లోపం ఓ ప్రధాన సమస్యగా మారింది. ఇంటికి దగ్గరలోనే పాఠశాల ఉంటే బాలికలను సుమారు 30% మంది నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు కూడా వారిని బడికి పంపిస్తారు. కానీ ఉన్నత పాఠశాల వారి నివాస ప్రాంతాలకు దూరం కావడం వల్ల ఎక్కువ శాతం మంది ఆడపిల్లలు బడికి దూరమవుతున్నారు.

అక్రమ రవాణాను అరికట్టాలి



ప్రేమ, పెళ్లి పేరిట బాలికలు అక్రమ రవాణాకు గురికాకుండా గ్రామ, వార్డు స్థాయిలలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం పిల్లల పట్ల జాగరూకత వహించాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల్ని అరికట్టడానికి జిల్లా స్థాయిలో ఉన్న అన్ని యంత్రాంగాల్ని తక్షణం ఏర్పాటు చేయాలి. బాలికలకు ఆత్మస్థైర్యం కోసం తగిన జీవన నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పాలి.

- హరివెంకటరమణ, విద్యా విషయ విశ్లేషకులు

సేవా కార్యక్రమాలు మరింత ముందుకు....



అనాథ దహన కరపత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

మురళీనగర్, న్యూస్‌టుడే : భక్తిభావం ఎక్కడ ఉంటుందో అక్కడ సేవాతత్పరత భావం మిళితమై ఉంటుందని పశ్చిమ శాసనసభ్యులు గణబాబు పేర్కొన్నారు. శుక్రవారం 49వ వార్డు పట్టాభిరెడ్డితోటలోని వానప్రస్థ వృద్ధాశ్రమం 13వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఆశ్రమంలో ఉన్న గోశాలలో జరిగిన గోసేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అనాథ దహన కార్యక్రమ కరపత్రాన్ని ఎంఎల్‌ఏ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వృద్ధాశ్రమం మేనేజింగ్ ట్రస్టీ రొబ్బి శ్రీనివాస్ ఎన్నో ఏళ్ల నుండి చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక సేవలు మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాజపా మాజీ ఎంఎల్‌సి పి.వి.ఎన్. మాధవ్, ట్రస్టీ ఆర్.తనూజమోహన, నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.

హోమియో వైద్యాలయంలో పూజలు





అక్కయ్యపాలెంలోని పాత పోస్టాఫీస్ వీధిలో మాస్టర్ ఇ.కె. హోమియో వైద్యాలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన పూజల్లో పాల్గొన్న మహిళలు. పూజా విశిష్టతను వివరిస్తున్న నిర్వాహకులు డాక్టర్ కె.ఎస్. శాస్త్రి. - ఈనాడు, విశాఖపట్నం

తాను మరణించి.. ఐదుగురికి ప్రాణదానం..

యువకుడి అవయవాలు దానం చేసిన బాధిత కుటుంబం



నరేశ్ పట్నాయక్ (పాతచిత్రం)

అక్కిరెడ్డిపాలెం(షీలానగర్), న్యూస్‌టుడే : ఇటీవలే ఇంటి పెద్దను కోల్పోయిన ఆ కుటుంబం ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. ఇంతలో ఊహించని పరిణామంతో వారసుడి ఊపిరి ఆగిపోవడంతో.. సోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. ఒడిశాలోని గజపతి జిల్లా పర్లాఖేముండి పట్టణానికి చెందిన నరేశ్ పట్నాయక్ (34) బుధవారం ఉదయం అధిక రక్తపోటుకు గురవడంతో మెరుగైన చికిత్స కోసం షీలానగర్ కిమ్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. రెండు రోజులు చికిత్స అందించిన వైద్యులు శుక్రవారం నరేశ్ బ్రెయిన్‌డెడ్ అయిందని గుర్తించారు. దీంతో జీవన్‌ధాన్ ప్రతినిధులు అవయవ దానంపై నరేశ్ కుటుంబ సభ్యులకు వివరించారు. వారి అంగీకారంతో నరేశ్ ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీలు, లివర్‌ను తొలగించారు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఐదుగురు రోగులకు అమర్చేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా తరలించారు. బాధిత కుటుంబీకులకు జీవన్‌ధాన్ ప్రతినిధులు ధ్రువీకరణపత్రం అందించారు. అనంతరం మృతదేహాన్ని పర్లాఖెముండి తరలించారు.

★ నరేశ్ తండ్రి ఇటీవలే మృతి చెందారు. తల్లి, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వరుస ఘటనలతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న జీవన్‌ధాన్, ఆసుపత్రి సిబ్బంది

అమ్మవారికి దీపారాధన

మాధవధార, న్యూస్‌టుడే: 53వ వార్డులో రైల్వే క్వార్టర్స్‌లో ఉన్న రాక్‌స్టార్ బాయ్స్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం దీపారాధన నిర్వహించారు. 1001 దీపాలతో అమ్మవారి రూపంలో దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో రైల్వే క్వార్టర్స్ నివాసితులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అమ్మవారి రూపాన్ని దీపాలతో అలంకరిస్తున్న దృశ్యం

మార్వాడీ మహిళల భక్తిగీతాలాపన



అమ్మవారిని స్తుతిస్తున్న మార్వాడీ మహిళలు

మురళీనగర్, న్యూస్‌టుడే : జాతీయ రహదారి గంగా గోదావరి బహుళ అంతస్థుల సముదాయంలో శుక్రవారం మార్వాడీ మహిళంతా ఒకేచోట కలిసి అమ్మవారిని స్తుతిస్తూ భక్తిగీతాలు ఆలపించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం నుంచి ముగింపు వరకు నగరంలో ఉన్న మార్వాడీల ఇళ్లకు వెళ్లి భక్తిగీతాలు, భజన కార్యక్రమం చేస్తామని నిర్వాహకులు మౌనిక తెలిపారు. సుమారు 3గంటల సమయం ఏకధాటిగా వాయిద్యాలతో అమ్మవారిని కొలిచారు.

నవదుర్గల వేషధారణలో..



శాంతిధామంలో నవదుర్గల వేషధారణలో యువతులు

మురళీనగర్, న్యూస్‌టుడే : సెక్టర్-7 శాంతిధామంలో మహర్నవమి సందర్భంగా నారీశక్తి విశిష్టతను ఇన్‌ఛార్జ్ బి.కె.అపరంజి వివరించారు. ఎక్కడ మహిళలు పూజలందుకుంటారో అక్కడ అన్నీ శుభాలే జరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా నవదుర్గల వేషధారణలో యువతులు అందరినీ అలరించారు. కార్యక్రమంలో మహిళలు, పిల్లలు పాల్గొని దసరా పండుగ చేసుకున్నారు.

నేడు సర్వాంగ వజ్రకవచ ధారునిగా వైభవ వెంకటేశ్వరుడు

మురళీనగర్, న్యూస్‌టుడే : ఎన్‌జీజీఓస్‌కాలనీ కప్పరాడ శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రంలో దసరా త్రిరాత్రి పూజా మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. విజయదశమి సందర్భంగా శనివారం వైభవున్ని సర్వాంగ వజ్రకవచ అలంకార స్వరూపంలో భక్తులకు దర్శనం కల్పిస్తారు. పద్మావతి అమ్మవారికి రాగి తాపడంతో చేసిన కిరీటాన్ని ఇతర ఆభరణాలను మధుమోహన్, నాగరాజు దంపతులు ఆలయ కార్యనిర్వహణాధికారికి అందజేసారు. మహర్నవమి సందర్భంగా సరస్వతి ఆరాధన, పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



స్వర్ణ పూత రాగి ఆభరణాలు అందజేస్తున్న భక్తులు

రైలు పేరొకటి.. వెళ్లే రూటు మరొకటి!

ప్రయాణికుల్లో గందరగోళం



విశాఖ-అరకు స్పెషల్ రైలుపై మచిలీపట్నం-విశాఖపట్నం బోర్డు

ప్రదేశం కొత్తవలస రైల్వేస్టేషను.. సమయం శుక్రవారం ఉదయం 10.02 గంటలు. తొమ్మిది గంటలకు రావాల్సిన విశాఖపట్నం- అరకు (08525) దసరా స్పెషల్ రైలు గంటకు పైగా ఆలస్యం కావడంతో ప్రయాణికులు వేచి చూస్తున్నారు. ఇంతలో అరకు స్పెషల్ రైలు వస్తున్నట్లు అనౌన్స్‌మెంటు రావడంతో ప్రయాణికులు లేచి రైలు ఎక్కేందుకు సిద్ధమయ్యారు. కానీ తాంబరం నుంచి బెంగాల్ వెళ్లే రైలు వచ్చింది. తరువాత మరో రైలు వచ్చి వెళ్లింది. తరువాత మచిలీపట్నం, విశాఖపట్నం పేరుతో మరో రైలు వచ్చి ఆగింది. ఎటువంటి అనౌన్స్‌మెంటు లేదు. ప్లాట్‌ఫారంపై వ్యాపారాలు చేసుకునే వాళ్లు అరకు రైలు వచ్చింది త్వరగా ఎక్కండి అంటూ కేకలు వేశారు. రైలుపై ఉన్న బోర్డులు వేరొకటి కనిపిస్తుండంతో అరకు రైలు అవునా కాదా అన్న సందిగ్ధం ఒకవైపు.. మరోవైపు క్యాంటీన్ వ్యాపారుల సమాచారంతో ఒక్కసారిగా ప్రయాణికులు పరుగులు తీశారు. రైలుపై సరైన సమాచారం తెలిపే బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఈ గంగరగోళం నెలకొంది. మహిళలు, చిన్నారులతో రైలు ఎక్కేందుకు ఆపసోపాలు పడ్డారు. దీనిపై అధికారులు దృష్టి సారించాలని ప్రయాణికులు, పర్యటకులు కోరుతున్నారు. - అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే

బదిలీ అయినా జీవీఎంసీలోనే కొనసాగింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో ఇటీవల మహా విశాఖ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పర్యవేక్షక, కార్యనిర్వాహక, ఉప కార్యనిర్వాహక, సహాయ ఇంజినీర్లకు ఇతర ప్రాంతాలకు బదిలీ అయింది. వారి స్థానంలో కొంత మందిని మాత్రమే జీవీఎంసీకి కేటాయించడం, ఇంజినీర్ల కొరత వేధిస్తుండడంతో కమిషనర్ సంపత్‌కుమార్ ఇక్కడి నుంచి బదిలీ అయిన వారిలో కొందరిని రిలీవ్ చేయకుండా తిరిగి జీవీఎంసీలోనే కొనసాగేలా ప్రభుత్వానికి విన్నవించారు. పర్యవేక్షక ఇంజినీర్లలో మెకానికల్ విభాగం పర్యవేక్షిస్తున్న కృష్ణారావు మినహా, మిగతా వారంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. కార్యనిర్వాహక ఇంజినీర్లలో జోన్-5 సాధారణ పనులు పర్యవేక్షిస్తున్న మత్స్యరాజును జీవీఎంసీలోనే కొనసాగేలా కమిషనర్ నిర్ణయించారు. ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లలో జోన్-3 సాధారణ పనుల విభాగానికి చెందిన జి.శ్రీనివాసరాజు, స్క్రూట్నీ సెల్ ఎన్‌వీవీఎస్ ప్రసాదరావు, ప్రాజెక్ట్సు డి.శ్రీహరిలను జీవీఎంసీలో కొనసాగిస్తున్నారు. సహాయ ఇంజినీర్లలో విద్యుత్తు విభాగానికి చెందిన కె.రాధిక, రైవాడ నీటి సరఫరాలో పనిచేస్తున్న కె.అప్పారావు, మెకానికల్ విభాగానికి చెందిన ఏపీఎస్ జాన్సన్, విస్కో, వీధిదీపాల పర్యవేక్షణ చూస్తున్న ఎం.నానాజీ, అమృత్ ప్రాజెక్ట్సు ఏఈ వీవీఎస్ఎన్ ఈశ్వర్‌గుప్తాలను కూడా జీవీఎంసీలో కొనసాగించేలా నిర్ణయించారు. కొత్తగా జీవీఎంసీకి వచ్చినవారిని చేర్చుకోవడమే కాక వారికి విధులు కూడా అప్పగించారు.

పోర్టును సందర్శించిన ఆస్ట్రేలియా బృందం




ఆస్ట్రేలియా బృందంతో పోర్టు ఉప ఛైర్మన్ దుర్గేష్‌కుమార్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆస్ట్రేలియన్ కాన్సులేట్ డిప్యూటీ కాన్సుల్ జనరల్ మిస్టర్ డేవిడ్ ఎగుల్స్టన్, హైకమిషన్ ఫస్ట్ సెక్రటరీ మిస్ గ్రేస్ విలియమ్స్ విశాఖ పోర్టును శుక్రవారం ఉదయం సందర్శించారు. వీరి బృందానికి పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్‌కుమార్ సాదరంగా స్వాగతం పలికారు. పోర్టులో ఉన్న సౌకర్యాలు, పోర్టు అభివృద్ధికి చేపడుతున్న వ్యూహాత్మక కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉప ఛైర్మన్ వివరించారు. భవిష్యత్తులో ఆస్ట్రేలియాతో వ్యాపార సంబంధాలకు అవసరమైన సహకారాన్ని అందజేస్తామని తెలిపారు. ఆస్ట్రేలియా నుంచి కుకింగ్ కోల్‌ను దిగుమతి చేసుకుంటున్నామని, దీన్ని విశాఖ ఉక్కు అవసరాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. విశాఖ పోర్టులో క్రూయిజ్ టెర్మినల్‌కు భారీ అవకాశాలున్నాయని ఆస్ట్రేలియన్ కాన్సులేట్ డిప్యూటీ కాన్సుల్ జనరల్ మిస్టర్ డేవిడ్ ఎగుల్స్టన్ అభిప్రాయపడ్డారు. వ్యాపార సౌలభ్యం, టర్న్ రౌండ్ టైమ్, కస్టమ్స్ క్లియరెన్స్, పోర్టు కనెక్టవిటీ, ట్రాన్స్‌షిప్‌మెంట్, క్రూయిజ్ ప్రయాణికులు, ట్రాఫిక్, డ్రెడ్జింగ్ వంటి అంశాలపై చర్చించామని, చర్చలపట్ల బ్రిటీష్ ప్రభుత్వ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారని పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

తెదేపా సభ్యత్వ నమోదును పెద్ద ఎత్తున చేపట్టాలి

పల్లా, పీలా, బత్తులతో మంత్రి లోకేశ్



నారా లోకేశ్‌తో పల్లా శ్రీనివాసరావు, పీలా, బత్తుల తాతయ్యబాబు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా సభ్యత్వ నమోదును పెద్ద ఎత్తున చేపట్టాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సూచించినట్లు తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు తెలిపారు. గుంటూరులోని లోకేశ్ స్వగృహంలో శుక్రవారం కలిసి తమకు పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపామని ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గాల్లోని అభివృద్ధి పనులు, సంక్షేమంపై చర్చించినట్లు పేర్కొన్నారు.

23న నర్సుల సంఘానికి ఎన్నికలు



ఎన్నికల అధికారి శ్రీనివాస్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ నర్సుల సంఘం విశాఖ జిల్లా యూనిట్‌కు ఈనెల 23న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులు-1, ఉపాధ్యక్షులు-1, కార్యదర్శి-1, కోశాధికారి-1, పాలకవర్గ సభ్యులు-5 పోస్టుల కోసం ఎన్నికను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేజీహెచ్ ఆవరణలో ఉన్న క్లోక్‌రూమ్ సమావేశమందిరంలో ఈనెల 16న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నామపత్రాలు స్వీకరిస్తామని, 17న ఉదయం 10గంటల నుంచి దాఖలైన నామపత్రాల పరిశీలన, 18న సాయంత్రం 5గంటల వరకు నామపత్రాల ఉపసంహరణకు గడువు ఉందన్నారు. ఈనెల 23న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని, అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నట్లు ఆయన వివరించారు. ఒక వేళ ఏకగ్రీవం అయినప్పటికీ 23న విజేతల పేర్లు ప్రకటిస్తామన్నారు. నామపత్రాలు దాఖలు చేసే వారు కార్యవర్గ పదవులకు రూ.వెయ్యి, పాలకవర్గ సభ్యుల పదవులకు రూ.500 చొప్పున ధరావతు చెల్లించాలన్నారు.

చురుకుగా వంటనూనెల అమ్మకాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: దసరా పండగ వేళ తక్కువ ధరలకు చేపట్టిన వంటనూనెల అమ్మకాలకు నగరంలో మంచి స్పందన వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 13 రైతుబజార్లతో పాటు, మరో 9 ఇతర ప్రదేశాలు, బిగ్ మార్కెట్లు 15 వెరసి 37 చోట్ల అమ్మకాలను ప్రారంభించామని జిల్లా సరఫరా అధికారి వి.భాస్కర్‌రావు తెలిపారు. పామోలిన్ లీటరు ప్యాకెట్ రూ.110లు, సన్‌ఫ్లవర్ ఆయిలు లీటరు రూ.124 చొప్పున విక్రయిస్తున్నామని, బహిరంగ మార్కెట్ ధరలతో పోల్చితే లీటర్‌కు రూ.14 నుంచి రూ.15ల వరకు తగ్గించి చేపట్టిన విక్రయాలకు స్పందన బాగుందన్నారు. శుక్రవారం ఒక్కరోజే పామోలిన్ 268 లీటర్లు, సన్‌ఫ్లవర్ ఆయిలు 741 లీటర్ల ప్యాకెట్లు విక్రయించామన్నారు. ధరలు అదుపులోని వచ్చే వరకు అమ్మకాలు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని రేషను కార్డుహోల్డర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషను కార్డుపై లీటరు ప్యాకెట్ అందజేస్తున్నట్లు చెప్పారు.



వినియోగదారులకు ఆయిలు ప్యాకెట్లు అందజేస్తున్న డీసీఎస్ఓ వి.భాస్కర్‌రావు

గాజువాక
● గాజువాక ● విశాఖ పశ్చిమం

క్రీడా ప్రతిభకు ప్రశంసలు

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: మలేసియాలో గత నెలలో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో దేశం తరపున పాల్గొన్న నగర క్రీడాకారుడు ఎం.ప్రకాశరావు బంగారు పతకం సాధించారు. శుక్రవారం ఆయన, కోచ్ రుక్మాకరరావు తునిలో మాజీమంత్రి యనమల రామకృష్ణుడిని కలిశారు. ఈ సందర్భంగా వారిని మాజీమంత్రి అభినందించారు.


కోచ్, క్రీడాకారుడిని అభినందిస్తున్న మాజీ మంత్రి రామకృష్ణుడు

వినతిపత్రం అందజేత

షిప్‌యార్డుకాలనీ(మల్కాపురం), న్యూస్‌టుడే : హిందుస్థాన్ షిప్‌యార్డుకాలనీలోని పశువుల ఆసుపత్రి అభివృద్ధికి, ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యాధికారి సునీల్‌కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎమ్మెల్యే గణబాబును గోపాలపట్నంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

నేడు సాయి పూజోత్సవం

షిప్‌యార్డుకాలనీ (మల్కాపురం), న్యూస్‌టుడే : షిప్‌యార్డుకాలనీలోని శ్రీ శిర్డీసాయినాథుని ఆలయంలో శనివారం 106వ మహాసమాధి పూజోత్సవాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు ఆర్‌వీఆర్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పూజల అనంతరం, మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం ఉంటుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

?: జీవీఎంసీ 70వ వార్డు డ్రైవర్స్‌కాలనీ, ఎల్‌వీనగర్, శ్రామికనగర్‌లో పైపులైన్ల లీకులు ఎక్కువగా ఉంటున్నాయి. –త్రినాథరావు, గాజువాక

✔: సిబ్బందిని పంపి... పైపులైన్లకు మరమ్మతులు చేయిస్తాం. –కేదార్‌నాథ్, ఏఈ

స్పందనకు వందనం

కాలువల్లో పూడిక తీత: గాజువాక కణితి రోడ్డు, గొంతెనవానిపాలెంలో కాలువల అధ్వానంగా ఉన్న పరిస్థితిపై ఇటీవల ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో పూడిత తీత పనులు చేయించడంతో నివాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కనీస వసతుల్లేక కష్టాలు..

ఆటోనగర్ క్వార్టర్స్ నివాసితుల ఆవేదన

న్యూస్‌టుడే, అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్): గాజువాక సమీప ఆటోనగర్ క్వార్టర్స్‌లో కనీస మౌలిక వసతులు లేక నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈడబ్ల్యూఎస్ పథకంలో 1 నుంచి 48 నివాసాలు, ఎల్ఐజీలో 1 నుంచి 16 నివాసాలు ఉన్నాయి.

● అధ్వాన రహదారులు, శిథిలమైన కాలువలు, అరకొరగా నీటి సరఫరా, వెలగని వీధి దీపాలు... ఇలాంటి సమస్యలతో సతమతమవుతున్నామని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చాలా మంది క్వార్టర్స్‌లో నివాసం ఉండలేక, బయట అద్దె ఇళ్లకు వెళ్లిపోతున్నారు.


శిథిలమైన కాలువలు

● మురుగు నీరు ప్రవహించేందుకు పూర్తిస్థాయిలో కాలువలు లేక... ఎక్కడికక్కడే స్తంభిస్తుంది. దీంతో తీవ్ర దుర్వాసన, దోమల బెడద అధికంగా ఉందని అక్కడ నివాసం ఉంటున్న వారు వాపోతున్నారు.

● నిత్యం రాకపోకలు సాగించేందుకు సరైన రహదారులు లేవని, ఉన్న మార్గాలు రాళ్లు తేలి, గోతులమయంగా మారాయని, రాత్రి సమయంలో పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని నివాసితులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి... సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



అలంకారప్రాయమేనా..?

దర్పణం

జీవీఎంసీ 71వ వార్డు శ్రీనగర్‌లో రహదారి పక్కన నిర్మించిన జీవీఎంసీ వాణిజ్య సముదాయం ఏళ్ల తరబడి అలంకార ప్రాయంగానే ఉంటోంది. రూ.6 లక్షల ప్రజాధనంతో సుమారు 18 స్టాల్స్ నిర్మించారు. వాటిని ప్రారంభించకుండానే.. స్థల వివాదం మొదలవడంతో అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. స్టాల్స్ నిర్మించిన స్థలం తమదేనని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో... జీవీఎంసీ నిధులన్నీ బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. ప్రస్తుతం పారిశుద్ధ్య సిబ్బంది తమ పనిముట్లు భద్రపరుచుకునేందుకు, స్థానికులు తమ వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు దుకాణాల ప్రాంగణాన్ని వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి... సముదాయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, గాజువాక


ఎల్‌వీనగర్‌లో..


డ్రైవర్స్‌కాలనీలో..


కైలాస్‌నగర్‌లో..


చినగంట్యాడలో..


వాంబేకాలనీలో..


గాజువాకలో..


అగనంపూడిలో..


తుంగ్లాంలో..


వడ్లపూడి ఎన్టీఆర్ పార్కులో..

దుష్ట సంహారిణి.. శక్తి స్వరూపిణి..!

నేటితో పూర్తికానున్న దసరా ఉత్సవాలు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గాజువాక, విశాఖ పశ్చిమం నియోజకవర్గాల్లోని ఆలయాలు, మండపాల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భవానీ భక్తులు సామూహిక పూజలు చేశారు. మహిళలు కుంకుమార్చనలు చేశారు. పలుచోట్ల అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. –న్యూస్‌టుడే, గాజువాక, విశాఖ పశ్చిమం బృందాలు


ఉక్కు త్రిశక్తి ఆలయంలో..


సాగరగిరిపై..


ఆటోనగర్ వాసీ వద్ద పారిశ్రామికవేత్తలు


బాపూజీనగర్‌లో..


56వ వార్డు మళ్ల సూరివీధిలో..


పాతగాజువాకలో..


క్రాంతినగర్‌లో..


నడుపూరులో..


శ్రీహరిపురంలో..


రాసాలమ్మకాలనీలో..


ఎన్ఏడీకూడలిలో..

విద్యార్థిని ప్రతిభ

గాజువాక: బాలికా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీల్లో గాజువాక హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని నీతా ఆర్య ప్రథమ బహుమతి దక్కించుకుంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బాలిక 'సేవ్ గర్ల్' చిత్రం అందరినీ ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రం, రూ.5 వేలు నగదు బహుమతి అందుకున్నట్టు పాఠశాల హెచ్ఎం విజయప్రశాంతి, చిత్రలేఖనోపాధ్యాయుడు ఎస్ఎన్ భావనారుషి, ఉపాధ్యాయుడు జనార్దన్ తెలిపారు.

మోదీ నాయకత్వంపై విశ్వాసం : భాజపా

పెదగంట్యాడ: ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసిస్తూ, భాజపాలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర అన్నారు. శుక్రవారం పెదగంట్యాడ నెల్లిముక్కులో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు. ఈనెల 15 వరకు సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ అన్ని వార్డుల్లోనూ సభ్యత్వాలు చేస్తున్నామన్నారు. సభ్యులు లోకేశ్, రమణ, దాసర్, జగదీశ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


వివరాల నమోదులో భాజపా జిల్లా అధ్యక్షుడు రవీంద్ర, తదితరులు

బాలికల సంరక్షణకు ప్రాధాన్యం


కార్యక్రమంలో డాక్టర్ హేమలత, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు

గాజువాక, న్యూస్‌టుడే: సమాజంలో బాలికల సంరక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని గంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హేమలత అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ గర్ల్ ఛైల్డ్ డే సందర్భంగా బీసీరోడ్డు బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కేంద్రం నిర్వాహకురాలు బీకే.మణి, మార్కెట్ కమిటీ సభ్యులు నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనానికి శంకుస్థాపన

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డులో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మా ఆదర్శనగర్‌లో రూ.20 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించే సామాజిక భవనం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. వార్డు తెదేపా అధ్యక్షుడు బొడ్డేటి విజయ్‌కుమార్, ప్రజా పనుల విభాగం ఏఈ వెంకటలక్ష్మి, రామకృష్ణ, కాలనీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అగనంపూడి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 79వ వార్డు శ్రీరామనగర్ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పరిశీలించారు. రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వాటర్ ప్లాంట్ చెరువు అభివృద్ధి పనులు పూర్తయితే [illegible] తీరుతుంది.


89వ వార్డులో పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వెంకటరమేశ్

దిగొచ్చిన టమాటా ధర

న్యూస్‌టుడే, గోపాలపట్నం: ఇటీవల టమాటా ధర ఒక్కసారిగా పెరగడంతో, ప్రభుత్వం రాయితీ ధరపై విక్రయాలు ప్రారంభించింది. దీంతో వ్యాపారుల వద్ద ఉన్న నిల్వలు పాడయ్యే పరిస్థితి రావడంతో వారంతా శుక్రవారం ధరలు తగ్గించారు. గోపాలపట్నం రైతుబజార్‌లో కిలో రూ.48కి విక్రయించడంతో వినియోగదారులు బారులు తీరారు. దీంతో మార్కెటింగ్ శాఖ అధికారులు రాయితీ ధరపై విక్రయాలు తాత్కాలికంగా నిలిపేశారు.


బారులు తీరిన వినియోగదారులు

వంటనూనె విక్రయాలు ప్రారంభం


నూనె ప్యాకెట్లు అందిస్తున్న డీఎస్‌ఓ భాస్కరరావు

కరాస, న్యూస్‌టుడే : బహిరంగ మార్కెట్‌లో వంటనూనె ధరలు పెరుగుతుండడంతో... ప్రజలకు తక్కువ ధరలకే అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ చర్యల్లో భాగంగా శుక్రవారం మర్రిపాలెం రైతుబజార్‌లో మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. కౌంటర్‌లో నూనె ప్యాకెట్ల విక్రయాలను పౌర సరఫరాల శాఖ డీఎస్‌ఓ భాస్కరరావు ప్రారంభించారు. రైతు బజార్ ఎస్టేట్ అధికారి వరహాలు, సహాయకుడు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయినా జీవీఎంసీలోనే కొనసాగింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో ఇటీవల మహా విశాఖ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పర్యవేక్షక, కార్యనిర్వాహక, ఉప కార్యనిర్వాహక, సహాయ ఇంజినీర్లకు ఇతర ప్రాంతాలకు బదిలీ అయింది. వారి స్థానంలో కొంత మందిని మాత్రమే జీవీఎంసీకి కేటాయించడం, ఇంజినీర్ల కొరత వేధిస్తుండడంతో కమిషనర్ సంపత్‌కుమార్ ఇక్కడి నుంచి బదిలీ అయిన వారిలో కొందరిని రిలీవ్ చేయకుండా తిరిగి జీవీఎంసీలోనే కొనసాగేలా ప్రభుత్వానికి విన్నవించారు. పర్యవేక్షక ఇంజినీర్లలో మెకానికల్ విభాగం పర్యవేక్షిస్తున్న కృష్ణారావు మినహా, మిగతా వారంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. కార్యనిర్వాహక ఇంజినీర్లలో జోన్-5 సాధారణ పనులు పర్యవేక్షిస్తున్న మత్స్యరాజును జీవీఎంసీలోనే కొనసాగేలా కమిషనర్ నిర్ణయించారు. ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లలో జోన్-3 సాధారణ పనుల విభాగానికి చెందిన జి.శ్రీనివాసరాజు, స్క్రూటినీ సెల్ ఎన్‌వీవీఎస్ ప్రసాదరావు, ప్రాజెక్ట్సు డి.శ్రీహరిలను జీవీఎంసీలో కొనసాగిస్తున్నారు. సహాయ ఇంజినీర్లలో విద్యుత్తు విభాగానికి చెందిన కె.రాధిక, రైవాడ నీటి సరఫరాలో పనిచేస్తున్న కె.అప్పారావు, మెకానికల్ విభాగానికి చెందిన ఏపీఎస్ జాన్సన్, విస్కో, వీధిదీపాల పర్యవేక్షణ చూస్తున్న ఎం.నానాజీ, అమృత్ ప్రాజెక్ట్సు ఏఈ వీవీఎస్ఎన్ ఈశ్వర్‌గుప్తాలను కూడా జీవీఎంసీలో కొనసాగించేలా నిర్ణయించారు. కొత్తగా జీవీఎంసీకి వచ్చిన వారిని చేర్చుకోవడమే కాక వారికి విధులు కూడా అప్పగించారు.

బాధ్యతల స్వీకరణ

సింధియా, న్యూస్‌టుడే : ములగాడ తహసీల్దార్‌గా భుజంగరావు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే పి.గణబాబుని గోపాలపట్నంలో మర్యాద పూర్వకంగా కలిశారు. డిప్యూటీ తహసీల్దార్‌గా డి.రమ బాధ్యతలు స్వీకరించారు. ఇరువురికీ కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



మలుపులో.. ఎన్నో తిప్పలు..!

న్యూస్‌టుడే, సింధియా: పారిశ్రామిక ప్రాంతం జింక్ గేటు ఎదురుగా బస్సులు యూ టర్న్ తీసుకునే ప్రదేశం ఇరుకుగా ఉండడంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే సమయంలో ట్రాఫిక్ స్తంభించడంతో మిగిలిన వాహనచోదకులూ అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి పెదగంట్యాడ వెళ్లే 38డీ సర్వీసు బస్సులకు బీసీ రోడ్డులో మలుపు తిప్పేందుకు ఆస్కారం లేదు. ఆ బస్సులన్నీ పాతగాజువాక, కొత్తగాజువాక మీదుగా జింక్ గేటు వరకు వచ్చి మలుపు తిరగాల్సిందే. ఆ సమయంలోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్య పరిష్కరించేలా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



గురునాథరావు సేవలు మరువలేనివి

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే : మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు సేవలు మరువలేనివని ఆయన కుమారుడు, వైకాపా జిల్లా అధ్యక్షులు అమర్‌నాథ్ అన్నారు. మిందిలో శుక్రవారం గురునాథరావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నివాళి అర్పించారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు వెంకట్రామయ్య, గురుమూర్తిరెడ్డి, నాయకులు అప్పలరామ్మూర్తి, దేవన్‌రెడ్డి, వంశీరెడ్డి, ఇమ్రాన్, లతీశ్ తదితరులు పాల్గొన్నారు.


గురునాథరావు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి అమర్‌నాథ్, తదితరులు